మనవి చేస్తున్నాను. స్కూలు పిల్లల ఆరోగ్యం ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలించటం చాలా అవసరం. ఆ రీసర్చి ఇంతవరకు ప్రభుత్వం చేయించలేదు. అది చేయించాలని కోరుతున్నాను. మలేరియా, మశూచి, కలరా, మొదలగు అంటువ్యాధుల నిరోధానికి హెల్త్ డిపార్టుమెంటు హెచ్చు శ్రద్ధ వహించాలి. మలేరియా నిర్మూలనకు డి. డి. టి. ఉపయోగిస్తున్నారు. కాని దోమలు ఆ డి. డి. టి. కూడ తిని, డి. డి. టి కి కూడ లొంగకుండా ఎక్కువ రిసెస్టెన్సు ఏర్పాటుచేసుకొని, అవి ఇంకా ఎక్కువయ్యే ప్రమాదం ఏర్పడుతున్నది. కృష్ణా జిల్లాలో దాళవాపంట వచ్చిన తరువాత, మడుగులు ఏర్పడటం దోమకాటు ఎక్కువ అవటం జరిగింది. బందరు, గుడివాడ, కొల్లేరు లంక ప్రాంతాలలో మనుష్యులు రాత్రిళ్ళు నిద్రపోయే పరిస్థితి లేకుండా వుంది. అక్కడ డి డి. టి. ఉపయోగిస్తున్నారు కాని దోమకాటు ఎక్కువవుతున్నది గుంటూరు బెజవాడ ప్రాంతాలలో మలేరియా ఒక అంటువ్యాధిగా తయారైంది. దానిని ఆపటానికి, ఎరాడికేట్ చేయటానికి ప్రభుత్వం పూనుకోలేదు. దివి తాలూకాలో మలేరియా విపరీతంగా పెరుగుతున్నది. ఉద్యోగస్తులను వేసి ఏదో చేస్తామని చెబుతున్నారు. 30, 40 మంది అసిస్టెంటు డైరెక్టర్సును వేసినారు. కాని, దానిలో వర్కర్సును వేయకుండా, ఊరికే పెద్ద పెద్ద ఉద్యోగస్థులను పెంచి పనికిరాని పనిగా చేస్తున్నారు మొబైల్ మెడికల్ డిస్పెన్సరీస్ ట్రయిబల్ ఏరియాలో ఉన్నవి. ట్రయిబల్ ఏరియాలో ప్రజల జీవితం దుర్భరంగా అధ్వాన్నంగా ఉంది. ట్రయిబల్ ఏరియాలో ట్రయిబ్స్ మలేరియా, మశూచితో బాధపడుతున్నారు. ట్రయిబ్స్ ఆరోగ్యం ఎడల ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. ప్రభుత్వం వారి విషయంలో ఏవిధమైన శ్రద్ధ తీసుకోకుండా వారిని అరణ్యానికి విడిచిపెట్టినట్లు ఉంది. ట్రయిబల్ ఏరియాస్‌లో ప్రత్యేకంగా హాస్పిటల్స్, మొబైల్ మెడికల్ డిస్పెన్సరీస్ ఏర్పాటుచేసి, ఆజాతిని బాగుచేయటానికి ప్రభుత్వం పూనుకొంటుందని ఆశిస్తున్నాను. అక్కడ ప్రత్యేకంగా డాక్టర్సును వేయాలని కోరుతున్నాను. ప్రసూతి కేంద్రాలు గురించి ప్రభుత్వం ఎక్కువ శ్రద్ధ తీసుకోవటంలేదు. గర్భిణీ స్త్రీలను మొట్టమొదటినుండీ టెస్ట్ చేసే అవకాశాలు కల్పించవలసిన అవసరము ఉన్నది. వారు ప్రసవించే వరకు వారి ఆరోగ్య పరిస్థితి ఎట్లా వున్నది, వారిని హాస్పిటల్ కు తీసుకువెళ్ళవలెనా, లేక మంత్రసాని స్వయంగా చేయగలదా అన్నది ముందుగానే పరిశీలించి, ఆ ప్రకారంగా ముందునుండి గర్భిణీ స్త్రీల ఎడల ప్రత్యేక శ్రద్ధ వహించే ఏర్పాటు చేసినట్లయితే, త్వరలో పిల్లలు చనిపోకుండా ఆరోగ్యంగా ఉండడానికి, ప్రసవించిన తల్లులు ఆరోగ్యంగా ఉండడానికి సౌకర్యం కలుగుతుంది. కాబట్టి ప్రభుత్వం ఐదారు గ్రామాలకు ఒక మంత్రసానిని వేసి, గర్భిణీ స్త్రీలను టెస్ట్ చేయించే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈనాడు మంత్రసానులు మునిసిపాలిటీలలో ఉన్నారుగాని గ్రామాలలో లేరు. ప్రతి ఐదారు గ్రామాలకు ఖచ్చితంగా ఒక మంత్రసానిని వేసి ఆ మంత్రసానిద్వారా గ్రామాలలోవున్న గర్భిణీస్త్రీలను ఎప్పటికప్పుడు తనఖీచేసి వారి ఆరోగ్యం కాపాడటానికి కృషి చేయాల్సిందిగా కోరుతున్నాను. ఈనాడు ఫుడ్ ఎడల్టరేషన్ విపరీతంగా వున్నది. ప్రతి వస్తువులోను కల్తీయే. ఆహారంలో విషం కలిపి

లాభాలు సంపాదించే బిజినెస్‌లు ఏర్పడుతున్నవి. అన్నింటిలో ఎడల్‌టరేషనే. పాలలో వెన్నలో, మజ్జిగలో—అన్నింటిలో ఎడల్‌టరేషన్. ఈ విషయంలో ప్రభుత్వ చెకప్ లేకపోవటం వల్ల ప్రజలలో అనారోగ్యం ఎక్కువవుతున్నది. దీని విషయంలో హెల్త్. డిపార్టుమెంటు హెచ్చు శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. గుడివాడ పెద్దపట్టణం 60వేల జనాభాగల పట్టణం. ఆ పట్టణం చుట్టూ హెచ్చు జనాభాగల గ్రామాలు ఉన్నవి. అక్కడ ఎప్పుడో బ్రిటీష్‌వారు కట్టిన హాస్పటల్—ఇప్పటికీ అట్లానే ఉన్నది. ఆ హాస్పటల్ ఏమీ డెవలప్‌కాలేదు. అది చాలా చిన్న హాస్పటల్. అక్కడ తక్కువ బెడ్సు వున్నవి. ఆ హాస్పటల్‌ను డెవలప్ చేయవలసిన అవసరం గురించి గుడివాడ పట్టణ వాసులు మంత్రిగారికి చెప్పారు. కాని ఇంత వరకు దానిపై శ్రద్ధ తీసుకొలేదు. గుడివాడలో హోమియోపతి కాలేజీ వున్నది. మన రాష్ట్రం మొత్తంమీద అది ఒక్కటే హోమియోపతి కాలేజీ. ఇందులో చాలామంది డాక్టర్లు చదువుకొంటున్నారు. మేనేజ్‌మెంట్ శ్రద్ధగా పని చేస్తున్నది వారు ఎంతో కష్టపడి డొనేషన్సు సంపాదించి ఆ కాలేజీకి స్థలం కొన్నారు. కాని, ప్రభుత్వం ఆ కాలేజీ ఎడల ఎక్కువ శ్రద్ధ తీసుకొని డెవలప్ చేయటం లేదు. ఇతర ఆయుర్వేద, యునానీ, ఆలోపతి వైద్య పరీక్షలు పాసైన వారికి ప్రభుత్వం ఉద్యోగములు ఇచ్చినట్లుగా యీ కాలేజీలో పాసైన స్టూడెంట్సుకు కూడా ప్రభుత్వం ఉద్యోగములు ఇచ్చినట్లయితే, ఆ కాలేజీ ఇంకా డెవలప్ అవుతుంది. ఆ కాలేజీకి కావలసిన లేబొరేటరీస్ కొరకు ప్రభుత్వం ఫండ్సు కూడ తక్కువ ఇస్తున్నారు. ఆ కాలేజీకి 20 వేలు మాత్రమే యీ సంవత్సరం మంజూరు చేశారు. అది పెద్ద ఇన్‌స్టిట్యూషన్. 50, 60 మంది స్టూడెంట్సు వరకు అందులో చదువుతున్నారు. అందులో ఐదు సంవత్సరాల కోర్సు వుంది. మన ప్రభుత్వం ఆ ఇన్‌స్టిట్యూషన్‌కు 50 వేల రూ. లు గ్రాంటు ఇచ్చినట్లయితే, సెంట్రల్ గవర్నమెంటుకూడ 50 వేల రూపాయలు ఇచ్చే అవకాశం వున్నది కాబట్టి ప్రభుత్వం ఆలోచించి, యీ కాలేజీకి కావలసిన లేబొరేటరీ 50 వేల రూ. మంజూరు చేయవలసిందిగా కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

شری سلطان صلاح الدین اویسی (بتھرگٹی) : مسٹر اسپیکر سر - آج مڈیکل اور پبلک ہلت کے ڈیمانڈس پر آپ نے مجھے جو کہنے کا موقع دیا ہیں اس کےلئے آپ کا شکرگزار ہوں - شہر حیدرآباد کے تعلق سے سب سے پہلے جو چیز غور طلب ہے وہ یہ ہے کہ آندھرا پردیش بننے کے بعد حیدرآباد کی آبادی میں بڑا اضافہ ہوا لیکن دواخانے سابقہ حالت پر باقی ہیں - خود دواخانہ عثمانیہ کی حالت یہ ہے کہ وھاں شرکت کا موقع نہیں دیا جاتا - مریض تڑپتے رہتے ہیں مگر انہیں داخلہ ملنا دشوار ہوتا ہے - اس کے علاوہ مریض زمین پر پڑے رہتے ہیں ان کے آرام کا کافی انتظام نہیں ہے - ایک طرف تو اڈمیشن کا خاطر خواہ انتظام نہیں ہے دوسری طرف ڈاکٹروں اور نرسوں کا حال یہ ہے کہ ڈاکٹر پرائیویٹ پراکٹس

کرتے ھیں - ظاھر ھے کہ اس کا نتیجہ یہ ھوتا ھے کہ وہ مریضوں سے یہ خواھش رکھتے ھیں کہ وہ ان کے گھر رجوع ھوں ، گھر پر رجوع ھوں تو ان کی تشفی ھوجائے گی - اگر وہ اپنی زبان سے گھر بر رجوع ھونے کا مشورہ نہ بھی دیں تب بھی ان کا رویہ ایسا ھوتا ھے کہ جب تک ان کے گھر پر نہ جائیں خاطر خواہ کامیابی نہیں ھو سکتی - ڈاکٹروں کا حال یہ ھے کہ عثمانیہ دوا خانہ میں اڈمیشن ملنے کے بعد بھی آپریشن کروانا ھو تو ڈاکٹر کو فیس دینی پڑتی ھے اگر وہ پیسے نہ دیں تو زندگی خطرے میں محسوس ھوتی ھے اس لئے مجبوراً وہ پیسے دیتے ھیں -

ھمارے شہر میں جذامیوں کا کیا حال ھے - جس سڑک پر دیکھئے جذامی نظر آتے ھیں - خود عثمانیہ دوا خانے کے سامنے ہزاروں جذامی پڑے رھتے ھیں اس طرف توجہ نہیں دی جاتی - تلنگانے کے لوگوں کے تعلق سے جب ھڑتال کی جاتی ھے اور جلوس نکالے جاتے ھیں تو تلنگانے کے لوگوں کے حقوق کی حفاظت کا وعدہ کیا گیا ھے - وہ ھڑتال کر رھے ھیں ان کے مطالبات واجبی ھیں -

اس لئے میں یہ عرض کرونگا کہ اس سلسلہ میں فوری اقدام کرنے کی ضرورت ھے - ھو سکتا ھے کہ اس میں تھوڑی سی غلطی ھو گئی ھو - غلطی سے یہ چیز ھو گئی ھو لیکن پھر بھی ضرورت اس بات کی ھے کہ اس پر نظر ثانی کی جائے اور توجہ دی جائے - واٹر سپلائی کے تعلق سے ڈیمانڈ میں ذکر کیا گیا ھے - اس تعلق سے میں یہ کہونگا کہ واٹر ورکس کا محکمہ میونسپل کارپوریشن کے حوالے کیا جانا چاھئے - کاربوریشن میں بھی یہ مسئلہ زیر بحث آیا تھا - اس تعلق سے حکومت کی جانب سے یہ کہا جا رھا ھے کہ ایک کروڑ روپیہ اور دیگر اخراجات جو ھوتے ھیں وہ کارپوریشن کی جانب سے ادا کرنا پڑیگا - میں سمجھتا ھوں کہ یہ شرط نا مناسب ھے - جب حکومت کی جانب سے ایک محکمہ کارپوریشن کے حوالے کیا جا رھا ھے تو اس سلسلہ میں بزنس کی قسم کی کوئی چیز نہیں ھونی چاھئے - کاربوریشن کی جانب سے اس سلسلہ میں جو مطالبہ کیا جارھا ھے اوس کو مان لیناچاھئے اور کارپوریشن کے حوالے کردینا چاھئے - آج حیدر آباد کے عوام پینے کے پانی کی سخت تکلیف محسوس کر رھے ھیں -

دوسرے ذرائع سے بھی شہر حیدر آباد میں پینے کے پانی کی فراہمی کی جائے تو مناسب ہوگا ۔

شہر حیدر آباد میں صحت کے مسائل کے تعلق سے میں یہ عرض کرونگا کہ شہر کی آبادی دن بہ دن بڑھتی جارہی ہے۔ لیکن اسکے ساتھ ساتھ دواخانوں میں اضافہ نہیں ہورہا ہے۔ جسکی وجہ سے عوام پریشانی کے عالم میں زندگی گزار رہے ہیں۔ اونکی صحت کا کوئی خیال نہیں کیا جا رہا ہے۔ ضرورت اسکی ہے کہ جن مقامات پر دواخانے نہیں ہیں وہاں پر چھوٹے چھوٹے دواخانے قائم کئے جائیں۔ عوام نے کئی مرتبہ اس تعلق سے مطالبات پیش کئے لیکن اون پر توجہ نہیں دیگئی ان کے مطالبات کو مان لینا چاہئے اور دواخانے کھولنا چاہئے ۔ تاکہ غریب عوام کو اپنی بیماریوں کے علاج میں سہولت ہوسکے۔ میں مثال کے طورپر کہونگا کہ جہاں نما میں کوئی دواخانہ نہیں ہے۔ وہاں کے غریب لوگوں کو عثمانیہ دواخانہ آنا پڑتا ہے۔ جو تین میل کے فاصلہ پر ہے۔ اس سلسلہ میں وہاں کے عوام نے کئی مرتبہ توجہ دلائی لیکن کوئی نتیجہ برآمد نہیں ہوا ۔ اسی طرح شہر سے کچھ فاصلہ پر میر مومن صاحب کی پہاڑی واقع ہے وہاں بھی کسی دواخانے کا انتظام نہیں ہے۔ وہاں تو پینے کے پانی کابھی خاطر خواہ انتظام نہیں۔ وہاں کے لوگ باولی کا پانی استعمال کرتے ہیں جسکی وجہ سے اونکی صحت پر برا اثر پڑرہا ہے۔

ڈیمانڈ میں ملریا کی روک تھام کے تعلق سے ذکر کیا گیا ہے۔ اس سلسلہ میں میں یہ عرض کرونگا کہ بمبی کارپوریشن کی رپورٹ میں بتلایا گیا ہے کہ جو دوا مچھروں کو مارنے کے لئے استعمال کیجارہی ہے وہ موثر ثابت نہیں ہورہی ہے۔ اوس سے مچھر نہیں مرر ہے ہیں۔ یہاں پر بھی ہم دیکھیں تو معلوم ہوگا کہ دوا کا چھڑکاؤ تو ہوتا ہے۔ لیکن اوسکا اثر نہیں ہوتا ۔ ہم اس سلسلہ میں جو لاکھوں روپیہ خرچ کرر ہے ہیں اوسکا کوئی خاطر خواہ نتیجہ نہیں نکل رہا ہے۔ میں سمجھتا ہوں کہ اس تعلق سے کوئی متبادل انتظام کرنے کی ضرورت ہے۔ ورنہ ہمارا لاکھوں روپیہ بیکار چلا جائیگا ۔ اور کوئی نتیجہ برآمد نہیں ہوگا ۔ اسکے علاوہ شہر حیدرآباد میں نالے بہتے ہیں جن کی صفائی کا انتظام نہیں کیا جاتا ۔ اس سلسلہ میں گورنمنٹ ۱۰ لاکھ روپیہ کارپوریشن کو امداد کے طور پر دیتی ہے لیکن ان نالوں کی صفائی

نہیں کیجاتی ہے اسکے علاوہ شہر کے اندر کاشت کیجاتی ہے جسکے لئے ان نالوں کا پانی پیسے لیکر دیا جاتا ہے۔ اس کی وجہ سے بھی مچھروں کی کثرت ہو گئی ہے اور عوام پریشانی کے عالم میں زندگی گزار رہے ہیں۔ اس لئے میں کہونگا کہ ان چیزوں کی طرف توجہ دینے کی ضرورت ہے۔ کارپوریشن میں اس تعلق سے مسئلہ اٹھایا گیا تھا لیکن حکومت کی جانب سے اسپر خاطر خواہ توجہ نہیں دیجارہی ہے۔ میں سمجھتا ہوں کہ اگر اس طرف توجہ دیجائے تو مناسب ہوگا۔

آج ہمارے ملک میں ڈاکٹروں کی سخت ضرورت ہے۔ لیکن اونکے اڈمیشن کے لئے خاطر خواہ انتظام نہیں ہے۔ اونکے اڈمیشن کے سلسلہ مین مختلف مشکلات اور موانعات حائل ہیں۔ ان مشکلات کی وجہ سے جو لوگ اڈمیشن حاصل کرنا چاہتے ہیں وہ حاصل نہیں کرسکتے اس کی وجہ سے ملک میں عام بیچینی پھیلی ہوئی ہے شہر حیدرآباد میں جہاں زیادہ تر غریب اور مفلس لوگ رہتے ہیں صفائی کا انتظام نہیں جسکی وجہ سے اونکی صحت دن بدن گرتی جارہی ہے۔ اونکی صحت کا معیار بڑھانے کے لئے اس ڈیمانڈ میں کوئی اسکیم پیش نہیں کیگئی۔ خود شہر حیدر آباد کے حدود میں بیشمار فیکٹریاں قائم ہیں جنکے دھوئیں سے عوام کی صحت متاثر ہورہی ہے۔ ان فیاکٹریوں کی وجہ سے کئی مقامات پر آگ بھی لگ چکی ہے۔ اور عوام کے گھر جل چکے ہیں۔ حکومت کو چاہئے کہ اسکے خلاف اقدام کرے۔ یہاں پر جگہ جگہ دال منڈیاں۔ ملز وغیرہ قائم ہیں جنکو ہٹانے کے لئے توجہ دلائی گئی لیکن اب تک اس پر توجہ نہین دیگئی۔ اسکی وجہ سے یہ ہے کہ آپس داری کا خیال رکھا جاتا ہے۔

اسکے علاوہ ایک اور چیز جو میں عرض کرنا چاھتا ہوں وہ یہ ہے کہ اگر آپ اچانک دواخانوں کا معائنہ کریں تو معلوم ہوگا کہ وہاں پر غریبوں کے ساتھ کیا سلوک کیا جاتا ہے۔ جو لوگ دولتمند ہیں وہ ڈاکٹروں کے گھر پر ملتے ہیں اور بعد میں دواخانوں میں شریک ہوجاتے ہیں اون کو وقت پر دوائیں ملجاتی ہیں۔ لیکن جو لوگ غریب ہیں اون کو پھرایا جاتا ہے اسکے علاوہ وہاں پر جو دوائیں دیجاتی ہیں اون میں آدھا پانی ملایا جاتا ہے۔ وہاں کے مریضوں کو غذائیں بھی جو دیجاتی ہیں وہ انتہائی ناقص ہوتی ہیں۔ چنانچہ اس سلسلہ میں ایک کیس بھی ہوچکا ہے لیکن وہ کیس منظر عام پر نہیں آیا۔ میں نے پہلے بھی اسمبلی میں اس تعلق سے سوال اٹھایا تھا۔

Mr. Deputy Speaker : (To the Health Minister) Do you need any assistance because he is speaking in a language which you do not understand and because you have to reply to some points raised by him? If you need some assistance, I would request somebody to help you.

The Minister for health (*Sri Y. Sivarama Prasad*): Departmental people are taking notes, Sir.

Mr. Deputy Speaker : So they are taking notes and they will supply. Then that is all right.

شری سلطان صلاح الدین اویسی : تو میں یہ کہہ رہا تھا کہ اگر آپ دوا خانوں کا اچانک معائنہ کریں تو معلوم ہوگا کہ وہاں کی دواؤں میں آدھا پانی ملا کر مریضوں کو دیا جاتا ہے ۔ جو لوگ ڈاکٹروں کے گھروں پر جاتے ہیں اون کو تو دوا خانوں سے اچھی دوائیں دی جاتی ہیں لیکن جو لوگ غریب ہیں اون کو دوا ایک چٹھی پر لکھدی جاتی ہے اور کہا جاتا ہے کہ باہر سے یہ دوا لیکر آؤ ۔ عثمانیہ دوا خانہ شہر کا سب سے بڑا دوا خانہ ہے لیکن اس دوا خانہ کا عالم یہ ہے کہ یہاں جو دوائیں دی جاتی ہیں اون میں پانی ملا کر دی جاتی ہیں ۔ حیدرآباد کی آبادی دن بدن بڑھتی جا رہی ہے لیکن دوا خانوں کا خاطر خواہ انتظام نہیں ہو رہا ہے ۔ میں سمجھتا ہوں کہ یہ ایک اہم چیز ہے جس کی طرف توجہ دینے کی ضرورت ہے ۔ ایک اور چیز جو میں عرض کرنا چاہتا ہوں یہ ہے کہ بلدیہ کے جو ہلت انسپکٹرس ہیں اون کا تبادلہ ہر تین سال میں کرنا چاہئے ۔ اس وقت رشوت خوری بے انتہا بڑھ گئی ہے اور لوگوں کی صحت تباہ و تاراج ہو رہی ہے ۔ اتنا کہکر میں اپنی تقریر ختم کرتا ہوں —

శ్రీ జె. మల్లారెడ్డి: (సుల్తానాబాద్)—అధ్యక్షమహాశయా, గౌరవనీయులైన వైద్యశాఖా మంత్రిగారు, ఈ అత్యవసర పరిస్థితులలో Medicine కు health కు కొంత కేటాయింపు తక్కువ చేయవలసి వచ్చినది అన్నారు. ఒకవైపు

వైద్య సౌకర్యం ఆరోగ్యసౌకర్యం చాల కావాలి. మన రాష్ట్రంలో దాని కొరత చాల వున్నదని చెప్తూ మరొక వైపు ప్రత్యేక పరిస్థితులలో ధనం కేటాయింపు తక్కువ అయిందని చెబుతున్నారు. అటువంటి పరిస్థితులలో గత సంవత్సరంకన్న యిప్పుడు మెరుగు పడుతుందని చెప్పడంలో అర్థం లేదన్నమాట. Plan ఏర్పాటు చేసినప్పుడు వైద్య ఆరోగ్య సౌకర్యాలకు ఎక్కువ మొత్తాలు కేటాయించుకొనే ప్రయత్నం మంత్రిగారు ఎప్పటికప్పుడు చేస్తూ వుండాలి. గాని యిట్లా నిరుత్సాహపడే budget అంకెలు తీసుకుంటే బాగా వుండదని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. Ru al a eas లో వైద్య, ఆరోగ్య సౌకర్యాల గురించి ఆలోచిద్దాము. పట్టణాలలో జనసంఖ్య క్రిక్కిరిసి ఉంటుంది. Area of operation కూడ దగ్గరగా ఉంటుంది. కాని పల్లెటూళ్ళల్లో మాత్రం Area విస్తీర్ణము ఎక్కువ జనాభా కూడ దూర దూరంగా ఉంటుంది. అటువంటి చోట్ల డాక్టర్ల కొరత ఎంతో ఉంది Primary Health Cen re అని పేరు పెట్టినారు. డాక్టర్లను వేస్తూ వున్నారు Es ablishmen అని పేరు చెప్పినారు కాని చాలచోట్ల డార్టర్లులేరు. డాక్టర్ల కొరతఅని యిప్పటికీ చెప్తూఉంటారు. ఒకసారివైద్యాలయం Establishment అయిన తరువాత అక్కడికి డాక్టర్ పోనేపోడు. మంత్రిగారిని అడిగినా, డైరెక్టరుగారిని అడిగినా మేము ఏమి చేయాలి, డాక్టర్లు లేరు అని చెబుతారు. డాక్టర్లు అందరు ఎక్కడికి పోతున్నారు అనేది వారి దగ్గర ఒక పట్టిక వున్నదా అంటే దానిని గురించి చెప్పడంలేదు. ప్రతి సంవత్సరం 1100 వరకు medicine లో admission తీసుకుంటున్నారు అని చెప్తూ ఉన్నారు. ఈ డాక్టర్లును విచ్చలవిడిగా విడిచిపెట్టే దానికన్నా వాళ్ళు చదువుకొనే కాలంలో రెండు మూడు వేలవరకు tipend యిచ్చి వాళ్ళు తప్పని సరిగా 5 ఏండ్ల వరకు మనరాష్ట్రంలో పని చేయవలసిందని నిర్బంధ వుత్తరువులు ఎందుకు జారీ చేయరాదో నాకు అర్థం అవడం లేదు.

ఇక డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్లు పనిచేసే స్థాయి చాలా పడిపోయింది. మా కరీంనగర్ జిల్లాకు సంబంధించినంతవరకు ఇక్కడ D.M.O.గారి నిర్లక్ష్యం మరీ ఎక్కువ అయిపోయింది. ప్రైమరీ హెల్తుసెంటర్లు గురించిగాని, యితరవిషయాలేవి చెప్పుకున్నా వారు ఏమాత్రం శ్రద్ధ తీసుకోక పోవడమేగాక, ఒక సందర్భంలో పెద్దపల్లి సమితి ప్రెసిడెంటు గారిని, శ్రీరామాపురం గ్రామ సర్పంచుగారిని, ఆ ఇద్దరూ చాల ప్రముఖ వ్యక్తులు, మందలించి పంపించడం జరిగింది. ఇక్కడ డైరెక్టర్ తాహార్‌గారి బలంవల్ల, మద్దత్తు వల్ల వారావిధంగా ప్రవర్తించడం జరుగుతున్నది. అక్కడొక జూనియర్ ఎకౌంటెంటు ఉన్నారు. వారి ద్వారా కరీంనగర్‌నుండి తాహార్‌వరకి పైరవీ చేస్తుంటారని, ఆ బలంతో ఆ D.M.O.గారు అక్కడ నిర్లక్ష్యంగా వుంటారని ప్రజలు అనుకునే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈలాంటి పరిస్థితులు వైద్య శాఖలో ఉంటే రాష్ట్రం ఎలా బాగుపడుతుంది.? మంత్రిగారిని ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను.

మరొక విషయం కుటుంబ నియంత్రణ. దానిని గూర్చి బాగా చెబుతాను. 20వ శతాబ్దం చివరికి సగానికి సగం జనాభా పెరిగి పోతుంది అన్నారు. అయితే, కుటుంబ

నియంత్రణకి సంబంధించిన ప్రకారం బాగా జరుగుతున్నదా? అని నేను మంత్రిగారిని అడుగుతున్నాను. పట్టణాలలో భాగ్యవంతులు, అందుబాటులో వున్నవారికి తప్ప బీద ప్రజలకు యిది లభ్యమవుతున్నదా? అని నేను అడుగుతున్నాను. మంత్రిగారికి మొన్న ప్రశ్నల సందర్భంలో వారికి ప్రత్యేకంగా మనవి జేశాను. ఆపరేషన్ చేయించుకోడానికి ముందుకు వచ్చే బీదప్రజలకు 20, 25 రు. ల వరకు యివ్వాలి. వారు పట్టణాలకువచ్చి ఆపరేషన్ చేయించుకునే సౌకర్యం కల్పించాలి. అయితే వారు అడిగితే యిటువంటి స్కీము ఏదీ లేదన్నారు. కాని నేను ఇతరత్రా తెలుసుకుంటే ఇటువంటి స్కీము వున్నదని, ప్రభుత్వం ఇవ్వడం లేదని వారు అంటున్నారు. అది ఎంతవరకు నిజమో నాకు అర్థంకావడం లేదు. ఆపరేషన్ చేయించుకొనడానికి ముందుకు వచ్చే ప్రతి స్త్రీ పురుషునికి 25 రూపాయల వరకు సహాయము చేయవలసిందిగా మంత్రిగారిని నేను వినయంగా కోరుతున్నాను. ఈ విషయంలో యింకా చాలా విరివిగా ప్రచారం జరగాలి. మారుమూల పల్లెటూళ్ల నుండి పట్టణానికి రావడానికి ప్రజలు ఎంతో యిబ్బంది పడుతున్నారు. కనుక మొబైల్ యూనిట్స్ ఏర్పాటు చేయవలసిందిగా నేను యిదివరకు రెండు మూడు సార్లు మనవి జేశాను. ఇప్పటికైనా వాటి ఏర్పాటుచేసి పల్లెటూళ్లలోని ప్రజలకు సౌకర్యం చేయవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రమంతటా దీనిని అమలుజరుపవలసిందిగా చెబుతున్నాను.

ఆయుర్వేద దవాఖానాలు గూర్చి కూడా యీ సందర్భంలో చెప్పవలసి వున్నది. ప్రభుత్వం కొస్త బలవంతంగా దీనిపై శ్రద్ధ తీసుకొన్నదా అనిపిస్తుంది. ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. ఏదో చేద్దాంలే, అని చేస్తున్నారు తప్ప తగినంత ప్రోత్సాహం మాత్రం యివ్వడంలేదని మనవి జేస్తున్నాను.

మరొకవిషయం కుష్టు వ్యాధి. దీనిని గురించి ఒకరిద్దరు సభ్యులు యింతకు ముందు చెప్పారు. కుష్టు వ్యాధి గ్రస్తుల విషయంలో, పట్టణంలో వున్నవారికే తగిన సౌకర్యం లేదు. వీరిని ఒకచోటచేర్చే చర్యతీసుకోవడంలేదు. ఇంక గ్రామాలలోనివారి గతి యేమి కావాలి. దీనికి సంబంధించి ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల చట్టాలను సమన్వయం జేసుకున్నది. కాని ప్రచారం మాత్రం జరగడంలేదు. ఇందుకు నా సూచన ఒకటి వున్నది.

గ్రామాల నుండి ఆ కేంద్రాలకు వెళ్లలేని వారి విషయంలో గ్రామపంచాయతీ సమితి పక్షాన కొంత సహాయం ఇచ్చేట్లు పంచాయతీ అధ్యక్షులకు ప్రభుత్వం ఆదేశాలు యిస్తే బాగుంటుంది. ఆ విధంగా చేస్తారని ఆశిస్తున్నాను.

ప్రైమరీ హెల్తు సెంటర్సులో హెల్తు విజిటర్సు లేరు. ఒక జిల్లావారు మరొక జిల్లాకు పోవడంలేదు, మీ జిల్లా నుండి మీరు ఎవరినైనా అడ్మిట్ చేస్తే, వారు పరీక్షలు Pass అయిన తరువాత మీ దవాఖానాకు తీసుకువెళ్లండి అని డైరెక్టర్ ఆఫీసు నుండి వస్తే, యింక ప్రభుత్వం యొక్క పని యేమిటి అని అడుగుతున్నాను. ఆ

సమాధానం ఎంత మాత్రం సమంజసమైనది కాదు. ఇటువంటి వాటివలన ప్రభుత్వంలో ప్రజలకు విశ్వాసం పోతుంది. ప్రజలు ఆరోగ్యాన్ని రక్షించుకోవడం కష్టం అయిపోతుంది. ఈ విషయంలో మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలి. డాక్టర్సు లేరు, హెల్తు విజిటర్సు లేరు, హెల్తు యినస్పెక్టర్సు లేరు. అనే సాకు చెప్పకుండా ప్రతి ప్రైమరీ హెల్తు సెంటర్‌లోనూ తగినంత సిబ్బంది తప్పకుండా వుండేట్లు చూడాలి.

కేన్సర్ గూర్చి చెప్పారు. ఈ హాస్పిటల్‌లో బాగానే పని జరుగుతున్నది. సయిదలీ గారు కష్టపడి పనిచేస్తున్నారు. అయితే కేన్సర్ హాస్పిటల్‌లో కేన్సర్ రోగులు బాగుపడుతున్నారా, కేన్సర్ లేని రోగులు బాగుపడుతున్నారా ? అనే అనుమానం కలుగుతున్నది. మంత్రిగారు స్వయంగా యీ శాసనసభలో ఒప్పుకున్నారు. కేన్సర్ వచ్చినవారు బ్రతకడం కష్టం అని. దీనికి సంబంధించి క్యురేటివ్ మెజర్ తీసుకుంటున్నారా ? ప్రివెంటివ్ మెజర్ తీసుకుంటున్నారా ? అన్ని విషయాలు వివరంగా తెలియజేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

క్షయ రోగుల విషయమున్నది. హైదరాబాదు, వికారాబాదు మొదలైన చోట్ల రెండు మూడు హాస్పిటల్సు ఉన్నాయి. ఇక్కడ పని కొంత సక్రమంగానే జరుగుతున్నది. అయితే పల్లెటూళ్ల నుండి యిక్కడికి వచ్చిన వారికి సీటు లభించడం చాలా కష్టమయి పోతున్నది. ఎంతో డబ్బు ఖర్చు పెడితే తప్ప వారు దవాఖానాలో అడ్మిట్ కాలేకపోతున్నారు.

డిస్ట్రిక్టు హాస్పిటల్సులో పడకలు, గదులు ఎక్కువ చేయడానికి ప్రభుత్వం పెంటనే పూనుకోవాలని మనవి చేస్తున్నాను.

ఇంక హోటళ్లు వున్నాయి. పల్లెటూళ్లలో, గ్రామ, తాలూకా స్థాయిలోను ఈ హోటళ్ల పరిస్థితి చాలా అధ్వాన్నంగా వున్నది. వీటిని పర్యవేక్షించే దిక్కు లేదు. పోలీసువారికి యీ అధికారం వున్నదో, లేదో తెలియదు. డాక్టర్సు వెళ్లి పర్యవేక్షించడం వుంటూ వుండేది. ఇప్పుడేమీ లేదు. చాలా అధ్వాన్నంగా అసహ్యంగా వుంటున్నాయి.

ఈ హోటళ్లవల్లనే ఈ అంటు రోగాలు ఎక్కువయిపోతున్నాయని మనవి చేయవలసి వస్తున్నది. వీటి పర్యవేక్షణకి తగినంత సిబ్బందిని ఏర్పాటుచేసి, డాక్టర్సును నియమించి, ఒక Code ను ఏర్పాటుచేసి అమలు జరిపితే తప్ప లాభంలేదు. అంతే గాక హోటళ్లలో unbalanced diet యిస్తున్నారు. ఈనాడు హోటళ్లలో తినే వారి సంఖ్య పెరిగిపోయింది. ఆఫీసుల్లో పనిచేసే తక్కువ జీతం పుచ్చుకునే యన్.జి. ఓ.లు, చిన్న ఆఫీసర్సు పట్టణాల్లో యిళ్లు దొరక్క హోటళ్లలోనే భోజనం చేసి గడుపుతూవుంటారు. వీరికి balanddiet లభించడంలేదు. ఈ బాధ్యత వైద్యశాఖ మీద లేదా అని నేను అడుగుతున్నాను.

మంత్రిగారు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని రాష్ట్రంలో ప్రజలకు యిస్తున్న ఆహారపదార్థాలు సరిపోతున్నవా లేదా అనేది పర్యవేక్షణ చేయించాలి. లేనివి ఏమేమి చేర్చాలో

సూచనలు కూడ వారికి యివ్వాలని మనవి చేస్తున్నాను. మెడికల్ డైరెక్టరేటులో కమ్యూనల్ బేసిస్ మీద హోదాలు యివ్వడం జరుగుతుందని, ఇతరులకు నిర్లక్ష్యం చేయడం జరుగుతోందని, మంత్రిగారు చెప్పినప్పటికీ, కూడ ట్రాన్సఫరుల గురించి అశ్రద్ధ జరుగుతోందని వినికిడి మాత్రం వున్నది. ఖాదరుగారు చాల మంచివారని విన్నాము. కాని బయట యీ విధంగా చెప్పుకోవడం మంచిగాలేదు. మంత్రిగారు యిది నిజమో కాదో ఆలోచించి వెంటనే యీ సంస్థను చక్కబెట్టాలని మనవి చేస్తున్నాను. ఉస్మానియా మెడికల్ కాలేజీకి పెద్ద భవనము కట్టినారు. ఇతర కాలేజీలలో కంటె తక్కువ స్టూడెంట్సు మాత్రం అందులో చదివిస్తున్నాము. నిన్న మంత్రిగారు యిక్కడ లేనప్పుడు నేను ఒక సూచన చేశాను. షిఫ్టు పద్ధతి ప్రకారం ఎందుకు చదివించకూడదు. హైదరాబాదులో షిఫ్టు పద్ధతిలో స్టూడెంట్సును చదివించడం అంత కష్టం కాదు. అన్ని కాలేజీలలో కూడ యీ పద్ధతి పెట్టమని చెప్పడంలేదు కాని ఎక్కువ స్థలం. ఎక్విప్‌మెంటు, సౌకర్యాలు వున్న చోట యీ ఉస్మానియా మెడికల్ కాలేజీలో కొన్నాళ్ళవరకు 3, 4 సంవత్సరాలైనా యీ డాక్టరుల కొరత తీరేవరకు ఎందుకు యీ షిఫ్టు సిస్టం పెట్టడానికి మంత్రిగారు ఆలోచించకూడదు? మంత్రిగారు దయచేసి యీ విషయంలో శ్రద్ధతీసుకోవాలని మనవిచేస్తూ యీ అవకాశమిచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ ముగిస్తున్నాను.

శ్రీ సి. గంగిశెట్టి (అల్లవరం).—అధ్యక్షా, గౌరవనీయ మంత్రిగారు ప్రవేశపెట్టిన మెడికల్, పబ్లిక్ హెల్తు డిమాండును బలపరుస్తున్నాను. తూర్పు గోదావరి జిల్లా సెంట్రల్ డెల్టా గురించి కొన్ని విషయాలు తమ ద్వారా వారి దృష్టికి తెస్తున్నాను. ప్రస్తుతం ఆస్పత్రులు చాలినన్ని లేవు. ప్రజల ఆరోగ్యం నానాటికీ క్షీణించిపోవడం జరుగుతోంది. రోగుల సంఖ్య మితిమీరిపోతున్నది. ఎవరూ కాదనడానికి లేదు. ప్రభుత్వం ఏలక్ష్యంతో ఆస్పత్రులను నెలకొల్పుతున్నదో ఆ లక్ష్యం అందుకోడానికి అవకాశం లేకుండా పోతుంది. ఆస్పత్రులలో వైద్య సహాయం పేదప్రజానీకానికి చాలా దూరంలో వుంటోందని చెప్పవలసివస్తున్నది. డబ్బు వుంటే గాని ఆస్పత్రులలో సదుపాయాలు పొందడానికి అవకాశం లేకపోవడం చూస్తూనే వున్నాము. ఇది రాష్ట్రంలో, జిల్లాలలో పెద్దలకీ, చిన్నలకీ అందరికీ తెలిసిన విషయమే. డబ్బుతో వైద్యం చేయించుకోవాలంటే పేదప్రజలకు డబ్బులేక వైద్య సదుపాయం కలగడం లేదని చెప్పవలసిన పరిస్థితులు ఏర్పడడం చాలా దురదృష్టకరం. ఈ విషయంలో డిపార్టుమెంటుగాని, ప్రభుత్వం మంత్రిగారు తగు శ్రద్ధతీసుకోవలసిన అవసరం వున్నది. సెంట్రల్ డెల్టా మూడు తాలూకాల ఏరియా అందులో 6 లక్షల జనాభా వున్నది. అమలాపురంలో ఒక గవర్నమెంటు హాస్పిటలు మాత్రమే పెద్దది వున్నది. గోదావరి వచ్చే కాలంలో చుట్టూ నీరు నింపబడి వుండడం వలన జిల్లాలో వున్న కాకినాడ హెడ్ క్వార్టర్సు హాస్పిటలుకు పోయి వైద్య సదుపాయం పొందడానికి అవకాశాలు తక్కువగా వుంటాయి. ప్రభుత్వంవారు అలమూరు బ్రిడ్జికట్టి జిల్లాలో రహదారి సౌకర్యాలు ఎక్కువగా ఏర్పాటు చేయడానికి వుద్దేశిస్తే దురదృష్టంవల్ల మొన్న ఏర్పడిన ప్రమాదంవల్ల అదికొంతకాలం వాయిదా పడుతుందనే బయం కూడ లేకపోలేదు. అమలాపురానికి తూర్పు గోదావరి జిల్లాలోని ఇతర తాలూకాలలో సంబ

ధాల్లు తెలిపోయే పరిస్థితి వచ్చింది. అమలాపురంలో వున్న ప్రభుత్వ ఆస్పత్రి హెడ్ క్వార్టర్సు ఆస్పత్రిగా చేయకపోతే యిబ్బంది వుంటుందని మంత్రిగారికి, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్‌గారికి కూడ మనవిచేశాను. అమలాపురంలో హెడ్‌క్వార్టర్సు హాస్పిటలు చాల అవసరమని మరొకసారి యీ సభలో వీటి ద్వారా మనవి చేస్తున్నాను. అమలాపురం హాస్పిటలులో డాక్టరుల కొరత వుంది. సెంట్రల్ డెల్టాలో యీ జనాభాకు హాస్పిటలు ఇంకా ఏర్పాటులో వుంది. ఇద్దరు డాక్టరులతోనే ఆ ఆస్పత్రి పనిచేయడం చాల దురదృష్టం నిత్యం పేషేంటుకు టికెటు దొరకడం కూడ కష్టంగా వుంది. ఇద్దరు డాక్టరులే వుండడం వల్ల చూడడం కష్టంగా వుంటోంది. మరొక ఇద్దరు డాక్టరులు కూడ అమలాపురం ఆస్పత్రి అవసరమని వెంటనే దానిని హెడ్‌క్వార్టర్సు హాస్పత్రిగా చేయాలని కోరుతున్నాను లేకపోతే సెంట్రల్ డెల్టాలో వైద్య సదుపాయాలకు ఏ మాత్రం కూడ అవకాశం వుండదని మనవి చేస్తున్నాను. అమలాపురం హాస్పిటలులో మగవారికంటె ఆడవారికి వైద సదుపాయం ఎక్కువ కావలసివుంది. అందుకుగాను, ఇద్దరు లేడీ డాక్టరులు వుండాలని ఎన్నో పర్యాయములు చెప్పాను. ఒకటి రెండు పర్యాయములు డైరెక్టరుగారిని కలసి చెప్పాను. నిన్ననే అమలాపురం నుంచి నా కొక వుత్తరం వచ్చింది. అమలాపురం ఆస్పత్రిలో వున్న డాక్టరుల నిద్దరినీ ట్రాన్సుఫరు చేయడం జరిగిందని వార్త వచ్చింది. పేషేంట్సు చాల బాధపడుతున్నారు. అడ్మిట్ అయినవారికి కూడ సదుపాయం లేనట్లు తెలుస్తోంది. అమలాపురంలో ప్రస్తుతం పనిచేస్తున్న లేడీ డాక్టర్ రుక్మిణీకార్ సెంట్రలు డెల్టాలో వుండే ప్రజానీకానికి అందుబాటులో వున్నారు. ఆవిడను అక్కడే వుంచాలని ప్రజలు కోరుతున్నారు. ఆమెను ట్రాన్సుఫరు చేయడానికి వల్లకాదని నేను చెబుతూ వుంటే కూడ ఇతరత్రా వున్న కారణాలను పురస్కరించుకొని ఆవిడను ట్రాన్సుఫరు చేయడం సెంట్రల్ డెల్టాకు అన్యాయం, అక్రమం. మంత్రిగారు అనుగ్రహించి, అమలాపురం సెంట్రల్ డెల్టా ప్రజల కోరికను మన్నించి ఆ ట్రాన్సుఫరు ఆర్డరు వెంటనే క్యాన్సిల్‌చేసి రుక్మిణీకార్‌గారిని అదే ఆస్పత్రిలో వుంచవలసిందని మనవి చేస్తున్నాను. ఇది మాకు చాల అవసరమైన విషయం. మరొక లేడీ డాక్టరును కూడ వేయవలసిందని కోరుతున్నాను అమలాపురం ఆస్పత్రిలో ఎక్స్‌రే ప్లాంటుకోసం యిదివరకు నుంచి కోరుతున్నాము. తప్పని సరిగా యిస్తామని చెప్పారు. ఇంతవరకూ లేకపోవడంవల్ల బాధగా వుంది. త్వరలో ఏర్పాటుచేస్తే బాగుంటుంది. గ్రామాలలో రూరల్ ఆస్పత్రులు పనిచేస్తున్నవి. డాక్టరులు, కాంపౌండర్సు, నర్సులులేక ఇబ్బందులుంటున్నాయి. అవి జిల్లా పరిషత్తు అజమాయిషీ లోను, ప్రభుత్వ అజమాయిషీలోను వుంటున్నాయి. డాక్టరులను, మిడ్‌వైఫ్సును త్వరలో పంపించి సదుపాయం చేయాలి. అట్లా చేస్తే, పల్లె ప్రజానీకానికి ముఖ్యంగా స్త్రీలకు ఎక్కువగా ఉపకరిస్తుందని వీటి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

అమలాపురం ప్రాంతంలో ఎక్కువగా ఫైలేరియా వ్యాధి వ్యాపించి ఉండడంవల్ల ఈ విధంగా బాధపడుతున్న ప్రజలు నూటికి 60 మంది అయినా ఉంటారు అనుకుంటాను ఈ వ్యాధి నివారణకుతగిన పరిశోధనలుచేసి ఏర్పాటు చేస్తున్నామంటారే తప్ప ఇంతవరక ఫలితంలోనికి రాకపోవడంవల్ల ఈ వ్యాధి నానాటికి దినదినాభివృద్ధిగా పెరుగుతూం

డం ఘోరంగా వుంది తొందరలో D. M. S. గారు నిపుణుల సలహాలు తీసుకుని అమలాపురం ప్రాంతంలో ఈ వ్యాధిని తగ్గించడానికి ఏర్పాట్లు చేయాలని మనవి చేస్తున్నాను. అమలాపురంలో patients కు కలుగజేస్తున్న సదుపాయాలు కొద్దిగానే ఉంటున్నాయి. 6 లక్షల జనాభా కలిగిన ఆ ప్రాంతంలో కనీసం 100 beds హాస్పిటలు అయినా ఉంటే బాగుంటుందని ఆవిధంగా చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ సదుపాయాలుచేసినా నాటికి క్షీణదశలో ఉన్న ప్రజల ఆరోగ్యం చక్కబర్చవలసిందిగా కోరుతున్నాను. ఈ పద్దు చాలా తక్కువగా ఉన్నదని మంత్రిగారే చెప్పడం జరిగింది. అత్యవసర పరిస్థితులు అయినప్పటికి కూడా ప్రజల ఆరోగ్యంతోను ప్రాణాలతోను సంబంధించిన విషయం కనుక ఏ పరిస్థితులలోను ఈ పద్దు క్రింద డబ్బు తగ్గించకూడదని వీలైనంతవరకు ఇంకా పెంచడానికే కృషిచేయాలని మంత్రిగారికి మనవి చేసుకుంటున్నాను. ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య.—అధ్యక్షా, వైద్యం, ఆరోగ్యం రాష్ట్రానికి దేశానికి ఉన్నంతగా ప్రజలకు ఉన్నట్లు కనబడదు. ఇందుకు మనం చేసేవి సర్వసాధారణంగా పేద ప్రజలకు మాత్రం వెళ్లడంలేదు. సైన్సు ఎంతగా డెవలప్ అవుతున్నదో దానికి తగిన సౌకర్యాలు ఆసుపత్రులలో ఇస్తూనే ఉన్నాము. కాని సామాన్యమైన పేద వాడు అక్కడకు వచ్చినపుడు ఎంత అవస్థపడాలో అంత పడుతున్నాడు ఉదాహరణకు టి.బి. పేషెంటు విషయం తీసుకుందాము. వారు ఇంటివద్దనుంచి వచ్చినపుడే సగం చావడానికి సిద్ధంగా ఉంటాడు. వెయిటింగ్ లిస్టులో ఉంచితే పలకరించేవారు లేరు, రైల్వే స్టేషన్ల వద్ద మరొక చోట వారు ఉండడంతో ఇంతకు ముందు లేనిది కూడా పెరిగిపోతోంది. వారినీ attend కావడంలేదు. మతేరియా పేషెంటువస్తే సీటు లేదనే కారణంతో మరొక చోటికి పోవాలంటే ఎక్కడకు వెళతాడు ? ఉదాహరణ చెప్పాలంటే భీమవరం తాలూకావారు విశాఖపట్నంవెళ్లి admit అయితే అక్కడ ఒక చీటి ఇస్తే గుంటూరు రైల్వే స్టేషన్‌లో పడుక్కుని ఉన్నాడు In patient చీటీ చూపిస్తే గుంటూరు డాక్టరునకు పంపాను అది మీరు ఎట్లా చెబుతారు, admit చేయవచ్చునో లేదో మేము చెప్పాలి అంటే అది కరక్టు కావచ్చును టెక్నికల్ సైడ్‌వారికి హ్యూమన్ సైడ్ మనకు మిగిలింది. హ్యూమన్ సైడువారికి టెక్నికల్ సైడ్ మనకు పోయిందనిపిస్తున్నది. అడ్మిషన్ల విషయంలో కొస్త relaxation లేకపోతే లాభం లేదు. టి.బి. విషయంలో ఒక క్రొత్త స్కీముపేసి రెండు మూడు రకాల మందులు ఎక్కువగా ఇచ్చే ఏర్పాట్లు చేస్తే తగ్గడానికివీ లుంటుందేమో. బెంగాల్ కెమికల్సు వారివి 'పాన్' అనో ఏదో ఉంది, అది ఒకటి, powders ఎక్కువగా ఇస్తే తాత్కాలికంగానైనా ఉపశమన చేయడానికి వీలుంటుంది. తాలూకా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్సులో ఈ సౌకర్యం కలుగజేస్తే డిస్ట్రిక్టు హెడ్‌క్వార్టర్సులోని టి.బి. హాస్పిటలునకు ఎక్కువ మందిని పంపవలసిన అవసరం లేకుండా పోతుంది. గుంటూరు హాస్పిటల్ గురించి కొద్దిగా చెప్పాలనుకుంటున్నాను. అక్కడ beds ను పెంచామన్ని అంటున్నారు కాని అందుకు

తగ్గట్లుగా staff ను పెంచడం జరుగలేదు. నర్సులు లేనందువల్ల హాస్పిటల్సు వర్క్ చేయలేని స్థితి ఉన్నది. అక్కడ ఇంకా పెరుగుతోంది. వెంటనే గుంటూరు హాస్పిటల్ లోని పేషేంట్సును treat చేయడానికి staff ను nurses ను పెంచాలని కోరుతున్నాము. ఆయుర్వేదం విషయంలో కమిటీలు వస్తున్నాయి. వాటి ఒక నిర్ణయం లేదు మంత్రిగారిని అడిగితే ముందు సంవత్సరం నుంచి పెడతామని అన్నారు సంతోషం వెంటనే implement చేసే ప్రయత్నంచేయకపోతే లాభంలేదు. ఉద్యోగులను డాక్టర్లను ఎక్కడకు పడితే అక్కడకు కారణం లేకుండానే ట్రాన్స్ఫర్ చేయడమనేది చాలా దారుణంగా ఉందని చెబుతున్నాను. మెడికల్ డిపార్టుమెంటుకంటె కూడా హెల్తు డిపార్టుమెంటు దోపిడీ సంఘంగా ఉందేమో అనిపిస్తున్నది. వారి టి.ఏ.లు మొదలైనవి చూస్తే వరంగల్లు రీజినల్ డైరెక్టరు ఒకాయన ఈ ఊరిలోనే ఉంటూటాడు. అక్కడకు ఎప్పుడు వెళ్లడు. ప్రతి రోజు ఇక్కడ నుంచి జీపులోనో స్టేషన్ వేగన్ లోనో వెళ్లడం తరువాత వచ్చి వ్యవహారం చేయడం జరుగుతోంది. ఇదివరకు ఒకసారి specific case ఇచ్చాను. ఎమర్జెన్సీ సందర్భంలో యన్.డి.ఎఫ్. కలెక్షన్లు ఒంగోలులో హెల్తు డిపార్టుమెంటులో గుమాస్తాల నుంచి వసూలుచేసారని దానిని account చేయకుండా clerk స్వంతానికి వాడేసాడని చెప్పాను. దానిపై క్లర్కు పైవిచారణ చేసారు, prove అయినది, కాని ఇంతవరకు కేసు పెట్టలేదు. ఎందువల్ల పెట్టలేదని నేను అడుగుతున్నాను. ఆ సంగతి చెప్పినందుకు ఒకరిని vindictive గా కర్నూలు జిల్లాకు ట్రాన్స్ఫర్ చేసారు. ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. తప్పులు చేసిన వారందరు మీకు ఆప్తులైతే ఎట్లా? న్యాయంగా ఉన్న వారిని రక్షించాలి కాని తప్పు చేసారు అంటే చేయలేదనే డిఫెన్సు పద్ధతి బాగాలేదు హైదరాబాదు ఆస్పత్రులలోని డాక్టర్లను మంత్రులకోసం ప్రత్యేకంగా ఉంచారట. మేము జనరల్ హాస్పిటల్ కు వెడితే ఫలానా డాక్టరు ఉన్నాడా అంటే ఆయన గవర్నరుగారి డాక్టరు అంటారు, మరొకరిని అడిగితే ఆయన చీఫ్ మినిస్టరుగారి డాక్టర అంటారు, ఒంటిగంటవరకు ఇండ్లవద్ద ఉండాలట. ఈ పద్ధతి ఏమి న్యాయంగాలేదు. వారు legitimate గా చేస్తున్నారు వారిపై నేరముకాదు. system లోని తప్పు కాని వారు legitimate గానే చేస్తున్నారు. ఉన్న best డాక్టర్లందరు మంత్రుల డాక్టర్లు, ఇక పనికిరాని జనం వెడితే మందులులేని ఆసుపత్రులలో డాక్టర్లు లేని వైద్యంతో బెడ్సులు లేనిచోట పడుకుని ఎక్కడకు పోవాలన్నా చోటులేక చచ్చిపోవలసివస్తుంది! ఈ system మార్చకపోతే లాభంలేదు. మంత్రుల ఇండ్లలో ఎనిమిది గంటలవరకు కూర్చోవాలంటే ఆపేరుతో కూర్చునే వారు చాలా మంది ఉంటారు! ఈ system మార్చకపోతే న్యాయం కాదని చెబుతున్నాను. గుంటూరులో contagious diseases ఆసుపత్రి ఒకటి కట్టారు. రెండు లక్షలు ఖర్చుచేసి కట్టారు. మూడు సంవత్సరములనుంచి అడుగుతున్నాను. ఎందుకు open చేయరు; ఊరికే అక్కడ ఉంది. ప్రతి తడవ వస్తోంది. గుంటూర మెడికల్ అడ్వైజరీ కమిటీలో నన్ను కూడా వేసారు. అక్కడకు పోయినపుడు ఆసపత్రి ఎందుకు తెరవరు అంటే water లేదు అంటున్నారు. ఎవరు జవాబుదారి

water, కావలసిన staff ఏమీ లేకుండా బిల్డింగులు కడితే ప్రయోజనం ఏమిటి? పి.డబ్ల్యు.డి. వారు బిల్డింగులు ఊరికే ఉంటున్నాయి కాంట్రాక్టు కష్టము అంటున్నారు మెడికల్‌కు సంబంధించి కట్టేవే తక్కువ కుష్టువ్యాధి విషయంలో మనం సరియైన శ్రద్ధ తీసుకోవడంలేదనే చెప్పాలి, దానికి కావలసిన కొన్ని remedies ఉన్నాయి, వాటిని wider గా publish చేస్తే broad cast చేస్తే కుష్ఠు వ్యాధి early stages లో నయం చేయడానికి వీలుంటుంది అది curable కాని hereditary అని త్రోసిపారవేయవలసిన అవసరంలేదు. యూనాని విషయంలో ఏదో చేస్తున్నాను అన్నారు. నేను ఎప్పుడూ పేషంటుగాలేను; దాని సంగతి నాకు తెలియదు ఈ రోజున Nervous diseases ఆంధ్రదేశంలో ఎక్కువగా వస్తున్నాయి ఆయుర్వేదంలో మరొకదానిలోకాని ఏ మందు దానికి పనిచేయవు. దానికి మళయాళ ట్రీట్‌మెంట్ ఒకటి ఉంది. పంచకర్మ సిద్ధాంతం ప్రకారం దానిని observe చేస్తే ఎక్కువ ఉపయోగపడుతుంది. Indian School of Medicine, మద్రాసులో ఉంది. హోమియోపతి, ఆలోపతీ ఏవీ పనిచేయవు దీర్ఘ వ్యాధి క్రింద పోతోంది. మంత్రులు, శాసనసభ్యులు, సామాన్య జనం పడుతున్న బాధలు కొన్నిఉన్నాయి, వారిని 'ఏడ్దవా' చేయడానికి కాదు. ఎక్కువ mental strain చేసే వారికి వచ్చే జబ్బు, సి. పి. రామస్వామి అయ్యరుగారు అయిదు సంవత్సరములకు ఒకసారి రెజిమెంటేషన్ తీసుకుంటూంటాడు. దానికి ఖరీదు ఎక్కువ అవుతుంది. ఆయుర్వేద కాలేజీ ఉన్న చోట దానిని కూడ పెడితే నరాల వ్యాధుల వారికి mental work చేసేవారికి ఉపయోగపడుతుంది. దానిని ఆలోచించాలని కోరుతున్నాను. Staff ను పెంచడంలో ఎందువల్ల వెనక్కు తగ్గుతున్నారో బోధపడడంలేదు ట్రాన్స్‌ఫర్లు చాలా దారుణంగా చేస్తున్నారని చెబుతున్నాను. చిన్న దానికి కూడా డాక్టర్ల సానుభూతి పొందలేకుండా ఉన్నాము. Out Patients విషయంలో సానుభూతి లేని పరిస్థితి ఉన్నది. Out patients కి టైము ఏదో ఒక గంట నిర్ణయిస్తారు. వాళ్ళు కూర్చొనడానికి చోటు ఉండదు డాక్టరు టైముకి రాడు. రాకపోతే యివ్వాళ అయిపోయింది, రేపు రమ్మంటారు. గుంటూరు, కర్నూలు, వైజాగు, కాకినాడలలో ఉండే పెద్ద పెద్ద ఆసుపత్రులకు ఆ వూరి వారు మాత్రమే రారు. దూరపు ప్రయాణాలు చేసి కష్టంతో వస్తారు. వెంటనే అడ్మిషను యివ్వకుండా ఎమర్జెన్సీ అయితేనే తీసుకుంటారు అప్పుడు ప్రమాదం అయితేనే తీసుకుంటారు. అప్పుడు ప్రమాదం అయిన వాడికి బాధలేదు ఎందుకంటే ఆటోమేటిక్‌గా తేలిపోతుంది. తీసుకుంటే లోపలికి వస్తాడు తీసుకోకపోతే పరలోకానికి వెళతాడు. అతనితో సంబంధంలేదు. చాలా బాధపడి దూరం నుంచి వచ్చిన వాడికి మంచి మందు యిస్తేనే నయంగాని In patient గా తీసుకోరు అంటే ఎట్లా? వారికి సరిగా సౌకర్యం చేయడంలేదని చెబుతున్నాను. మొత్తం మీద న్యూరోసర్జరీ చాలా హయ్యెస్టు స్టేజిలో ఉంది డయబెటిక్సు ఉన్నాయి. దాని మీద స్పెషల్ స్టడీస్ ఉన్నాయి. పెద్ద చదువు చదివిస్తున్నాం. సెంట్రల్ గవర్నమెంటు 12 మందికి మాత్రం తీసుకువస్తారు. [illegible] పోస్టు గ్రాడ్యుయేటు కోర్సు. అంత చదువు

అయిన తరువాత ఎక్కువయినా ఉద్యోగం యిస్తారా అంటే ఎక్కడా ఉద్యోగం యివ్వడం లేదు. ఈనాడు రోగ చికిత్సకు రెండే పద్ధతులున్నాయి Anti-biotics and dietics అంతేగాని కెమికల్సు యిచ్చే పద్ధతిలేదు. డయటిక్సు రెంజిచేస్తే సరిపోతుంది డయటిక్సును ఒక స్పెషలు సైన్సు క్రింద డెవలప్‌చేశారు. కోర్సు క్రింద డెవలప్ చేశారు అంత చదువు అయిన వాడికి పని యివ్వకపోతే పోస్టు గ్రాడ్యుయేట్సుచదువు నిరుపయోగం ఇప్పుడున్నఅడ్మినిస్ట్రేషను క్రిందరాష్ట్రవ్యాప్తంగా ఒక లడ్వయిజరీ కమిటీ హెల్తు మీద మెడిసన్ మీద ఒకటి ఉంటేసమన్వయం చేయుకొనే వానికి అవకాశం ఉంటుంది. కాలేజీలలో సౌకర్యం విషయం. గుంటూరు మెడికల్ కాలేజీలో సెలెక్షన్సు వచ్చేఅప్పటికల్లా అది మార్చండి ఇది మార్చండి అంటూ మూడు మాట్లు పంపించారు, తమకు కావలసిన మనుష్యుల పేర్లు రాలేదని ఆ విధముగా చేశారు. కాలేజీలు open చేసిన వెంటనే సీట్లు యివ్వకపోతే అన్యాయం. ఒలం ఉన్న వారు గవర్నమెంటు —లేజీలో సీట్ల కోసం apply చేస్తారు, ప్రయివేటు కాలెజెస్‌లో సీట్లకు అప్లయి చేస్తారు. ప్రయివేటు కాలేజీలో సీట్సు వస్తున్నాయి. మళ్ళీ యిక్కడికి వచ్చేసరికి rank తో నిమిత్తం లేకుండా అక్కడని కాని absorb చేసి యిక్కడికి తీసుకువస్తున్నారు. లోకల్ ఏరియాలో ఉన్న స్టూడెంట్లను తీసుకుని రావడానికి కష్టం అవుతోంది. అందుచేత స్టూడెంట్సు విషయంలో ఆలోచించాలి డాక్టర్లు గ్రామాలలో రెండేళ్ళు సర్వీసు చేయాలి అని పెడితే బాగుంటుందని అంటున్నారు. అది ఎంతవరకు సాధ్యం అవుతుందని అన్నారు. Post graduate అయిన తరువాత వారు మన చేతిలో ఉండరు. అందుచేత Hou e Surgeon చేయడంలో రూరల్ డిస్పెన్సరీలలో ఆరు, ఎనిమిది నెలలు పనిచేయడం part of the curriculum అంటే వారు విధిగా గ్రామాలలో పనిచేస్తారు. ఆ విధముగా పని జరుగుతుందని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీమతి శాంతాబాయి (కల్వకుర్తి).—అధ్యక్షా, మెడికల్ హెల్తు డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు మంత్రిగారితో మనవి చేయడానికి నిలబడ్డాను. అధ్యక్షా ఈనాడు మెడికల్ డిస్పెన్సరీ బిల్డింగ్సు, మెటర్నిటీ హోమ్సు మహబూబునగరు జిల్లాలో అన్ని తాలూకాలకు యిచ్చినారు. మా తాలూకాలో కూడా మూడు సంవత్సరాలనుంచి ప్లాను అడిగినారు. ప్లాను సబ్‌మిట్ చేసినాము. అన్ని విషయాలు అడిగి కూడా యీ నాడు 30,000 రూపాయలు మంజూరైనదని చెప్పినారు. డైరెక్టరుగారి దగ్గరకు వెళ్ళాను. మంత్రిగారి దగ్గరకు వెళ్ళాను. వస్తుందంటున్నారు. మంత్రి వర్యులు ప్రస్తుతం ఇక్కడలేరు. ఎక్సయిజు మంత్రిగారు ఉన్నారు. వారు వచ్చిన తరువాత వారితో గట్టిగా చెప్పాలని మనవి చేస్తున్నాను. ఈ నాడు హెల్తు బాగుంటేనే దేశం బాగుపడుతుంది. నేను దేశానికి సేవచేయగలుగుతాను. కాబట్టి ఆ విషయం నేను తప్పకుండా మంత్రివర్యులకు మనవి చేస్తున్నాను. నేను ట్రెయినులో ఆరు మాసాల క్రితం వస్తున్నప్పుడు ఎవరో ముగ్గురు నలుగురు డాక్టర్లు కలిసి కొన్నివిషయాలు మాట్లాడుతూ ఉంటే నేను చెవిపెట్టి "ఏమయ్యా ఆ విషయం ఏమిటి ? అన్నాను. అప్పుడు వారు ఏమన్నారంటే

ఆంధ్రప్రదేశ్‌లో ఈనాడు మా డాక్టర్ల మీద, ప్రొఫెసర్ల మీద చాల అన్యాయం జరుగుతోంది అన్నారు అది జరుగదు అని గట్టిగా వాదించాను. ఇప్పుడు మట్టుకు చాలా దుఃఖం అనిపించింది నేను ఈనాడు అసెంబ్లీలో లేను కదా, దైవచిత్తం ఉంటే తప్పకుండా ఈ మారు అసెంబ్లీలో మట్లాడి సాధిస్తాను అని మనవి చేసుకుంటూ ఈనాడు మంత్రివర్యులకు అన్యాయం ఏమిటో రెండు నిమిషాలు చదివి వినిపిస్తాను ఈనాడు మా దగ్గర ఆంధ్రప్రదేశ్‌లో నాన్ క్లినికల్, క్లినికల్ అని రెండు రకాల ప్రొఫెసర్లు 8మంది ఉన్నారు కాని ఈనాడు నాన్ క్లినికల్ పోస్టువారకు 250 రూపాయల అలవెన్సు దొరకదు. వారికి కూడా జీతం. 700-1200 మట్టుకు వస్తుంది ఆంధ్రప్రదేశ్‌లో అదే మదరాసులో అదే, కేరళలో అదే మైసూరులో అదే. కాని అలవెన్సు 250 వారికి యిస్తున్నారు. మైసూరు కేరళలో ఇస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మట్టుకు వారికి ఈయరు. నాన్ ప్రాక్టీసింగ్ లెక్చరర్సు డిస్పెన్సరీలు నడిపించజాలరు. వారు లెక్చరర్సు కాబట్టి పేషేంట్లు రావాలంటే కష్టం అది మట్టుకు అన్యాయం. మదరాసు వారు యిస్తున్నారు. మైసూరువారు యిస్తున్నారు. కేరళవారు యిస్తున్నారు మన ప్రభుత్వంవారు కూడా 250 రూపాయల అలవెన్సు తప్పకుండా యివ్వాలని మనవి చేస్తున్నాము సైన్సు కౌన్సిలు కాన్ఫరెన్సులో వారు పాసుచేశామని నోటు చేసుకున్నారు మంత్రిగారు తగు చర్య తీసుకోవాలి ఎక్కువ బడ్జెటు కాదనుకుంటాను. ఎందుకంటె 8 మందికి 25 లక్షల కంటె ఎక్కువకాదు. వారికి అలవెన్సు యిస్తే సేవచేయగలుగుతారు. 700 చాలవు. ఇతర రాష్ట్రాలు ఇచ్చినప్పుడు మనం కూడా యివ్వాలని మనవిచేస్తున్నాను. టి.బి. పేషేంట్లకు ఎర్రగడ్డ హాస్పిటలులో ఎన్నో రికమెండేషన్సు ఉన్నాయి. కాని అక్కడ చోటులేదు. కాబట్టి ప్రయివేటు శానిటోరియమ్సులో రికమెండేషను చేసి హాస్పిటలులో చేర్పించగలిగితే సేవచేసినట్లు అవుతుంది. మన దగ్గర అన్నం లేకపోతే ఇంకో ఇల్లు చూపించితే పుణ్యంచేసినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. ప్రయివేటు శానిటోరియములు హైదరాబాదులో 1-2 ఉన్నాయి. దాని గురించి చర్య తీసుకోవాలి. సుశీలా నాయరుగారు వచ్చినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు కమిటీనుంచి ఒక తీర్మానంచేసి యిచ్చినాము, హైదరాబాదులో లేడీస్‌కి ఒక మెడికల్ బోర్డు కావాలని, కాని అక్కడక్కడ బోర్డులు పెట్టినామని చెప్పినారు కాని ఆ బోర్డు ఎక్కడ దాచినారు కనబడదు. ఆసుపత్రులలో పేషేంట్లు యిబ్బందులు ఏమి ఉంటే ప్రాణంపోతూఉంటే పలకరించే వారు లేరు కాబట్టి వెంటనే బోర్డును వేయాలని మనవిచేస్తున్నాను. దీని గురించి మంత్రివర్యుల సమాధానంలో చెప్పవలసినదిగా కోరుతున్నాను. కల్వకుర్తిలో 30 వేలు మంజూరు ఉందని మూడు సంవత్సరాల నుంచి అంటున్నారు. మెటర్నిటీ హోం వెంటనే శాంక్షన చేయాలి. ఆయుర్వేద డిస్పెన్సరీలు మా తాలూకాలో ఒకటి రెండు ఉన్నాయి. ఈ సంవత్సరం బడ్జెటులో రెండు మూడు యివ్వాలని మనవిచేస్తున్నాను. ఎక్కువ ఖర్చుకాదు. కాబట్టి ఆయుర్వేద డిస్పెన్సరీలు ఈ తాలూకాలో యివ్వాలని మనవి చేస్తూ నాకు రెండు నిముషాలు యిచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ ముగిస్తున్నాను.

(*Sri. K. Punnaiah in the chair*)

(*Sri K. Punnaiah in the chair*)

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు — అధ్యక్షా, సభ్యులు అనేక సూచనలు చేస్తున్నారు. మంత్రిగారు వాటిని జాగ్రత్తగా పరిశీలించి అమలుపరడడానికి ప్రయత్నము చేస్తారని ఆశిస్తున్నాను. మేము ఏదో చెప్పి వెళ్ళిపోవడవం, మంత్రిగారు వాటిని అమలుపరచకపోవడమ్ము సమంజసముకాదు. అనేక ప్రాంతాల నుంచి వచ్చిన సభ్యులు అనేక సూచనలు చేశారు. కాబట్టి వాటిని శ్రద్ధతో పరిశీలించి తగు చర్య తీసుకోవాలని మనవి చేస్తున్నాను. వరంగల్ జిల్లా నరసంపేట తాలూకాలోని అనేక గ్రామాలలో Small pox ప్రబలి అనేక వందల మంది చనిపోయారు. తిమ్మంపేట, రేకంపల్లి గ్రామాలలో ఈ మధ్య 20 మంది చనిపోయారు. Vaccination ఇవ్వడము జరిగింది. Vaccination తీసుకొన్న వారందరు చనిపోతున్నారు. ఈ Small pox వల్ల National Plan అని వరంగల్లు జిల్లాకు extents చేశాము అని అన్నారు. 40 శాతం success అయినదని చెబుతున్నారు. అక్కడ success కాలేదు. Vaccination తీసుకున్నవారు చస్తున్నారనే విషయాన్ని మంత్రిగారు పరిశీలింపచేయాలి. పోయిన సంవత్సరము ఈ Small pox వల్ల ఉప్పరిపల్లి గ్రామములో అనేక మంది చనిపోయారు దానిని control చేయలేకపోయారు. అని మనవి చేస్తున్నాను. గత సంవత్సరము కలరావల్ల నరసంపేట తాలూకా హెడ్ క్వార్టర్సులో అనేకమంది చనిపోయారు. దానిని కూడ control చేయలేకపోయారు. Seasonal గా అదే control అయినట్లు కన్పిస్తున్నది. Medical facilities వల్ల control కాలేదని చెబుతున్నాను. Primary Health Centres గురించి మంత్రిగారిచ్చిన note లో వ్రాశారు అనేక ప్రాంతాలలో సెంటర్లును open చేస్తున్నామని చెప్పారు. Backward areas లోను, Tribal areas లోను కూడ 10 వేలు contribution ఇవ్వాలనే condition ని పెట్టారు. వారు 10 వేలు ఇచ్చే పరిస్థితులలో లేరు. ఇక్కడ Primary Health Centre పెట్టడానికి 4, 5 సంవత్సరాల నుంచి కనీసము place కూడ select చేయలేదు. Contribution ఇవ్వలేని Backward Tribal areas లో Medical facilities కలుగచేయరన్న మాట. అదే ప్రభుత్వ పాలసీ అనుకోవచ్చునా? ఆ ప్రాంతాలలో exempt చేయడానికి ప్రయత్నము చేయాలని మనవి చేస్తున్నాను. Head quarter Hospital లో bed strength సరిగా వుండదు. ఒకే డాక్టరు వుంటాడు. మందులు సరిగా వుండవు. తాలూకాలోని జనాభాకు ఈ హాస్పిటల్ సరిపోకపోవడమువల్ల అనేక ఇబ్బందులు జరుగుతున్నవి. ఇవన్ని అనేకసార్లు విజ్ఞప్తి చేయడము జరిగింది.

ఇక వరంగల్లులోని M. G. M. Hospital లో bed strength ఈ సంవత్సరం 50 కి పెంచబోతున్నాము అని వ్రాశారు. అదనముగా డబ్బు ఖర్చుపెట్టబోతున్నట్లు వ్రాశారు. Medical Students final year కి వచ్చారు. సరిపోయిన beds లేకపోతే Medical Students

నేర్చుకోవడము ఎట్లా వీటన్నిటిని ఆలోచించాలని మనవి చేస్తున్నాను. అక్కడ మెడికల్ కాలేజీ వుంది. దానిని స్వాధీనము చేసుకోవాలి. 6 వేల రూపాయలు contribution ఇచ్చే పద్ధతిని తీసివేయాలని తెలివైన పిల్లలకు సీట్లు ఇవ్వాలి. గత సంవత్సరము నుంచి చెబుతున్నాము. పోయిన సంవత్సరము emergency అన్నారు. కనీసము 3వ ప్రణాళిక పూర్తి అయ్యేలోగా అయినా ఈ Me ical College ని స్వాధీనము చేసుకోవాలని నా మనవి. Medical College కి building ని construct చేయడము జరుగుతున్నది. ఒక అంతస్తు అయినా పూర్తి కావడానికి డబ్బు సరిపోయేటట్లు లేదు. రెండవ అంతస్తు పూర్తి కావడము అవసరము. అందువల్ల అదనముగా fun ls అవసరము. తెలంగాణా రీజినల్ కమిటీవారు ఒక లక్ష san tion చేయడం జరిగింది. బిల్డింగు పూర్తి అయ్యేటట్లు చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ టి బి. హాస్పిటల్ వుంది. అక్కడ bed strength సరిపోవడము లేదు. అక్కడకు వచ్చినవారందరు బయట వుండిపోవలసి వస్తున్నది. Medicine ఆహారము సరిగా ఇచ్చే పరిస్థితులలో డాక్టర్లు లేకపోవడమువల్ల అనేక ఇబ్బందులు జరుగుతున్నవి. అక్కడ డాక్టర్లు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ హాస్పిటల్‌లో విద్యుచ్ఛక్తి సౌకర్యము లేకపోతే డాక్టరు 6 నెలలు స్వయముగా పైరవీ చేయవలసివచ్చినది. ఇక నర్సులు వుండానికి ఏర్పాట్లులేవు. వరంగల్లు జిల్లా హెడ్‌క్వార్టర్సులో ఇంత చిన్న హాస్పిటలు వుంటే ప్రజలు ఎట్లా కంట్రోలు చేయగలుగుతాయో ఆలోచించాలి. మంత్రిగారు ఒకసారి అక్కడకు వచ్చి T. B. Hospital ని పరిశీలిస్తే వాస్తవ పరిస్థితి తెలుస్తుంది.

ఇక Maternity Hospital వుంది అక్కడ bed stre ıgth సరిపోవడములేదు. దానిని కూడ దృష్టిలో పెట్టుకోవాలి. ఇక ఆయుర్వేద కాలేజి వుంది. 7 సంవత్సరాల కోర్సు ఈ సంవత్సరముతో పూర్తి అవుతుంది. సెంట్రల్ గవర్నమెంటు నుంచి G. C. I. M. కి ఒక స్కీము రాబోతుంది. ఆ కోర్సు క్రింద డిగ్రీని ఇవ్వబోతున్నారు. ఇప్పుడు 7 సంవత్సరాల కోర్సు సెంట్రల్ గవర్నమెంటు స్కీము ప్రకారం 4 years course. అందువల్ల ఈ 7 సంవత్సరాల కోర్సును చదివిన వారందరికి G. C. I. M degree ఇవ్వండి సెంట్రల్ గవర్నమెంటు స్కీము క్రింద ఆయుర్వేద డిగ్రీ ఇవ్వవచ్చు. దీని విషయము కూడ ఆలోచించాలని కోరుతున్నాను.

ఇక డాక్టర్ల పరిస్థితి. వారు Private Practic· చేస్తున్నారు. హాస్పిటల్‌లో admission కావాలంటే డాక్టరు ఇంటికి వచ్చి వారికి ఇవ్వవలసిన మొత్తము చెల్లించుకొంటే తప్ప admission దొరకదు. ఇది ఒక general complaint అనేక ప్రాంతాలలో జరుగుతున్నది. దానికి మంత్రిగారు ఏమి చర్య తీసుకుంటున్నారు? వున్న వారు ఏదో [illegible] ఇచ్చుకొంటారు. పేదవారి మాట

ఏమిటి? పేదవారికి admission దొరకడమే చాల కష్టము. Private practice ని ఆపుచేస్తారో? ఏమి చేస్తారో ఆలోచించాలని మనవిచేస్తూ న్నాను. Corruption విపరీతముగా పెరిగిపోయినది. Murder జరిగి ఎవరైనా చస్తే heart fail అయి చనిపోయినట్లుగా డాక్టరు సర్టిఫికెట్ ఇస్తున్నారు. అటువంటి వాటికి వ్యతిరేకముగా తీర్పులు ఇవ్వడము జరిగింది. అటువంటిడాక్టర్లుఇంకాసర్వీసులోవున్నారు. విషం పెట్టిచంపినపుడు కూడ Heart fail అయి చనిపోయాడని సర్టిఫికెట్ ఇస్తే security ఎక్కడ వుంది అని అడుగుతున్నాను. పోలీసు డిపార్టుమెంటుకుపోతే security లేదు. Health Department కి పోతే security లేదు. వీటన్నిటిని మంత్రి గారు పరిశీలించాలని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

డా. కె. నాగన్న (అచంపేట).—అధ్యక్షా, ఈ డిమాండును హృదయపూర్వకముగా బలపరుస్తున్నాను. చాల మంది సభ్యులు ఆరోగ్య విధానాలను గురించి. వైద్యము గురించి మాట్లాడారు. ప్రతి హాస్పిటల్లోను డాక్టరును post చేయడములేదు. మహబూబ్‌నగరు జిల్లాలోను అచ్చంపేట నియోజకవర్గము తాలుకలో 3 హాస్పిటల్సు వున్నవి. లింగాల, అమ్రాబాద్, అచ్చంపేటలలో వున్నవి. ఆ ప్రాంతాలు వెనుకబడిన ప్రాంతాలు 2 సంవత్సరాల నుంచి డాక్టరును post చేయలేదు. ఎవరో ఒక ముసలి డాక్టరును post చేశారు. ఈ విషయంలో మంత్రిగారికి ఏన్నోసార్లు విజ్ఞప్తి చేయడము జరిగింది. ఎంతమంది డాక్టర్లను తయారుచేసినా అన్ని హాస్పిటల్స్‌కి supply చేయలేకుండా వున్నారు. దినదినానికి రోగాలు హెచ్చు అయిపోతున్నవి. తాలూకా హెడ్‌క్వార్టరులో డాక్టర్లను post చేయకపోయి నా primary health centres లో post చేయాలని అభిప్రాయము వినవస్తున్నది. సామాన్యముగా డాక్టర్లు ప్రతి గ్రామము తిరగడము లేదు. గ్రామాలలో చికిత్స జరగడములేదు. తాలూకా హెడ్‌క్వార్టర్సులో డాక్టరును వుంచడముచాలాముఖ్యము అని మనవి చేస్తున్నాను.

అనారోగ్యంతో బాధపడేవారిని ఆరోగ్యవంతులుగా చేయటానికి ఏ వైద్యమైన సరే ఆలోపతి కాక ఆయుర్వేదం, హోమియోపతి, యునాని ప్రకృతి చికిత్స వైద్యాలు మన దేశంలో వున్నాయి. ఈ వైద్యాలకు సహాయం చేస్తామని ప్రభుత్వం చెబుతున్నది కాని అభివృద్ధిలోనికి తీసుకురావడములేదు. ప్రతి మానవునకు విద్య, వైద్యం అవసరమే ఆయుర్వేదా,యునానీ,హోమియోపతి. ప్రకృతి వైద్యులకు గ్రామాలలో ప్రోత్సహించటానికి గ్రాంటు రూపంగానూ, సబ్సిడీగాను ఇచ్చి ప్రజలను ఆరోగ్యవంతులుగా చేయాలని కోరుతున్నాను. ప్రతి సంవత్సరం ఇదే విషయం చెబుతున్న యూనానీయా, ఆయుర్వేదమా, హోమియోపతియా, ఆలోపతియా అని చర్చించటం సరైన పద్ధతి కాదు. పృధ్వీ తేజో వాయు ఆకాశ అన్నట్లు అన్ని వైద్యులు ఒకటే పేర్లను మాత్రం వేరువేరు. మానిందే మందు, పండిందే ఊరు అన్నట్లుఅనారోగ్యాన్ని బాగుచేసిందే మందు. అదే సరైన వైద్యం ఆలోపతి లో Xray వుంది. అది సిటీలలో వుంది. కాని తాలుకాలలోకూడా

లేదు. మారుమూల వున్న గ్రామాలలో వుండే ప్రజానీకానికి అది అందుబాటులో లేదు. అక్కడ చాలా మంది ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, ప్రకృతి చికిత్సలవల్ల బాగుపడుతున్నారు. అలోపతి వైద్యం అందరికీ అందటంలేదు. కనుక ఈ వైద్యాలకు ఎందుకు ప్రాముఖ్యత ఇవ్వకూడదని నా ప్రశ్న. కుష్టు వ్యాధి నివారణకు ప్రభుత్వం కేటాయించింది. కాని ఆ వ్యాధి నిర్మూలన ఎక్కడా జరిగినట్లు కన్పించదు. చాలా మంది నాటు వైద్యులు బాగుచేస్తున్నారు. అటువంటివారికి ఎందుకు ప్రోత్సాహం ఇవ్వకూడదు. ప్రజలకు ఆరోగ్యం చేకూర్చేదే సరైన వైద్యం అని ప్రభుత్వం గుర్తించాలి. ఈ వైద్యం, ఆ వైద్యం అని కాకుండా ఆరోగ్యాన్ని చేకూర్చే విధానాలనే ప్రభుత్వం చేపట్టాలని మనవి చేస్తున్నాను. ఇక్కడ ఒక ఆయుర్వేద కాలేజి నడుస్తున్నది. దాని బిల్డింగు కట్టించాలని ఎప్పటి నుండో కృషిచేస్తున్న ఇంతవరకు అమలుకాలేదు. ఇప్పుడు కేంద్రం యొక్క ఆదేశంప్రకారం 5 సంవత్సరాల కోర్సు పెట్టబోతున్నారనితెలుస్తున్నది. ఇంతవరకు నాలుగు సంవత్సరాల కోర్సుతో శుద్ధ ఆయుర్వేదం కాలేజి నడుస్తున్నది. ముఖ్యంగా ప్రజల యొక్క ఆరోగ్యాన్ని బాగుపరిచేది. ఏ వైద్యం అయినప్పటికీ దానిని ప్రోత్సహించి దానికి సహాయంచేయాలని కోరుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. గోవిందరావు.—అధ్యక్షా, మంత్రిగారు వైద్య ఆరోగ్య పద్దును ప్రవేశపెడుతూ ఇచ్చిన ఉపన్యాసం, బడ్జెటు వివరాలు చూసిన తరువాత, నాకు ముందు మాట్లాడిన సభ్యుల ఉపన్యాసాలు విన్న తరువాత తెలిసినది ఏమిటంటే ప్రతి చోటా హాస్పిటల్ వుండాలని ఎక్కువ మంది డాక్టర్లు కావాలని, హాస్పిటల్స్‌లో మందులు చాలటంలేదని, మొబయిల్ వాన్స్ కావాలని, అంబులెన్స్ యూనిట్స్ కావాలని, ప్రతివారూ అన్ని పార్టీలవారు చెప్పారు. ఈ డిమాండుపై ఖర్చుపెట్టటానికి చూపినది చాలదని, మన రిక్వైర్‌మెంట్స్‌కు ఇంకా ఎక్కువ కావాలని వారు అందరూ ముఖ్యంగా చెప్పారు. ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్స్‌లోనూ, హాస్పిటల్ లేని కొరత కన్పిస్తున్నది. డాక్టర్లు, కావాలి, ఎక్కువ వసతులు కావాలి, ఎక్కువ గ్రాంటు కావాలని కోర్కె అన్ని వైపుల నుండి వినిపిస్తున్నది. ఇది ఈ సంవత్సరమే జరుగుతున్నది కాదు. చాలా సంవత్సరాల నుండి జరుగుతున్నది ఈ రోజు ఇంకా అవసరాలు పెరుగుతున్న మాట వాస్తవం. హెల్త్ మినిస్టరు ఇచ్చిన ఉపన్యాసం చూస్తుంటే వారు మొట్టమొదటిసారి ఇచ్చిన ఉపన్యాసం మంత్రి అయిన తరువాత మొదటి సంవత్సరం ఇచ్చిన ఉపన్యాసంలో కంటె ఇప్పుడు ఇచ్చిన ఉపన్యాసంలో ఎక్కువ నిస్పృహ కన్పిస్తున్నది. మొట్టమొదట కొంత ఉత్సాహంగా చెప్పారు. కొంత జరుగుతుందనే పద్ధతిలో చెప్పారు. క్రమక్రమంగా వారు ఉపన్యాసాలు ఇస్తున్న పద్ధతి చూస్తుంటే చెప్పటానికి ఎక్కువలేదనే ధోరణిలో, మేము అనుకొన్నది రీచ్ కాలేక పోతున్నామనే నిస్పృహతో చెప్పటం జరుగుతున్నది. వారిచ్చిన ఉపన్యాసంలో రెండవ పేరాలో

The Third Five-Year Plan was a laudable one with a sizeable provision of Rs. 7.62 crores, for the improvement of our medical services. Because of the emergency the provision had to be reduced

to Rs. 5 53 crores. Therefore, we had to regretfully postpone the several schemes originally contemplated for implementation during the present Plan period.

అని వుంది. అంటే మేము అనుకొన్నవి పోయాయన్న ధోరణిలో ప్రారంభించారు. ఈనాడు ఈ డిమాండు 7,63 కోట్ల నుండి 5,32 కోట్లకు తగ్గిందంటే మంత్రిగారు చేయవలసినది ఏమిటి ? ఏదో ఎమర్జన్సీ పేరుతో తగ్గించారనవచ్చు. కాని ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన ఈ పద్దుకు మంత్రిగారు కేంద్రంతో పోట్లాడి అయినా ఆ కట్సు రెస్టోర్ చేయటానికి ప్రయత్నించాలి. మన ప్లాన్ ప్రొవిజన్‌లో కట్ చేసినప్పటికి మొత్తం 1.07 కోట్లు పెరిగిన మాట వాస్తవం. కాని వారి ఉపన్యాసంలో చేయవలసినవి చెప్పటానికి బదులు క్రిందటి సంవత్సరం చేసినవే ఎక్కువ చెప్పారు ఈ సంవత్సరం ఏమి చేస్తామనే దానికి దీనితో ఏమీ సంబంధంలేదు. వి. డి. కంట్రోల్‌కు 1961-62లో 3 క్లినిక్స్ ఓపెన్ చేశామని చెప్పారు. అయితే, ఈవేళ మనకు కావలసిన రిక్వయిర్‌మెంట్స్ రావటం ఫైల్ అవుతున్నాయి. అవి ఫెయిల్ కాకుండా మంత్రివర్గం సీరియస్‌గా ఆలోచించాలి. ఇవాళ మనం ఏ ప్రాంతానికి వెళ్ళినా కనిపించేవి ఏమిటి ? గవర్నమెంటు ఎన్నో కమిటీలు వేసిన ఈ వాటి ప్రభావం ఏమిటి? మనం చేసిన చట్టాలకు, అవలంభిస్తున్న విధానాలకు, కమిటీ రిపోర్ట్సుకు సంబంధం వున్నదా ? 46లో లక్ష్మణస్వామి మొదలియార్ రిపోర్టువచ్చింది. అది ఎంతవరకూ అమలు జరుగుతున్నది ? దాని రికమెండేషన్స్ ఎంత వరకు అమలు జరిపారు ? అవి అమలు జరుపలేని పరిస్థితిలో పడిపోయాము. ఇప్పటికి కాకపోయినా కనీసం ఇంకా పది సంవత్సరాలకైనా గ్రామంలో వుండే సామాన్యమానవుడు నేను రెండువందల రూపాయలు ఇవ్వకుండా ఇన్ పేషెంటుగా ఎడ్మిషన్ దొరుకుతుందా, నాకు సరైన మందులు దొరుకుతాయా అనే సందేహంలో వుంటున్నాడు. ఇవాళ ఎంతో డబ్బు ఖర్చు పెట్టి మందులు తెప్పించి స్టోర్స్‌లో నింపుతున్నప్పటికి అవి ఎంత మాత్రం సామాన్య మానవునికి, బీదవారికి దొరకటం లేదనేది వాస్తవమయిన విషయం.

తాలూకా హెడ్‌క్వార్టర్సు హాస్పటల్‌కు పోతే అక్కడ అసలు ఉండటానికి, ఇన్ పేషంటుగా admit కావడానికి ఏ మాత్రం కూడ ఎకామొడేషన్ సౌకర్యాలు లేనటువంటి పద్ధతులలో అందరు District Hospitals కు పోయి అక్కడ ఏ మాత్రం కూడ కావలసినటువంటి p ovisic ns లేక అనేకమైనటువంటి అగచాట్లకు గురిఅవుతున్నారు ఈవాళ మనం ఈ వైద్య విషయంలో ఎప్పైతే చాల ముఖ్యమైనటువంటిదని అనుకుంటున్నామో ఏదైతే మంత్రిగారు కూడ చాల landable terms లో చెప్పారో— The health of a nation is useful to the progress of the economic development అని అటువంటివి అన్నీ కూడ ఉపన్యాసాలతో ఆగిపోకుండా వాటిని translate చేసి action లోకి నిజమైన పద్ధతులలో బీదవాడి దగ్గరకు ఈ సౌకర్యాలు తీసుకొచ్చినప్పుడే ఇది సాధ్యమౌతుంది తప్ప లేకపోతే మాత్రం ఎవరినీ సంతృప్తిపరచటు. మనం

దానికి బదులుగా ఈవాళ మన గవర్నమెంటులో ఎక్స్‌ట్రా పెద్దలోటు జరుగుతున్న దని మనం చాల తీవ్రమైనటువంటి పొరబాటులో ఉన్నాం. దానిని supply చేసుకుని మన పద్ధతిని మన policy ని మన విధానాన్ని మార్చుకుంటే తప్ప మనకు కావలసినటువంటి అభ్యుదయాన్ని మనం చేకూర్చలేమని చెప్పేపద్ధతితో ప్రజలు feel అవుతున్నారు. ఈవాళ మాట వరుసకు primary health centres ఉన్నాయి. దానిని గురించి లక్ష్మణస్వామి మొదలియార్ కమిటీ కొన్ని సిఫార్సులు చేసింది. మరి ఈ మొదలియార్ కమిటీ చేసిన సిఫార్సులను మనం కొంతవరకు అమలుజరిపాము. Primary heal h centre లో ఈవాళ ప్రైమరీ హెల్తు సెంటర్లు నిజానికి baselevel లో ఉన్నటువంటి Hospitals ఇవి తాలూకా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్సు వీటివిషయంలో మొదలియార్ కమిటీ కొన్ని సిఫార్సులు చేసింది వీటన్నిటి గురించి నేను enumerate చేయనవసరంలేదు. కాని ఆ చేసినటువంటి సిఫార్సులను ఈ baselevel లోనె మనం improve చేయకపోతే, వాటిని అమలుజరుపకపోయే మాటైతే డిస్ట్రిక్టు హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్సు పైన ఈవాళ ఉన్నటువంటి strain ఎంత విపరీతంగా ఉన్నదో వేరేచెప్పనక్కరలేదు కదా. తరువాత Key Hospital సంగతికి వస్తాను. కాబట్టి అక్కడ strain తగ్గాలంటే తప్పనిసరిగా క్రింద ఉన్నటువంటి సామాన్యుడికి అందుబాటులో ఉన్నటువంటి తాలూకా హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్సు ప్రైమరీ హెల్తు సెంటర్సు ఈ రెండింటిని అభివృద్ధిచేయడం కోసం ప్రయత్నం చేయాలి. దానికి కావలసినటువంటి beds యివ్వాలి. దీనికి కావలసినటువంటి నిపుణులనివ్వాలి. దీనికి కావలసినటువంటి ఏపరేటస్ యివ్వాలి, దీనికి కావలసినటువంటిఆపరేషన్ థియేటర్సు యివ్వాలి. దీనికి కావలసినటువంటి x-ray portable units supply చేయాలి. అట్లా చేసినప్పుడే district head quarters Hospitals లో వున్నటువంటి strain వాటి పైన ఉన్నటువంటి rush తగ్గడానికి అవకాశం ఉంటుంది తప్ప లేకపోతే మార్గంలేదు. కాని మనం ఏమి చేస్తున్నాము. ఈ primary health centre లో కాని తాలూకా హెడ్‌క్వార్టర్సు హాస్పిటలులో కాని చాల దారుణమైనటువంటి పద్ధతులలో మనము చేస్తున్నాము తప్ప పెద్దగా మనకు తగినటువంటి పద్ధతులలో చేయలేకపోతున్నాము. మినిష్టరుగారు తమ ఉపన్యాసములో చెప్పారు Primary health centres లో అనేక చోట్ల డాక్టర్సు లేకపోతున్నారు అన్నీ చేస్తున్నామనివారు చెబుతూ ఉన్నా కొన్ని చోట్ల డాక్టర్సు ఉండే మాటైతే మందులు ఉండడంలేదు మందులు ఉంటే Doctors ఉండడంలేదు నాకు తెలుసు ఒక గ్రామంలో, ఒక పంచాయతీ సమితిలో, కశునోటి పంచాయతీ సమితిలో సుమారు 5, 6 వేల రూపాయలు మందులు తీసుకొచ్చి అక్కడ పెట్టారు. బిల్డింగు కట్టారు. మందులు అక్కడ పెట్టారు పెట్టిన తరువాత అక్కడ watchman ను వేయాలా లేదా అనే సమస్య వచ్చినది. Watchmanను వేయలేదు. Doctor గారు లేరు, watchman లేడు, మందులు మాత్రం ఉన్నాయి. అందువల్ల ఆటంకమే ఏమి లేదు కదా అని చెప్పి మొత్తం

5 వేల రూపాయల మందులు కూడ పట్టుకుని ఎవరో లాక్కుపోయినారు. అందుచేత ఈ విధంగా మొత్తంపైన primary health centres ఏవైతే మనం primary అని feel అవుతున్నామో అటువంటి prim ry he lth centres పరిస్థితి యిలా వున్నదంటే డాక్టర్లు లేరు, ఒకవేళ డాక్టర్లు వచ్చినప్పటికిన్నీ వాళ్ల సేవో కొత్త కుర్రాళ్లను పంపిస్తున్నారు. అసలు రావడానికే చాల సమస్యగా ఉన్నది వాళ్లకు కావలసినటువంటి facilities లేవనేది. లక్ష్మణస్వామి మొదలియార్ కమిటీ రిపోర్టులోను కూడ వాళ్లకు, staff కు కావలసినటువంటి, తగినటువంటి సౌకర్యాలు, qu rters అన్నీ కూడ ఇవ్వండి అన్నారు. ఒకవేళ ఇచ్చినప్పటికిని కొత్తా law graduates వేసేటప్పటికి గ్రామాలలో వున్నటువంటి ఈ రోజు బ్రహ్మాండమైనటువంటి politics అంతా ఇక్కడ ఉన్నటువంటి రాజకీయాల కన్నా కూడ అక్కడ చాల High స్థాయిలోను, ఉన్నతమైనటువంటి స్థాయిలోను ఆ గ్రామాలలో రాజకీయాలు ఉన్నాయి. ఆ గ్రామాలకు వెళ్లిన తరువాత వీళ్లు కొంత మంది తట్టుకోలేక పారిపోతున్నటువంటివాళ్లు కొంతమంది లేకపోలేదు. ఒక గ్రామంలో నాకు తెలుసును. అక్కడ పాపం ఒక డాక్టరుగారు వెడితే ఆ డాక్టరును ఆ ఊళ్లో ఉన్నటువంటి పంచాయతీ బోర్డు ప్రసిడెంటుగారువారి ఇంటి దగ్గరకు వచ్చి ప్రతిరోజు వారిని పలకరించి వారికి వారి భార్యకు బిడ్డలకుయెలా వున్నదో చూచేమాటైతే అప్పలేకపోతే ఆ ఊళ్లో ఉండానికి వీలులేదు. ఏ డాక్టరు అనేటటువంటి పరిస్థితిలో పెట్టేస్తె ఆ డాక్టర్లు కాస్తా అసలు రావడం మానేశారు. అది ఆ విధంగా మా జిల్లాలోనే అటువంటి సంఘటన జరిగింది. ఈ విధంగా ఇటువంటి సమస్యలు కూడ ఉన్నాయను కొండి. ఉన్నప్పటికిని మనము primary health centres కు మాత్రం చాల ఎక్కువ g ants ఇచ్చి దానికి కావలసి నటువంటి medical officers తీసు కొని రావడానికి ప్రయత్నం చేసి వారికి కావలసినటువంటి సౌకర్యాలు ఇచ్చి ఈ Base లో ఉన్నటువంటి Hospitals ను అభివృద్ధిచేయాలని, అప్పుడే మనం బాగుపడడం అనేది జరుగుతుంది తప్ప లేకపోతే మార్గము లేదు. ఇకతాలూకా హెడ్ క్వటర్సు హాస్పిటల్సుకు వద్దాము. ఇవి చాల ముఖ్యమైనటువంటివి. తాలూకా సెంటరు కాబట్టి దాదాపు అందరు ప్రజలకు ఒక కూడలిగా ఉండడం చాల మంది ప్రజలు రావడం చాల ఎక్కువగా చాల కాలం నుండి అలవాటు అయి వుండడం వాటన్నిటి మూలంగా తాలూకా హెడ్ కార్టర్సు హాస్పిటల్సులో ఈ రోజున చాల మంది రోగులు అక్కడకు వెళ్లడం అనేటటువంటిది జరుగుతున్నది. కాని ఏమి జరుగుతున్నది. మన లక్ష్మణస్వామి మొదలియార్ కమిటీ రిపోర్టులో వారు ఏమి చెప్పారు. కనీసం 50 beds ఇవ్వాలి అన్నారు. లేకపోతే మాత్రం తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సులో మనం ఏ మాత్రం కూడ న్యాయం చేయలేము. అదే పద్ధతిలోవారు వ్రాశారు. ఆదే విధముగా equipment ఇవ్వాలన్నారు. ముగ్గురు డాక్టర్లు కనీసం ఉండాలన్నారు. అది అసలు వారు చెప్పినది కాని రాష్ట్రంలో ఏ జిల్లాతీసుకోండి. ఏ తాలూకాతీసుకోండి; ఏ ఒక్కచోటఅయినా ఈ రకమైనటువంటిదిగా మనం ఎంత ఖర్చుపెడుతున్నాము. కోట్లు మనం ఖర్చుపెడ

తున్నాము. 10 కోట్ల రూపాయలు మనము తీసుకొచ్చి ఖర్చుపెడుతున్నాము. కాని వీరు పెట్టినటువంటి దానిలో ఈ తాలూకా హెడ్ క్వార్టర్సు Hospitals లో వీరు bed strength ఎక్కువ చేయడానికి డాక్టర్సును వేయడానికి గాని లేక ఇతరత్రా కావలసినటువంటి equipment portable x-ray units ఇవ్వడానికి కాని, ఇటువంటివి చేయడానికి ఎందుకోసం ప్రయత్నం చేయరు. ఏమి ముఖ్యమని మనం అనుకుంటున్నామో వాటినిమిత్తం చేయడంకోసం ఈ బడ్జెటులో ఎందుకు ప్రొవిజను కల్పించకూడదనే టటువంటిది ఈ వాళ్ల నేను అడుగుతున్నాను. నేను ఒక ఉదాహరణ చెప్పిదానివీరాదఇంకా ఎక్కవపోను. అనకాపల్లిలో 60 వేల జనాభా ఉన్నటువంటిపట్టణంలో మా తాలూకా Headquarters Hospital ఉన్నది.

Mr. Speaker: You take ten minutes more.

Sri K. Govinda Rao.

I am winding up the debate. I require half-an-hour.

(Pause)

కాబట్టి ఇప్పుడు అనకాపల్లిలో 60 వేల జనాభా ఉన్నటువంటి పెద్ద నగరం అక్కడ ఉన్నటువంటి తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటలు పరిస్థితి చూస్తే చాల దారుణమైన నటువంటి పరిస్థితులు ఉన్నాయి. నాకు మొన్నమొన్నటివరకు పూర్తిగా తెలియదు. Hospital Advisory Committee లో మొన్ననే నన్ను వేశారు. ఆ అదృష్టం ఆ మహాభాగ్యం నాకు పట్టింది. ఆ తరువాత వెళ్ళి ఆ హాస్పిటలులో అంతా మొత్తం చూస్తే ఎలా ఉన్నదంటే నిజంగా ఒక గొడ్ల చావిడి అని అనడం పరుషమైనటువంటి వాక్యం కాదని నేను అనుకుంటున్నాను. ఎందుచేతనంటే ఇంకా ఏదైన సుపర్లెటివ్ డిగ్రీ ఉంటే వాడవలసిన అవసరం ఉన్నది. ఈవాళ అక్కడ ఉన్నటువంటి రోగులను చూస్తే అక్కడ మంచాలు లేవు. కనీసం ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటలుకు 30 beds అయినా ఉండాలనేది ఇంతకు ముందునుంచే ఉన్నది. కాని 30 beds లేవు. 22 beds మాత్రమే ఉన్నాయి. Terrible rush ఉన్నది. అక్కడ ఉన్నటువంటి డాక్టరుగారు బయర్లకు ఎక్కకుండానే ఏదేదో వ్రాసిపారేస్తున్నారు. ఎందుచేతనంటే ఆ rush లో ఆ బాధ భరించలేక ఏదో మొత్తం పైన జరిగిపోతుంది. అక్కడ ఉన్నటువంటి beds మాత్రం 22. ఏమండీ మిగిలిన 8 ఏమైనాయంటే ఆవి ఫైల్లులో కూర్చున్నాయండి, అక్కడ నుంచి ఆ Correspondence లోనే అవుతున్నది. ఆ 8 మంచాలు ఇంతవరకు రాలేదు. ఆ 30 కూడా మేము చేరుకోలేక పోయినాము అన్నారు. ఆ 50 కాకపోయినా ఆ 30 అయినా ఏర్పాటుచేయడం కోసం అక్కడ ఎకామొడేషన్ సరిగా లేదు అని చెప్పారు. దానికి ఈ రోజున ఉన్నటువంటి building పైన 20 stray వేసే మాట్లైతే అది పెద్దగా land తీసుకొనక్కర లేకుండా చేయవచ్చునని అక్కడి డాక్టరుగారు పాపం చెప్పారు. ఈ విధంగా అక్కడచ్చూచేటట్లయితే అక్కడ పేషెంట్సుకు

ఎవరికి కూడ భోజనం పెట్టడంలేదు. ఎందుచేతనని మేము అడిగాము. భోజనం పెట్టకపోవడం ఏమిటి అంటే ఏదో మేము కాఫి ఇస్తున్నాము. లేకపోతే ఇడ్లీ ఇస్తున్నాము అని ఆయన చెప్పారు. మరి రోగుల కేదో కొంత ప్రావిజన్ ఉన్నది కదా మరి మీరు భోజనం ఎందుకు పెట్టడంలేదు. అంటే ఈ రేట్ కు కాని ఏ Contractor గాని రామన్నప్పటికి కూడ రాడు. ఇక్కడ మాకు ఉన్నటువంటి కొస్త permision లోను ఈ రేట్లు గవర్నమెంటు fix చేసినటువంటివి. ఏనాడో నేను పుట్టక ముందు ఏర్పాటు చేసినటువంటివి ఆ రేట్సునే ఈవాళ ఇస్తామంటే ఎవరు భోజనం పెడతారంటి ఏకంట్రాక్టరు రావడంలేదు అని ఆయన చెప్పారు. కాబట్టి భోజనం అక్కరలేదు. అదే విధంగా కనీసం tap water అయినా మాకు ఇవ్వండి అంటే, లేదు అక్కడే మునిసిపాలిటీతో తగాదా వుంది అక్కడ నుయ్యి వుంది. అందులో తీసుకుంటారు. ఆ నుయ్యిలగా నీరు చండాలంగా వుంటుంది. అయినప్పటికిని, ఆనుయ్యి నుండే తీసుకువచ్చి త్రాగడం జరుగుతుంది. అదే విధంగా అక్కడ వున్నటువంటి staff ఇద్దరు Midwives ఒక చోట ఈ ఇద్దరి Midwives లోను ఒకరు Retired అయిపోయినారు మళ్ళీ ఆ స్థానములో ఇంకొకరిని వేయలేదు. అక్కడ బోలెడన్ని Maternity cases వస్తున్నాయి. ఒక Lady doctor అక్కడ పరిస్థితి ఎట్లా వున్నదంటే అక్కడ ప్రసవించేవారు పగలే ప్రసవించాలి తప్ప, రాత్రిళ్ళు ప్రసవించడానికి వీలులేదేమో అనేటటువంటి పరిస్థితి వున్నది. ఎందుకంటె ఆ Midwife అక్కడ పగలు మాత్రమే వుంటుంది, వుంటుంది, రాత్రి వుండదు అటువంటి దారుణమైన పరిస్థితులలో Taluk he.d quarters hospitals ఉండేటట్లయితే ఎప్పటికి మనము దీనిని బాగుపరుస్తామో అర్థం కావడంలేదు ఇది కేవలం అనకాపల్లి గురించి చెప్పడంకాదు. మిగిలినటువంటి ప్రాంతాలగా కూడ ఇంతకంటె అన్యాయమైన పరిస్థితులలో ఉన్నాయి. అనేక చోట్ల అసలు డాక్టర్లు లేరు, Nurses లేరు Midwives లేరు అని గోలపెడుతున్నారు. ఒక ప్రక్క ఈ Base leval లో ఉన్నటువంటి Hospitals ను Improve చేయాలని అనుకొంటున్నాము. ఇంకొక ప్రక్క midwifes దొరకడం లేదు. Nurses దొరకడంలేదు. doctors దొరకడంలేదని అంటున్నారు. నేను ఒక చోట విన్నాను. ఇప్పుడు auxiliar, nurses, Midwives అని చెప్పి ఒక course పెట్టారు. అక్కడ కొంత training ఇస్తున్నారు. ఆ training అయిన తరువాత, వాళ్ళు Stipendiary candidates గా వీళ్ళ bond తీసుకుంటారు. మీరు ఇంత కొలది పని చేయాలని, లేకపోతే మీ దగ్గరనుంచి డబ్బు recover చేస్తాము. మీకు పెట్టినటువంటి డబ్బు అంతా కాని ఒక పేళ్ళ మీ దగ్గర లేకపోతే, మీ భర్తదగ్గర recover చేస్తామని ఆ bond లో వున్నది. అంతవరకు బాగానే వున్నది. కాని వారు pass అయిన తరువాత ఉద్యోగము మాత్రము లేదు. దానికి ఏ bond లేదు. ఒకవైపునుండి ప్రతిచోట under staffed అయినాయి. ఈ Hospitals అని గొడవలేదంటూ వుంటే ఈ లోటులు Midwives nurses

ఇట్లాంటి menial staff చాలా అవసరం వున్నదని feel అవుతూ వున్న సందర్భంలో ఇంకొక ప్రక్కన వాళ్ళు నాలుగు ఏళ్ళనుంచి పనులు లేకుండా వుంటున్న టువంటి ఘటనలు వుంటున్నప్పుడు మనము ఊరికే persson చేయడం కాకుండా, under staff Hospitals లో ఇట్లాంటి వారినందరినీ అవసరమైనచోట యివ్వాలని నేను కోరుతున్నాను. ఇంక ఈ District Headquarters hospitals కు వస్తాము. ముఖ్యంగా విశాఖ పట్టణంలో ఉన్న Hospital composite state లో మద్రాసు తర్వాత, వారదే చాల పెద్దది బ్రహ్మాండమైన Hospital అని అను కొనే వాళ్ళము. బహుశ ఇప్పుడు మన రాష్ట్రంలో Osmania తరువాత, అదే పెద్దది అని అనుకుంటాను. ఈ వేళ ఖర్చు పెట్టడం కూడ తక్కువ ఏమి ఖర్చుపెట్టడం లేదు సుమారు 41 లక్షల 22వేలు మనము ఏటా ఖర్చు పెడుతున్నాము అసలు ఈ డబ్బు ఎంతవరకు అక్కడ ప్రజలయొక్క సమస్యలను, రోగులయొక్క బాధలను నివారించ డానికి ఉపయోగ పడుతున్నది అనేది మాత్రం చూడవలసి యున్నది నేను ఇందాక చెప్పినట్లుగా ఈ Head Quarters Hospitals లో తగినటువంటి provision లేక, వారు అక్కడ బాధపడుతున్న మాట నిజము ఈవేళ అక్కడ 950 bed strenth ఉంటే అక్కడ ఈ రోజున Admission అయిన Inpatients సంఖ్య 1,200 నుంచి 1,300 వరకు ఉంటున్నది మరి వీరిని ఏలాగు వుంచుతున్నారంటే వరండాలలో పడేస్తున్నారు P. దగ్గరనుంచి మొత్తము blocks లో నడుస్తూ వుంటే ఇసుకపోసే నేరాల నటువంటి సంఖ్యలో ఈ మనుష్యులు గుమికూడి పోయి. కొన్ని వందలు, వేలు అక్కడికి వచ్చి పడిపోతున్నారు. కేవలం విశాఖ పట్టణం వారే కాదు అక్కడికి రావడము. అక్కడ కొన్ని Instruments special equipment ఉండడంవల్ల ఇతర జిల్లాల నుంచి కూడ, దాదాపు గుంటూరు East Godavari, West Godavari Krishna మొదలైన జిల్లాల నుంచి చాలా మంది అక్కడికి వస్తు ఉంటారు. అటువంటప్పుడు అక్కడ చాల under staff గా ఉన్నది. అక్కడ ఈ రోజు ఉన్న requirements కు తగినటువంటి పద్ధతులలో అక్కడ వున్నటు వంటి staff ఏలా పనిచేస్తుంది ? ఏ విధంగా పనిచేస్తుందని చూస్తే, rules ప్రకారం, 8 beds కు ఒక nursuing Orderly ఉండాలని, 12 beds కు ఒక తోటి ఉండాలని,15 beds కు ఒక nurse ఉండాలని ఉన్నది, కాని ఈవేళ అక్కడ 8 beds కు బదులుగా 60 beds కు ఒక nursuing orderly కు 12 beds కు బదులుగా 60 beds కు ఒక తోటి, 15 beds కు బదులుగా 30 beds కు ఒక nurse చూడవలసి వస్తున్నది. ఈ విధంగా under staff తో అక్కడ పని జరిపిస్తున్నారు. రోజురోజుకూ Population పెరుగుతూ ఉంటే patients సంఖ్య విపరీతంగా పెరిగిపోతూ ఉంటే, మనము ఆ పాతపద్ధతులలోనే కూర్చుని వ్యవహారం చేస్తున్నాము పోనీ ఆపాత rules ప్రకారం అయినావీరి strength పెంచకపోతే, attendance efficieney ఎంతగానో తగ్గిపోతాయి. వాళ్ళకు కావల సినంత Care తీసుకొనే వారు ఉండరు. వాళ్ళ దిక్కు చూసేవారు ఉండరు ఒకప్రక్క

workers కు work load పెరిగిపోయింది. సుమారు 10 గంటల నుంచి 12 గంటల వరకు పనిచేస్తున్న పట్టణాలు నాకు తెలుసు. అయితే పూర్తిగా పనిచేస్తున్నారా, అక్కడ slackness ఉన్నదా. ఒక నిమిషము కూర్చున్నాడా లేదా అనే విధంగా మనం చూడడం కాదు. ఖచ్చితంగా hospital లో 10 నుంచి 12 గంటలవరకు అక్కడ spend చేస్తున్నారు అనేటటువంటిది చాలా ముఖ్యమైన విషయం. ఇక X-Ray Plant విషయంలో సరియైన Co-ordination ఉన్నట్లులేదు. X-Ray pl nt ఉన్న చోట technic ans ఉండడంలేదు. technicians ఉన్న చోట X-Ray plant ఉండడంలేదు. ఈ రెండు ఉన్నట్లయితే, ఏదో ఒక Part లోటువస్తుంది. మొత్తం మీద పని జరుగడంలేదు. ఈవేళ విశాఖపట్టణంలో 4 units ఉన్నాయి..అవి చాలా old units ఆ 4 గింటల్లో రెండు పనిచేస్తున్నాయి. 2 పనిచేయడంలేదు. ఆ పని స్తున్న రెంటిలో కూడా కొద్దిగా ఫోటోలు తీస్తేనే అది వేడి ఎక్కిపోయింది. ఇక తీయడానికి వీలు లేదంటారు. అది నిజమో కాదో నేను చెప్పలేను మరి లంచం కోసం ఆ విధంగా చెప్పుతున్నారో ఏమో తెలియదు. మొత్తం మీద మాత్రం చాలా X-Ray Plants ఉన్నటువంటివి కూడా సరి అయిన పద్ధతిలో పనిచేయడంలేదు. అయితే ఒక కొత్త Plant తెప్పించారు. అది కొన్ని సంవత్సరాలు పోయి విశాఖపట్టణం Port లో కాలిపోయింది. అది 1960లో అనుకొంటాను. ఎందుకోసం దానిని తీసుకో లేదని అడిగితే, అక్కడ వచ్చినటువంటి సమాధానం ఏమిటంటె, అది unclaimed property గా విశాఖపట్టణం Harbourలో పడిపోయిందని చెప్పారు. చాలా కాలం జరిగిన తరువాత వేలకొలది డెమరేజ్ క్రింద చెల్లించుకొని అది తీసుకోవడం జరిగింది. అదే విధంగాఅక్కడ borewells నీటి supply కోసం వేశారు. కాని అక్కడ సరి అయిన technicians పుట్టకపోవడంవలన, ఆ పెట్టిన Pumps ఎప్పటికప్పుడు చెడిపోతూ కొన్ని వేలు నష్టపడిపోవడం, ఆవిధంగా సుమారు 40 వేలవరకు wastage జరిగింది. ఆ borewells మాత్రం ఇప్పుడు పనిచేయడంలేదు. దానివల్ల ఇక్కడ జరుగుతున్నది ఏమిటంటె, మునిసిపాలిటీ నుంచి ఒక లక్ష, 1½ లక్షల రూపాయలు పెట్టి నీళ్లు కొనుకొంటున్నారు. విశాఖపట్టణం hospital లో ఇటువంటి దుస్థితిలో ఉన్నది ఆ Hospital. 40 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నటువంటి ఈ Hospital లో అవసరమైన నీటి సరఫరా చేసుకోక పోయినట్లయితే ఏమి ఉపయోగమని అడుగుతున్నాను. కనుక నీటి కొరకు లక్ష, లక్షన్నర దండుగ పెట్టకుండ, ఆ bore wells కు కావలసినటువంటి Technicians ను తెప్పించి, వాటివి బాగుచేసి సరి అయిన పద్ధతులలో వాటివి ఉపయోగించుకోనేటట్లు చూడాలని కోరుతున్నాను. అదే విధంగా Regional laboratories అని పెట్టారు. వరంగల్‌లో ఒకటి, గుంటూరులో ఒకటి, వైజాగ్‌లో ఒకటి, కర్నూలులో ఒకటి, నాలుగు ఉన్నాయి. విశాఖపట్టణంలో నాకు తెలిసినంతవరకు ఇది చాలా ఉపయోగమైనటువంటిది. Water Sampling చేయడానికి. Rural wa'er Schemes క్రింద, కొత్తగా పెట్టినటువంటి Protected water supp'y schemes క్రింద water sampling

తీయాలి. కొన్ని Periods ఉంటాయి. ఆ periods లో వీటన్నింటికి Sampling తీసి సరి అయిన పద్ధతులలో ఉన్నాయా లేదా పరీక్ష చేయడానికి ఈ Regional laboratories చాలా ఉపయోగపడతాయి. అదే విధంగా Blood గాని, Sputum గాని Motion గాని వీటన్నింటిని Primary Health Centres నుంచి Taluk Head quarters Hospitals వరకు వీటి Speimens లేక Samples తీసుకొని దాని diagnosis కు, ఈ laboratories ఎంతో వుపయోగ పడతాయి. దానికి చాలవరకు 3½ లక్షలు రూపాయలు ఖర్చు పెడదామన్నాము. కాని విశాఖపట్నంలో Regional laboratories లో ఉన్న పరిస్థితి చూస్తే అక్కడ ఒక B.Sc. చదువుతున్న Student కు దీనిని అప్పజెప్పారు. ఇది న్యాయమైనదేనా? ఎంతో ప్రముఖంగా డబ్బు ఖర్చుపెట్టి ఇంత ఉపయుక్తం అయినటువంటి Regional laboratories కు కేవలం ఒక Student కు జెప్పితే, అతడేమో తన M.Sc. పరీక్షకు చదువు కొంటూ అక్కడ కూర్చుంటాడు. అసలు Sampling పని అక్కడ ఉండే ward boys గాని ఇంకొకరుగాని చేస్తూ ఉంటారు తప్ప ఆతడు మాత్రం attend కాలేకపోతున్నాడు. అందుకని అంత ఖర్చుపెట్టినటువంటి దానికి ఒక Senior Medical officer ను ఎందుకు వేయ కూడదని నేను అడుగుతున్నాను. ఇంకొకటి నాకు చెప్పడానికి బాధగా వున్నది గాని చెప్పక తప్పదు. కేవలం విశాఖపట్నం హాస్పిటల్ కు సంబంధించియే కాదు, అన్నిచోట్ల ఉన్నది. నాకు తెలిసినంతవరకు విశాఖపట్నం హాస్పిటల్ లో ఉన్నది పేటిస్తైతే ప్రాణంపోసే వైద్యాలయం అని అను కుంటున్నామో, అటువంటి పవిత్ర ఆలయాలలో కరప్షన్ విపరీతంగా సాగిపోతోంది. అది అందరికీ తెలుసు రెగ్యులర్ గా కొంతవుంది బ్రోకర్సు కూర్చొని ఇదే పనిగా పెట్టుకొని అక్కడ Patients que లో నిలుచున్నప్పుడుగాని, reception clerk వద్ద చీటీలు వ్రాయించుకునేటప్పుడుగాని, లేక రైల్వే స్టేషన్లలో కూర్చొన్నవారిని గాని పట్టుకొని వారిని inpatients గా చేరుస్తామని రూ. 50, 100, 200, పుచ్చు కొంటున్నారు. కృష్ణా గోదావరి జిల్లాల నుంచి వచ్చేవారిని డబ్బు ఖరీదు చేయకుండ ఖర్చుపెట్టే వారిని చూచి రూ. 100, 200 లు ఇస్తే inpatients చేర్చు స్తామని తీసుకొంటున్నారు. ఇది వారికి నిత్యకృత్యం అయిపోయింది; నిరాఘాటంగా, భయం భీతి లేకుండ నిత్యం జరుగుతున్న కార్యక్రమం. ఈ పరిస్థితులుంటే, ఊరుకొన వలసినదేనా? Anti corruption special Branch వారంతా ఉంటారు. కాని ఆ విధంగా జరిగిపోతోంది. ప్రతి 15 రోజులకు విశాఖపట్నం హాస్పిటల్ కు స్టాంపువేసి ఇచ్చిన మందులు బయటకు పోతున్నాయి. 1000 1500, 2000 లు స్టాంపులు వేసినవి, సీలువేసిన వాటితో సహా వెళ్ళిపోతున్నవి. ఇది కొబ్బరి చెట్టుకు మడిబట్ట కట్టిన కథలా ఉన్నది. ఇది సీరియస్ గా ఆలోచించాలి. ఇది ఏ ఒక్కరిమీద ప్రత్యేకంగా చెప్పాలని నా ఉద్దేశం కాదు. ఇది Publ c Accounts committee పరిశీలించాలి. Drug stores లో ఎన్నిమందులున్నవి, ఎంతెంత ఖర్చు అవుతోంది ఎవరెవరికి ఖర్చవుతున్నవి, ఏరోజున డాక్టరు చీటీ వ్రాస్తున్నాడు—ఈ వివరాలన్నీ

పరిశీలించి, ఈ అవినీతిని అరికట్టడానికి తీవ్రంగా చర్యలు తీసుకోవాలి. మేమున్నూ లంచం పట్టుకొంటామంటే సహాయం చేయడానికి సిద్ధమే. కాని complaint చేసి మేమే ఇరుకున పడే స్థితిలో పెట్టితే మేము ఏమీ చేయలేము. public Accounts committee ఆ హాస్పిటల్సుకు వెళ్ళి అక్కడ పరిస్థితులు చూచి జరుగు తున్న లోపాలను తొలగించడానికి చర్యలు తీసుకోవాలి. X' ray photos తీయాలంటే వారికి ఇష్టం వుంటే లిస్టులో వేస్తారు. T.B. hospitals లో సీటు దొరకాలంటే priority lists ఉంటాయి. కాని X'ray photo తీసిన తరువాత ఒక బైలెటరల్ కేసు- రెండులంగ్సు చెడిపోయినవని ఎక్సురేతో గీటు పెట్టితే మళ్ళీ అక్కడ అడ్మిషన్ దొరికే సమస్యలేదు. అనేకరకాల scope ఉన్నది; ప్రజలు బాధపడుతున్నారు. In-patient గా అడ్మిషన్ దొరకడం అనేది చాల కష్టముగా వున్నదని ప్రభుత్వదృష్టికి తీసుకు వస్తున్నాను. అందరు డాక్టర్సు అలా ఉన్నారని కాదు. Honest people సమర్థవంతులైన డాక్టర్సు ఉన్నారు. వారి సమస్యలు కూడ ప్రభుత్వం ఆలోచించాలి. ఇంకా ప్రొఫెసర్సు ఉన్నారు. ఒక సభ్యురాలు చెప్పింది మద్రాసులో వున్న ప్రొఫెసర్సుకు, non-c'inical teaching allowan e అని ఇస్తున్నారు. ఆ విధంగా మనవద్ద కూడ ఎందుకు ఇవ్వకూడదు? అదేవిధంగా risk allowance అనేది T. B. Hospitals లో Infectious diseases hospitals ఉండే Staff కు doctors కు ఇవ్వాలి. ఇంకొకటి T. B D. training special training అని వున్నది. అది special training అంటున్నారు. అది pass అయిన వారందరూ T.B. Hospitals లో తప్ప మామూలు హాస్పిటల్సులో ఉండటానికి వీలు లేదు. వారి జీవితం అంతా అందులో వుండాలంటే తప్పకుండా risk allowance ఇవ్వాలి. G. C. I M. degreeholders ఉన్నారు. వారికి పూర్వం రు. 75 లు స్టయిఫండు ఇచ్చేవారు. అదీ ఇప్పుడు ఒక G. O. pass చేసి తీసేశార, చాల అన్యాయం. ఇటువంటివి జరుగకుండా హాస్పిటల్సు డాక్టర్సు సమస్యలు సదుదృష్టితో ఆలోచించాలి. మెడికల్ ఎంప్లాయిస్‌కు ఒక అసోసియేట్ వున్నది. చాలకాలం నుంచి పనిచేస్తున్నవారు వున్నారు. న్యాయమైన పద్ధతిలో వారియొక్క genuine grievances settle చేయాలని అడుగుతున్నారు. వారి యూనియన్ Powerpul గా ఉన్నప్పుడు క్రింది Special Officer—Consultation and implementation recommend చేసినప్పుడు గవర్నమెంటు తరఫున D.M.S. మొత్తం recognise చేసి వారితో కూర్చొని సమస్యలు పరిష్కరించడానికి ఎందుకు వెనకాడాలో తెలియదు. వారిని recognise చేయండి వారి పనిలో slackness ఉంటే funish చేయండి వారు సరియైన పద్ధతిలో పని చేయకపోతే, లంచం తీసుకుంటూంటే, అటువంటి వారిని punish చేయండి. కాని వారి న్యాయమైన, genuine కోర్కెలను తీర్చుటకు ఆలోచించాలి. pay scales revision జరిగినప్పుడ గ్ని యునామలీస్ జరిగినవి leftover Ca'egories అని వున్నవి

వారికి 1-11-1961 నుంచి revised scales ఇస్తూ ఉంటూ వారి నామినిక్లేచర్‌లో పొరపాటు వున్నందున 'left over' అన్నారు. Health Inspectors కు నామినిక్లేచర్‌లో sample taters అని పేరు పెట్టారు. దానివల్ల, Health Inspector కాకుండా బట్టి 'left over case' అన్నారు. వారికి 1-11-1958 నుంచి ఇవ్వడానికి బదులు 1-11-1961 నుంచి ఇచ్చారు. ఇది అన్యాయం. ఇటువంటి Disparities లేకుండ 1-11-1958 నుంచి revised scales ఇవ్వాలి. ఇంకా Assistant draftsmen, gasmechanics ఉన్నారు Contingencie ఉన్నారు వీరిని regularise చేయాలని కోరుతున్నాను. చాల కాలంనుంచి పని చేస్తున్నారు. హాస్పిటల్ పుట్టినప్పటినుంచి పని చేస్తున్న వారున్నారు. ఇంకా Contengercy లనడంలో ఉన్నారు. వారిని అంగీకరించి 53 లో ఒక G.O. అమలు జరిపారు. కాని ఆంధ్ర మెడికల్ కు సంబంధించి regularise చేయలేదు. అది చాలా అన్యాయం. ఇటువంటి Victimisation వున్నది. అనవసరంగా చీటికిమాటికి చిన్నచిన్న కారణాలు చెప్పి false charges పెట్టి Punishment ఇవ్వడం లాంటివి న్యాయం కాదు. strike notice ఇచ్చారు. వారి సమస్యలు ఎన్నిసార్లు చెప్పుకున్నారు, hunger strikes చేశారు. మా వద్దకు వచ్చిన నప్పుడు చెప్పాము. Hospitals లో Strike చేయడం Criminal అని, ఆందోళన చేయవచ్చునని hunger strike చేయవద్దని సలహా చెప్పాము. తరువాత చిన్న పొరపాట్లకు కూడ కేపిటల్ పనిష్‌మెంటు ఇస్తున్నారు. ఏదైనా చిన్న పొరపాటు జరిగితే చిన్న పనిష్‌మెంటు ఇవ్వాలి గాని కేపిటల్ పనిష్‌మెంటు ఇవ్వటం సరైంది కాదు. తల్లి చనిపోయింది, వెళ్లాలని సెలవు చీటీఇచ్చి వెళ్లినట్లయితే, సెలవు గ్రాంటు చేయక సెలవు గ్రాంట్ కాకుండా నీవు వెళ్ళిపోయినావు. కాబట్టి నిన్ను డిస్‌మిస్ చేస్తాము అని అంటే—అది అన్ హ్యూమన్. మనం కొంచెం హ్యూమన్ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి. మన ఎంప్లాయీస్‌ను ఎంకరేజ్ చేయాలి. వారికి కావలసిన ఉత్సాహాన్ని ఇవ్వాలి. వారికి ఉన్న సమస్యలు తీర్చాలి. ఆ విధంగా మనం ఎక్కువ పని చేయించుకోవడం కొరకు ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను. మనకున్నటువంటి ఆయుర్వేదం యునానీ, అలోపతివీటి యొక్క సైన్సు అంతా ఒకటే. వీటికి కావలసిన రిసర్చిచేసి, ఇంటిగ్రేట్ చేసి ఒకే సైన్సుగా మనం డెవలప్ చేయవలసి ఉంది. దేని సైన్సు దానికి డెవలప్‌చేసి, ఎవరి గ్రేడ్ వారివి, ఎవరి బ్రతుకులు వారివి అనే పద్ధతిలో ఇది ఎంత కాలం సాగాలో నాకు మాత్రం అర్థం కావటంలేదు. గణపూర్ వేంకోజుగారని అనుభవం గల డాక్టరు ఒకరు ఉన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో కొన్ని స్పెసిఫిక్స్ హోమియోపతి నుండి తీస్తారు. కొన్నింటిని ఆయుర్వేదం నుండి తీస్తారు. కొన్నింటిని అలోపతి నుండి తీసుకున్నారు. వాటన్నింటిని వారు చాలా ఉపయోగిస్తున్నారు. చాలా అనుభవం వారు గడించారు. ఆ విధమైన పద్ధతిలో దేనిలో ఏమున్నదనేది సరైన రిసర్చిచేసి ఇంటిగ్రేట్ చేసి పైన పద్ధతిలో మన సైన్సు అంతటినీ ఇంటిగ్రేటెడ్ సైన్సుగా డెవలప్ చేయడం మంచిదని

నేను మనవి చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందులకు మీకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పై. శివరామప్రసాద్ —అధ్యక్షా, వైద్య, ఆరోగ్యశాఖ పద్దులపై 16 మంది గౌరవ సభ్యులు చేసిన నిర్మాణాత్మక సూచనలకు, అనేక ముఖ్యమైన విషయములు ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినందులకు నా కృతజ్ఞతను తెలియజేస్తున్నాను. చాలా ఆసుపత్రులలో సరైన మందులు లేవని, డాక్టర్లు లేరని, మన జనాభా పెరుగుదలకు అనుగుణంగా వైద్య సౌకర్యాలు పెరుగుట లేదని చెప్పారు. ఇందులో కొంత సత్యము లేక పోలేదు. అయితే యీ సందర్భములో మన ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని ముఖ్యముగా దేశములోని అత్యవసర పరిస్థితి ప్రకటించిన తరువాత మన ప్రణాళికలలో అనేక పథకాల క్రింద కేటాయింపులు పరిమితం చేయబడడం అయినప్పటికీన్నీ, ఈ సంవత్సరము వైద్య శాఖ క్రింద 1.07 లక్షలు హెచ్చుచేయబడడం సభ్యులు మరోసారి జ్ఞప్తికి తెచ్చుకుంటారని ఆశిస్తున్నాను. ప్రతి ఆసుపత్రికి ముఖ్యంగా డాక్టర్లను వేయాలనే ప్రభుత్వ ఉద్దేశ్యము. అందువల్లనే పి.హెచ్.సి.లలో డాక్టర్ల కొరత వుంచకూడదని, ఏ ఆసుపత్రిలో నైనా యిద్దరికంటె ఎక్కువ మంది డాక్టర్లు వుంటే, వారిని పి.హెచ్.సి. లకు వేసి తీరాలని డి.ఎమ్.ఎస్ కు సూచనలు వేయబడినవి. అంతే కాక ప్రతి డాక్టరు విధిగా రెండు సంవత్సరములైన పి.హెచ్ సి.లలో పని చేయాలని నిబంధన కూడ విధించబడినది. అయినప్పటికి దురదృష్టవశాత్తు మన రాష్ట్రములో 1857 డాక్టర్ల పోస్టులు శాంక్షను అయి వుండగా అందులో 182 ఖాళీలు భర్తీ చేయలేక పోయినాము. డాక్టర్ల కొరతను త్వరలో తీర్చవలెననే వుద్దేశ్యముతోనే, ఏ రాష్ట్రములోను లేనన్ని మెడికల్ కాలేజెస్ మన రాష్ట్రములో స్థాపించుకున్నాము. అడ్మిషను సంఖ్య కూడా యీ సంవత్సరము 850 నుండి 1040 వరకు పెంచాము. అందువలన రెండు మూడు సంవత్సరములలో డాక్టర్ల కొరత తీరగలదని ప్రభుత్వము ఆశించుచున్నది. డాక్టర్లు వుండి కూడ వారిని నియమించడం లేదని సభ్యులు భావించరను కొంటాను.

ఈ సంవత్సరము లైఫ్ సేవింగ్ డ్రగ్స్ కొనడానికి 15 లక్షలు ఎక్కువగా మంజూరు చేసినాము రాష్ట్రములో యీ మందులను త్వరగా అందించడానికి కేంద్ర ప్రభుత్వమే 1962లో హైదరాబాదులో ఒక మెడికల్ స్టోర్సును కూడ ప్రారంభించినది. అది క్రమేణ అభివృద్ధిలోకి వస్తున్నది. పి హెచ్.సి.లు కూడ యింకా ఎక్కువ మందులు కొనడానికి వీలుగా ప్రతి సంవత్సరము యిచ్చే రూ. 20,000లకు బదులుగా రూ. 24,000 లకు, జీపులున్న పి.హెచ్.సి.లకు రూ. 27,000లకు పెంచడము జరిగింది. అవసర పరిస్థితులలో కొన్ని పరిమితులకు లోబడి, అవసరమైన మందులు కొనడానికి జిల్లా ఆసుపత్రులు సూపరింటెండెంట్లకు అవకాశము కల్పించబడినది.

రాష్ట్రములో జనాభా పెరుగుదలను గురించి, కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అధికతరం చేయవలసిన అవసరాన్ని గురించి చాలా మంది సభ్యులు నొక్కిచెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటూనే యున్నదని మనవిచేయు

చున్నాను. 1961 సం. జనాభా లెక్కలను చూస్తే చాలా రాష్ట్రములలో పెరుగుదల 2–1 పర్సెంట్ కు పైగా వుండగా మన రాష్ట్రములో 1–5 పర్సెంట్ కు మించలేదని సభ్యులుగుర్తించవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాను. ఇది మన రాష్ట్రములోని కుటుంబ నియంత్రణకు కార్యక్రమ నిర్వహణకు ఒక నిదర్శనమంటే పొరబాటు కాదనుకుంటాను. కొంతమంది సభ్యులువేసెక్టమీఆపరేషనుచేసుకునేవారికి కొంత ధనము బహుమానరూపము లో ఇస్తే యీ కార్యక్రమము జయప్రదమగునని సూచించారు ఈ విధానము మంచిదని నేను భావించుటలేదు. కేంద్ర ప్రభుత్వం కూడా యీ సిద్ధాంతమును అంగీకరించలేదు ఏమైనా, యీ వేసెక్టమీ చేయించుకునేవారికి ఉచిత వైద్య సౌకర్యములను ప్రభుత్వము కల్పించుచున్నది. గౌరవనీయులైన సభ్యుల, ప్రజాసేవకుల సహకారం ఎంత ఎక్కువగా లభిస్తే యీ కార్యక్రమము అంత హెచ్చుగా జయప్రదం కాగలదని నా విశ్వాసము.

కొంత మంది గౌరవ సభ్యులు జిల్లా తాలూకా ఆసుపత్రుల అభివృద్ధికి ప్రభుత్వము చర్యలు తీసుకొనుటలేదని, ప్రతి జిల్లా ఆసుపత్రిలోనైనా ఎక్స్–రే ప్లాంట్స్ గాని, టి.బి. వార్డ్సుగాని లేవని మొబైల్ మెడికల్ యూనిట్స్ లేవని, వరంగల్, గుంటూరు జనరల్ ఆస్పత్రుల అభివృద్ధి చేయాలని, విజయవాడలో ఒక పెద్ద ఆసుపత్రి నిర్మాణము చేయాలని, యింకా తమతమ ప్రాంతాలలో వైద్య అవసరాలను గురించి తమ కోత తీర్మానముల ద్వారా ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

ప్రతి జిల్లా ఆసుపత్రిలోను పడకల సంఖ్యను కనీసం 250 వరకు పెంచాలని, తాలూకా అసుపత్రులలో పడకల సంఖ్యను 30వరకు పెంచాలని ప్రభుత్వ ఆశయము. ఈ ఉద్దేశ్యము తోనే రెండు, మూడవ ప్రణాళికలలో జిల్లా ఆసుపత్రుల అభివృద్ధికి రూ. 133–74 లక్షలరూపాయలు తాలూకా ఆసుపత్రుల అభివృద్ధికి 87–17 లక్షల రూపాయలు కేటాయింపబడినవి. ఇప్పటికేచాలా జిల్లా ఆసుపత్రులలో ఎక్స్‌రేప్లాంట్స్, టి బి. వార్డులు ఉన్నవి. లేని చోట్ల కూడ త్వరలో స్థాపించడానికి తప్పక చర్యలు తీసుకోబడునని మనవి చేయుచున్నాను. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ వైద్య సౌకర్యాలను కలిగించాలనే ఉద్దేశ్యముతోనే యిప్పటికి 289 పి.హెచ్.సి.లను స్థాపించి, వాటికి అవసరమైన సిబ్బందిని గబ్బును మంజూరు చేస్తున్నాము. వరంగల్ ఆసుపత్రిలోను పడకల సంఖ్యను, మూడు నాలుగు ప్రణాళికలలో 350 నుండి 750కు పెంచుటకు ఉద్దేశింపబడినది. గుంటూరు ఆసుపత్రిలో 500 నుండి 750కి పడకల సంఖ్య పెంచుతూ త్వరలోనే ఉత్తర్వులు జారీ చేయబడగలవని మనవి చేయుచున్నాను. మూడవ ప్రణాళికలోనే విజయవాడలో క్రొత్త ఆసుపత్రిని నిర్మాణము చేయవలెనని ఉద్దేశింపబడినది. అందుకు అవసరమైన 91 ఎకరముల భూమిని 11 లక్షల రూపాయలు హెచ్చించి కొనడము జరిగినది. ఇందుకు సంబంధించిన ప్లానులు, ఎస్టిమేట్స్ తయారు చేయబడుచున్నవి. ఆ ప్రాంత ప్రజల సహకారముతో ఈ ఆసుప్రతి త్వరలోనే కార్యరూపము దాల్చవలెనని నాఉద్దేశ్యము ఇందులకు అవసరమైన నా సహకారాన్ని ఆ ప్రాంత ప్రజలకు ఇచ్చుటకు నేనెప్పుడు సిద్ధముగనే యున్నాను.

ప్రభుత్వము తీసుకున్న ఎల్.ఎఫ్. డిస్పెన్సరీస్ సిబ్బందిని ప్రావెన్షియలైజ్ చేయుట లేదని ప్రస్తావించబడినది. ఇప్పటికే కొన్ని తరగతుల సిబ్బందిని రాష్ట్ర సర్వీసులలోనికి

తీసుకొనడం జరిగింది తమతమ ప్రాంతాలలోని అవసరాలను గురించి సభ్యులు చేసిన సూచనలను కూడ ప్రభుత్వం ఉదారంగా పరిశీలించునని మనవి చేయుచున్నాను.

బి. వి ఎల్. నారాయణగారు నిన్న మాట్లాడుతూ మన స్టేటులో స్టూడెంట్ టీచర్ రేష్యో 1 20 అని చెప్పారు మన స్టేట్‌లో నాన్ క్లీనికల్ 1:12 ఉంది. క్లీనికల్ 1 2.8 ఉంది. ఐ.ఎం.సి. స్టాండర్డ్ ఎయిడ్ 1 10 యావరేజ్ 1 3–2–ఫెయిల్యూర్స్ చాలా ఎక్కువ ఉన్నవి అన్నారు. 50 పర్సెంట్ దాకా ఉన్నవి అన్నారు. గత మార్చి బేచ్‌లో ఫెయిల్యూర్స్ 24.5 పర్సెంట్ నవంబరు బేచ్‌లో ఫెయిల్యూర్స్ 43.6 పర్సెంట్. ఫామిలీ ప్లానింగ్‌కు, బర్త్ కంట్రోలుకు యీ వేసక్టమి ఆపరేషన్స్ కు సెంటర్‌కు 100 రు లు 20 స్టరిలైజేషన్స్ చేసినందుకు ఇస్తున్నారని ఆ అవకాశం తీసుకోమ చెప్పారు. దానిని గురించి పరిశీలన జరుగుతున్నది. ఈ ఇన్‌సెక్టివ్‌క్రింద ఉండటానికి యీ స్టెరిలైజేషన్ చేసుకు వచ్చిన వారందరికీ మనిషికి 25, 30 రూ.లు ఇవ్వమని వీరేగాక ఇంకా చాలా మంది సుభ్యులు చెప్పినారు. కాని అది మంచిదని నేను తలచటంలేదు అందువల్ల కొంతమంది బ్రోకర్స్ బయిలు దేరుతారు ఇప్పుడు అట్లా జరిగిందని కూడ మనవి చేస్తున్నాను. బర్త్ కంట్రోలు అంటే ఇద్దరు ముగ్గురు పిల్లలు పుట్టిన తర్వాత వేసక్టమి ఆపరేషన్ చేయాలి గాని ఆపరేషన్ చేయించుకొని ఒక పూటపడుకుంటే పది, పదిహేను రూ.లు వస్తాయని చెప్పి మభ్యపెట్టి కొందరిని తీసుకువెళ్ళి ఆపరేషన్ చేయిస్తున్నారు మధ్యలో ఐదు, పది రు.లు ఆ బ్రోకర్ కొట్టివేయడం జరుగుతున్నది. కాబట్టి అదిమంచి పద్ధతికాదు కేవలంప్రాపగాండవల్లనే ఎక్కువ ఉపయోగం కలుగుతుందని మనవిచేస్తున్నాను. మనం చేస్తున్న ఫామిలీ ప్లానింగ్ ప్రోగ్రామ్‌ఫలితాలు ఏమంత నిరుత్సాహకరంగా లేవు 2.1పర్సెంట్ఇతర స్టేట్స్‌లో పాపులేషన్ పెరిగితేమన స్టేటులో 1.58పర్సెంట్ మాత్రం పెరిగింది. ఇంకొక ఉదాహరణ కూడ చెబుతాను. పార్లమెంటుసీట్స్ పాపులేషన్ బట్టి లెక్క చూసిచేస్తారు మన స్టేటులో రెండు పార్లమెంటు సీట్లు తగ్గిపోయాయి. అసెంబ్లీ సీట్లు కూడ 13 తగ్గిపోయాయని నేను మనవిచేస్తున్నాను. దానిని బట్టి మన స్టేటులో పాపులేషన్ తగ్గటం అంత నిరుత్సాహంగా లేదని మనవి చేస్తున్నాను. ఎక్కువ తగ్గకపోయినా, ఇతర స్టేట్స్‌లో పెరిగినంత పెరగకుండా అరికట్టామని చెప్పగలను. గుంటూరు హాస్పిటల్‌లో ఆపరేషన్స్ ఆక్సిజన్ సిలండర్స్ లేక పోస్ట్‌పోన్ అయినవని చెప్పారు. ఆ ఆక్సిజన్ సిలెండర్స్ గుంటూరులో దొరకవు. ఇంకో చోట నుండి మద్రాసు నుండి తెప్పించాలి. ముందు ఖాళీ సిలెండర్స్ పంపితే, అప్పుడు కొత్త సిలెండర్స్ పంపిస్తారు. ఆ ట్రాన్సిటరీ పీరియడ్‌లో కొంత ఆలస్యం జరిగి కొన్నాళ్ళు ఇబ్బంది కలిగిందేమోకాని, సాధారణంగా ఇబ్బంది కలగటంలేదని మనవి చేస్తున్నాను. నర్సెస్ చాలరని చెప్పారు. నర్సెస్ చాలరని నేను కూడ ఒప్పుకొంటున్నాను. సాధ్యమైనంతవరకు స్టాఫ్ ఇంక్రీజ్ చేయటానికి చూస్తున్నాము. ఇంతవరకు 600 బెడ్స్‌కు సరిపోయినస్టాఫ్ డాక్టర్స్‌గాని, నర్సెస్‌గాని, ఇతర స్టాఫ్‌గాని గుంటూరు హాస్పిటల్‌లో ఉన్నారు. 600 బెడ్స్‌కు శాంక్షన్ ఉన్నప్పటికీ, 750, 800 బెడ్స్ దాకాఅక్కడ ఉంటున్నవి. ఈస్టాఫ్‌యే అక్కడ వర్క్ చేస్తున్నది ఇప్పుడు శాంక్షన్డ్ బెడ్స్ 750 కు ఇంక్రీజ్ చేయడంవల్ల

స్టాఫ్ కూడ పెరుగుతుంది. దానిని బట్టి నర్సెస్ కూడ ఎక్కువ ఉంటారని మనవి చేస్తున్నాను.

డాక్టర్‌గారు accidents లో postmortem examination అన్నింటికి అవసరంలేదు అన్నారు. Postmortem examination Police requisition బట్టి ఉంటుంది అది అవసరం ఉన్నప్పుడు చేయవలసి ఉంటుంది వారు ఒక మంచి suggestion యిచ్చారు. accident జరిగినప్పుడు Telegrams కు First priority యివ్వాలని మనచేతిలో కాని పని. దానిని గురించి Government of India notice కు Postal department notice కు తీసుకువస్తాము అని మనవి చేస్తున్నాను సి.డి. నాయుడుగారు యింకా కొంత మంది quacks ను వైద్యం చేయకుండా అరికట్టాలని చెప్పారు quacks ను అరికట్టడం అంటే patient యిష్టం వచ్చినప్పుడు చాటుగా వైద్యం చేయించుకుంటే మనం ఏమీ చేయలేము. వాళ్ళవల్ల ఏమైన అపకారం జరిగితే అప్పుడు action తీసుకోబడుతుందని మనవి చేస్తున్నాను. పోలియో కొంత తగ్గింది శ్రద్ధ తీసుకొని ఉధృతంగా వచ్చినప్పుడు రష్యా, కెనడా నుంచి పోలియో vaccine తెప్పించి యివ్వబడింది. ఇప్పుడు కొంచెం తగ్గింది ఇప్పుడు కూనూరులో Polio Vaccin చేసే ఏర్పాటు చేయబడింది. ఎప్పుడు అవసరంవస్తే అప్పుడు తెప్పించే ఏర్పాటు చేస్తారని మనవి చేస్తున్నాను. కాని వెంకటరత్నంగారు P. H C. లో డాక్టర్స్ లేరు అని చెప్పారు. కొంత ఉన్న మాట నిజమేనని నేను కూడ చెప్పాను. ఇద్దరు ముగ్గురు డాక్టర్స్ ఉన్న చోట ఒక డాక్టర్‌ను తీసి P. H. C. కి వేయమని ఉత్తరువులు జారీ చేయబడినాయి. ప్రతి డాక్టర్ P. H. C. లో కనీసం రెండు సంవత్సరాలైన తప్పకుండా Servic చేయాలని నిబంధన కూడ చేయబడిందని మనవి చేస్తున్నాను. T. B. ఎక్కువ అవుతున్నది. Patients కు సరిగా admission దొరకడంలేదు. మంగళగిరి హాస్పిటల్‌లో గాని యితర హాస్పిటల్‌లోగాని అని చాల మంది చెప్పారు. T. B. గాని యితర రోగాలు గాని ప్రజలకు హాస్పిటల్‌లోనే నయం చేయించుకోవాలని ప్రతి వారికి అభిలాష. పూర్వం నాటు వైద్యం చేయించుకొనే వారు. ఇప్పుడు అట్లా కాకుండా hospital కు రావడం అక్కడే treatment పొందాలని ఎక్కువ కోరిక కలగడంచేత hospital లో beds strength చాలక ఉన్న beds కంటె చాల ఎక్కువ మంది నిండి పోవడం ప్రతి hospital లో జరుగుతోంది. T. B Hospital లో కూడఅట్లాగే జరుగుతున్నది. విజయవాడ hospital గురించి దానికి కొంత భూమి acquire చేశారు. పని జరుగలేదని ఆక్షేపించారు. దాన్ని గురించి కొంత funds ప్రోగుచేసి చేయడానికి ప్రయత్నిస్తామని మనవి చేస్తున్నాను. జనానికి పంటి రోగాలు ఎక్కువైనాయి. కొన్నాళ్ళకు మన దేశంలో జనం అంతా పళ్ళు లేనివారు అవుతారని రామగోపాలరెడ్డిగారు చెప్పారు. ఆ భయంఏమీ అవసరంలేదు. District hospitals లో కూడ కొన్ని చోట్ల

d ntal specialist, ను పెట్టాము ప్రతి hospital లో dental specialists ఉన్నారని మనవి చేస్తున్నాను. దానికి తగిన చికిత్స కూడ అందు బాటులో ఉంటుందని మనవి చేస్తున్నాను. Lepers ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా తిరుగుతున్నారు. బిక్షాటన చేస్తున్నారని చెప్పారు. అది నిజమే. కాని Beggars Act అమలు లోకి వస్తేగాని, Lepper homes, Beggar homes ఏర్పడితేనే గాని వీళ్ళను నిర్బంధంచేసి తీసుకువెళ్ళి అక్కడ పెట్టడానికి వీలుండదు. ఒకవేళ arrest చేసి తీసుకువెళ్ళినప్పటికి ఎక్కడ పెట్టడానికి వీలులేక కొంత ఉపేక్ష జరుగుతోందని మనవి చేస్తున్నాను. వీరభద్రరావుగారు కొన్ని సూచనలు చేశారు రాజమండ్రి హాస్పిటల్‌ను, Distric headquart rs hosp tal గా చేయాలని చెప్పారు. దానిని గురించి కూడ ప్రయత్నం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఎస్. సత్యనారాయణగారు చివరకు మాట్లాడిన గోవిందరావుగారు, యింకా కొంత మంది budget allotment చాలదు. Health must be giv n top priority అని చెప్పారు. దానితో నేను, కూడ ఏకీభవిస్తున్నాను. చాలని మాట నిజమే. ఇప్పటి పరిస్థితులను బట్టి ఉన్నంత లోనే యిముడ్చు కోవలసి వచ్చింది. ఎంత డబ్బు ఉంటే అదంతా ఖర్చు పెట్టడానికి, hospitals improve చేయడానికి నేనూ కూడ సిద్ధమే అని మనవి చేస్తున్నాను. గం. రామారావుగారు గుడివాడ హోమియోపతిక్ కాలేజి allotment, ఎక్కువ చేయాలి అన్నారు. ఇదివరకే యిస్తున్నాము. అది అభివృద్ధి చేయడానికి తయారుగానే ఉన్నాము. మొన్న నీ మధ్య కూడ వెళ్ళాను. అది చాల బాగా work చేస్తున్నది. దానికి Central Government aid కూడ ఉన్నది. దానితో పాటు మనం కూడ దోహదం యిచ్చి పైకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని మనవి చేస్తున్నాను. డాక్టర్స్ Private practice చేస్తున్నారు. డబ్బు తీసుకుంటున్నారు. సరిగా పనిచేయడంలేదు అన్నారు. Private practice hospital లో కాకుండా బైట చేసుకోడానికి Permission ఉన్నది. Hospital లో కూడ చేసుకుంటున్నారని Complaints ఉన్నాయి. దానిని గురించి notice లోకి తీసుకునస్తే దర్యాప్తుచేసి అటువంటి వారిని శిక్షించడానికి అభ్యంతరం లేదని మనవిచేస్తున్నాను. చాల చోట్ల జరుగుతున్నది ఏమిటంటే ఫలానా చోట యిట్లా యిట్లా జరుగుతున్నదని ఎవరో petition పెడతారు. Enquiry కి officer వెళ్ళినప్పుడు ఎవరూ సాక్ష్యానికి రారు. ఎవరూ కనబడరు. అందుచేత ఏమి చేయడానికి వీలులేకుండా ఉంటున్నది. Complaint చేసేవారు అక్కడ నిలబడి ఋజువు చేయడానికి కూడ సిద్ధంగా ఉంటే యిట్లాంటివి చాల అరికట్టబడతాయని మనవి చేస్తున్నాను. మల్లారెడ్డిగారు డాక్టర్స్‌కి. stipend అయినా యిచ్చి కనీసం 5 సంవత్సరాలైనా గవర్నమెంటు Service చేయించవలసిందని చెప్పారు. అది కూడ డబ్బుతోనే ఉన్నది. డబ్బు సహాయం బాగా ఉంటే, budget allotment బాగా ఉంటే అట్లా యిచ్చి చేయడం మంచిదని నేను ఒప్పుకుంటున్నాను. కాని ప్రస్తుతం దానిని గురించి ఏమి చేయడానికి వీలులేకుండా ఉన్నదని మనవి చేస్తున్నాను.

గంగిశెట్టి గారు అమలాపురంలో లేడీ డాక్టరును ట్రాన్స్‌ఫరు చేశారన్నారు. అక్కడ కొన్ని తగాదాలు వున్నాయి ఆ లేడీ డాక్టరుకి మెడికల్ డాక్టరుకి, స్టాఫ్‌కి కనుక ఆ యిద్దరినీ ట్రాన్స్‌ఫర్‌చేసి కొత్తవారిని వేస్తే బాగుంటుందనుకున్నాం. అక్కడ స్టాఫ్ లేడీ డాక్టర్‌ను వుంచమంటారు. అది ఆ న్యాయం. కాబట్టి ఆ విధంగా ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది.

వావిలాల గోపాల కృష్ణయ్య గారు బీద ప్రజలకి వైద్య సహాయం జరగడం లేదని చెప్పారు. స్పెసిఫిక్‌గా ప్రభుత్వ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని మనవి జేస్తున్నాను. కొందరు డాక్టర్లను మినిస్టర్లుకు, గవర్నరుకు allot చేశారని వారు ఒంటిగంట దాకా హాస్పిటల్‌కు రావడంలేదని చెప్పారు. ఎవరిని allot చేశరో నాకు తెలియదు. నేను ఎప్పుడూ జబ్బుపడలేదు. అవన్నీ సక్రమంగా జరిగేట్లు చూస్తామని మనవి జేస్తున్నాను.

నరాల సంబంధమైన డిసీజెస్‌కు కోరల ట్రీట్‌మెంటు పెట్టమని అన్నారు. ఇప్పుడు యునానీ, ఆయుర్వేదం, హోమియోపతి మూడింటితోనే సతమతమైపోతున్నాం. ఇప్పుడు కోరల ట్రీట్‌మెంట్ ఎంతవరకు ఉపయోగకరంగా వుంటుందో ఆలోచిస్తామని మనవి జేస్తున్నాను

శాంతాబాయిగారు కల్వకుర్తి తాలూకా అవసరాలను గూర్చి చెప్పారు.వాటిని గూర్చి కూడా చూస్తామని మనవి జేస్తున్నాను. ప్రైమరీ హెల్తు సెంటర్లు గూర్చి వెంకటేశ్వరరావుగారు చెప్పారు. వాటికి స్టాఫ్‌ను ఏర్పాటుచేయడం మావంతు. దానిని ఏర్పాటు చేయడం ప్లానింగ్ అండ్ పంచాయత్ రాజ్ డిపార్టుమెంటు వారిదే.

డాక్టర్ నాగన్నగారు ఆయుర్వేదాన్ని ఎంకరేజ్ చేయమన్నారు. ఎంకరేజ్ చేస్తున్నాము. ఇక ముందు కూడా చేస్తామని మనవి జేస్తున్నాను. గోవిందరావుగారు యింతకు ముందు అందరూ చెప్పిన విషయాల detailed గా చెప్పారు. అనకాపల్లి హాస్పిటల్ cattle shed లా వున్నదని, 25 నుండి 30 bed strength చేయమని అన్నారు. సాధారణంగా ప్రతి తాలూకా హాస్పిటల్ లోను 30 beds వుండాలనే పద్ధతి వున్నది. ఆ విధంగానే చేస్తామని మనవి జేస్తున్నాను. విశాఖపట్నం హాస్పిటల్‌లో 980 beds వుంటే 1200 మంది patients వున్నారని చెప్పారు. beds తక్కువగా వుండడం చేత కొన్ని హాస్పిటల్స్‌లో వరండాల్లో కూడా పడుకుంటున్నారని మనవిచేస్తున్నాము. ఎక్స్‌రే ప్లాంటు గూర్చి చెప్పారు. ఏమి జరిగిందో చూస్తాను. సాధ్యమైనంత వరకు ప్రజలకు సౌకర్యాలు చేయాలనే వుద్దేశంతోనే ప్రభుత్వం చేస్తున్నదని మనవి జేస్తూ, సభ్యులందరినీ తమ cut motions withdraw చేసి ఈ డిమాండ్లను అంగీకరించవలసిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం(మాడుగుల) —మా విశాఖపట్నం హాస్పిటల్ సంగతి చాలా విషయాలు రైజ్ చేశాను. బెడ్ స్ట్రెంగ్త్ పెంచవలసిందని, వరండా పేషెంట్లను

తగ్గించమని, ఎక్సరే ట్రీట్‌మెంట్ చేసే బిల్డింగు చాలా శిధిలావస్థలో వున్నదని చెప్పడం జరిగింది. మంత్రిగారు కూడా ఒకటి, రెండుసార్లు వచ్చి చూసినట్లుగా తెలుస్తున్నది. ఒక రూపాయి హెచ్చుచేసి అయినా, స్పెషల్ వార్డ్సులో నర్సెస్, వార్డు బాయ్స్ సంఖ్య పెంచవలసిందిగా కోరుతున్నాము. ఆ మూడు విషయాలు గురించి తెలియజేసి మమ్మల్ని సంతోషపెట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ వై. శివరామప్రసాద్.—ఎక్స్‌రే ప్లాంటు క్రింద పడిందని, యిల్లు బాగా లేదని అన్నారు. దీని విషయమై చూస్తానని మనవి చేసు న్నాను. ఒక రూపాయి హెచ్చువేసి అయినా నర్సుల సంఖ్య స్పెషల్ వార్డ్సులో పెంచమన్నారు. దానికి తత్వమ్మ జనం అంతా యివ్వడానికి సిద్ధంగా వున్నారో, లేదో ?

శ్రీ పి. రాజగోపాల నాయుడు —చిత్తూరు హెడ్‌క్వార్టర్సు హాస్పిటల్‌లో యిప్పటికీ 50% కంటె తక్కువగానే డాక్టర్సు వున్నారు.

మిస్టర్ స్పీకర్.—మీరు ఏ విషయాలు చెప్పినప్పటికీ, వారు ఆలోచిస్తాం అంటారు. అంతకంటే యిప్పుడు ఎక్కువగా ఏమీ చెప్పలేరు గదా. అటువంటప్పుడు అవన్నీ ఎందుకిప్పుడు.

శ్రీ వై. శివరామప్రసాద్.—చిత్తూరు హాస్పిటల్లో డాక్టర్సు స్ట్రెంత్ తక్కువగా వున్నమాట నిజమే. నేను ఇంతకుముందు మనవి జేసినట్లుగా, వారిని యింకొక చోటికి వేయడంవల్ల ఈ ఇబ్బంది వచ్చింది. శాంక్షను వున్నది గనుక ఎప్పటికైనా భర్తీ అవుతుందని మనవి జేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు.—అధ్యక్షా, మేము మాట్లాడుతూ చాలా ముఖ్యమైన యిస్యూస్ రైజ్ చేశాము. హాస్పిటల్సు గూర్చి, మెడికల్ ఎంప్లాయీస్ సౌకర్యాల గూర్చి చెప్తాము.

మిస్టర్ స్పీకర్.—వాటన్నిటిని గూర్చి విచారిస్తామని వారు చెప్పారు.

శ్రీ కె. గోవిందరావు.—మేము ఎన్నో విషయాలు చెప్పాము. వాటిని సీరియస్‌గా తీసుకుని సమాధానం చెప్పాలి గాని

శ్రీ వై. శివరామప్రసాద్.—వారు నా నోటీసుకు తీసుకువచ్చిన విషయాల్ని గూర్చి తప్పకుండా కనుక్కుంటాను.

శ్రీ బి. వి. యల్. నారాయణ (ఒంగోలు).—గుంటూరు జనరల్ హాస్పిటల్‌లోని డీప్ ఎక్స్‌రే ప్లాంటు గూర్చి వారి దృష్టికి తీసుకువచ్చాను. ఇది చాలా రోజుల నుండి చెడిపోయి వున్నది. కర్నూలు, గుంటూరు, విశాఖపట్నంలో కేన్సర్ పేషేంట్సుకు చాలా యిబ్బందిగా వున్నది. దానిపై ఏమి ఆలోచించారు ? ఆక్సిజన్ సిలిండర్స్ విషయం చెప్పారు. టాన్సిలిటిస్‌లో డిలే అయితే వస్తుంది అన్నారు. నేను చెప్పేది అయిదు సిలిండర్లు

అవసరమైతే వద, వద అవసరమైల యిర్పా వుంచుకొవ [illegible] డు. [illegible] వల ఏ విధమైన యిబ్బంది వుండదు. దానిని గూర్చి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (బోధనం).—జనాభా పెరుగుదల ఆల్ ఇండియా పెరుగుదల కంటె మన రాష్ట్రంలో తక్కువ వుందని మంత్రిగారన్నారు. మదరాసు కంటె 4 పర్సెంటు ఎక్కువ వుందని వారికి తెలుసు. మంత్రిగారు మదరాసుతో పోటీ పడతారా ?

శ్రీ జె. మల్లారెడ్డి.—ఫ్యామిలీ ప్లానింగు అమలుచేయడంవల్లనే పార్లమెంటు, అసెంబ్లీ కాన్స్టిట్యూయన్సీల సంఖ్య తగ్గిందంటున్నారు మంత్రిగారు. అదే తప్పు అని నేను భావిస్తున్నాను. కాన్స్టిట్యూయన్సీస్ డిలిమిటేషన్ చేసిన తరువాత ఒక్కొక కాన్స్టిట్యూయన్సీ జనాభ ఎక్కువ అయిందని మనవి చేస్తున్నాను.

శ్రీ వై. శివరామప్రసాద్.—డాక్టరు నారాయ గారు ఎక్స్‌రేసంగతి చెప్పారు. ఇప్పుడు రెడీగా నేను చెప్పడానికి అవకాశం వుండదు. విచారించచెబుతాను. ఫ్యామిలీ ప్లానింగు గూరించ యిదివరకే చెప్పాను. అంతకంటే చెప్పేదేమీ లేదు.

Mr. Speaker :
I am putting the Cut Motions to Vote.

DEMAND NO. XVIII—MEDICAL—Rs. 7,36,80,600.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs. 100.

To point out the need for re-orientation in the Medical and Public Health services to be more effective to the needs of people.

The Cut Motion was negatived.

Mr. Speaker : The question is:

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs.100.

For not filling up the vacancies in the Hospitals and Primary Health Centres and for the failure of supplying adequate medicines.

The Cut Motion was negatived.

Mr. Speaker The question is:

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs.100,

జిల్లా కేంద్రహాస్పిటాల్సు లందు గూడ, ఎక్సరే ప్లాంటు, అంబులెన్సు లాంటి ముఖ్య పరికరాలు సప్లయి చేయలేకపోవడం గురించి నిరసించుటకుగాను.

బి. నల్లగొండజిల్లా హాస్పిటాలులో కొన్ని సంవత్సరాల నుండి ఎక్సరేప్లాంటు, అం:ంలేన్సు సప్లయి చేయాలని అసెంబ్లీలో పదేపదే ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికి ఖాతరు చేయకపోవటంగురించి చర్చించుటకు,

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs. 100.

నల్లగొండ జిల్లాలో క్రమం తప్పి ట్రాన్స్ఫర్స్ చేయబడినవని ఉన్నతాధికార్ల దృష్టికి రాష్ట్రి మెడికల్ ఎంప్లాయీసు యూనియను, బ్రాంచి ఆఫీసు నుండి రిప్రజంటుచేసినప్పటికి ప్రభుత్వాధికార్లు ఏమి చర్య తీసుకోకపోవటం గురించి చర్చించుటకుగాను,

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs. 100.

సంవత్సరాలుగ సర్వీసున్నప్పటికి పర్కుచార్జుడు ఉద్యోగులను ప్రావిన్సలైజు చేయకపోవటం గురించి చర్చించుటకు గాను.

The Cut Motions were negatived.

Mr. Speaker : question is *:*

To reduee the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs. 100.

(ఎ) రాష్ట్రి మెడికల్ ఎంప్లాయిసు యూనియన్పైపున ప్రభుత్వ దృష్టికి తీసుకరాబడిన కార్మికుల డిమాండ్సుపై ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోకపోవటం గురించి చర్చించుటకు గాను.

(బి) దవాఖానాలందు పనిచేయు వర్కుచార్జుడు ఉద్యోగులను ట్రాన్సఫర్ చేయరాదని విడుదల చేయబడిన జి.వో.ను అధికార్లు అమలుజరుపకపోవటం గురించి.

The Cut Motion was negatived.

Mr. Speaker: The question is:

To reduce the allotment of Rs.7,36,80,600 for Medical by—Rs. 100.

For not having sanctioned full strength and out-patient ward in the M.G.M. Hospital to suit the needs of the Kakateeya Medical College.

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs. 100.

For discussing about the measures not taken by the Government in keeping the hotels clean at the District and Taluk Centres.

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs.100

To discuss about the failure in eradicating the contagious diseases like. small-pox, etc., in the State.

The Cut Motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs.7,36,80,600 for Medical by—Rs.100

1. For failure to increase the number of beds and develop the hospital at Gudivada which is a Municipal town with about 60,000 population.

2. Failure to develop the Homoeopathic College and Hospital at Gudivada as it is the only one institution in the whole of Andhra Pradesh and requiring the following immediate necessities —

(*a*) provision of site to the college, (*b*) construction of 100 bed hospital, (*c*) construction of a hostel for the students, (*d*) construction of Maternity and Surgical wards, (*e*) construction of dissection halls, Anatomy Museum, (*f*) construction of quarters for the staff, (*g*) to give liberal matching grants and also special grants for the development of the institution.

(3) Failure to provide jobs to the doctors passed in the Homoeopathic College on a par with Allopathic Doctors in the State.

The Cut Motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs. 100.

రాష్ట్రములో లోకల్ ఫండు, తాలూకా ఆసుపత్రులను ప్రభుత్వము 1957సం.లో తీసుకొనినది, కాని సదరు ఆసుపత్రి పనివారలను, గవర్నమెంటులో కలుపుకొనుటకుగాని, ఇంక్రిమెంట్లు సెలవులు యిచ్చుటకుగాని, వారిని గవర్నమెంటు వుద్యోగస్థులుగాని, లోకలు ఫండు ఉద్యోగస్థులుగాగాని పరిగణించబడక, సదరు పని వారల త్రిశంఖు స్వర్గములో యుంచిన ప్రభుత్వ విధానమును నిరసించుటకు.

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs.100.

To express dissatisfaction on the Government for its abnormal delays pertaining to the regularisation, confirmation and promotion of the Doctors in the State.

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs. 100.

For the failure of the Government to make the Government Hospital Advisory Committees function properly.

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs. 100.

To urge on the Government to take up the construction of new building for the Government Headquarters Hospital at Nellore during 1964-65.

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs. 100.

To impress on the Government to expand and improve the Government I.D. Hospital at Nellore.

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs. 100.

To impress on the Government to sanction a hospital to Sangam village, Kavali Taluk, Nellore District.

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs. 100.

To impress on the Government to open a Maternity Centre in Jakkepalli, Gudur village, Kavali Taluk, Nellore District to meet the needs of the public as there is no medical aid in the vicinity.

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs. 100.

To impress on the Government to start one mobile medical unit to each taluk in the State.

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by—Rs. 100.

ఇటీవల రాష్యా సర్కస్ వల్ల హైదరాబాదులో గాయపడిన ప్రజను ప్రభుత్వపు ఆసుపత్రిలో చేర్చమని ఒక డాక్టరు వుత్తర్వుచేస్తే, మరియొక డాక్టరు ఆసుపత్రిలో చేర్చు కోనని పంపివేసిన వుదంతము విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 7,36,80,600 for Medical by— . Rs. 100.

Famine.—Prior to the heavy rains of October, 1963, there were drought conditions in the upland areas of East Godavari and Nellore districts and parts of Srikakulam, Nalgonda and Warangal districts, as the monsoons failed. Even subsequent to October, 1963, scarcity conditions were felt in Warangal and some other districts. Proposals for postponement of collection of land revenue and loans and remission of assessment are expected from all these Collectors. On the proposal of the Collector of Nalgonda for the suspension of Khariff Kist pending remission, to an extent of about Rs. 1,65,000, orders were issued in G.O. Ms. No. 216, Revenue, dated 6th February, 1964 postponing the collections till the end of June, 1964. The Collectors of East Godavari and Warangal have submitted proposals for sanction of relief road works to the tune of more than Rs. 3 lakhs. An amount of Rs. 1.10 lakh was sanctioned to the Collector of East Godavari for the sanction of subsidy wells in the upland areas of the district in addition to the wells already sanctioned under the New Well Subsidy Scheme. The proposal of the Collector of Warangal for sanction of Rs. 2 lakhs for relief works has been sanctioned.

Fire Accidents.—Severe fire accidents occurred in several places during 1963-64, and in addition to the relief granted by the District Collectors according to rules (at the rate of Rs. 30 to Rs. 50 per family), Government sanctioned Rs. 20,000 for giving additional relief to the victims of fire accidents in the districts of Srikakulam and West Godavari, Rs. 2,500 in Guntur, and Rs. 1,000 in Srikakulam, from the Prime Minister's National Relief Fund.

Hail storms and other sudden calamities.—There were hail storms in March-April, 1963, in some villages of Nellore, Medak, Nizamabad and Warangal districts, and the Collectors concerned granted remission of assessment in respect of the lands affected thereby.

Lightning.—Two bulls belonging to one professional cart-driver of Nimbagal village of Uravakonda sub-taluk of Anantapur district, were struck by lightning and died, and Government sanctioned a sum of Rs. 300 to him to purchase two bulls.

One jatka driver of Bapatla in Guntur district was washed away by floods, and Government sanctioned a sum of Rs. 100 to give relief to his family.

The Report of the Law Commission on the Draft Famine Code is under active consideration of Government.

9. *Abolition of Intermediaries :*

Abolition of Estates in Andhra.—In the Andhra area almost all the zamin and under-tenure Estates and most of the inam and sub-divided Estates have already been notified and taken over under the Andhra Pradesh (Andhra area) Estates (Abolition and Conversion into Ryotwari) Act, 1948. The particulars of the number of taken over Estates up to December, 1963 are as follows :—

Zamin Estates.	*Under-tenure Estates.*	*Pre-*1936 *Inam Estates.*	*Post-*1936 *Inam Estates.*	*Post-*1956 *Inam Estates.*	*Sub-divided Estates.*
1047	959	1161	897	171	6856

About 51 more estates have been notified but could not be taken over owing to stay orders from Courts, etc., and there are only about 213 under-tenure and inam villages which are likely to fall to be notified and are at various stages leading to notification.

10. *Abolition of Malguzari and Muttadari Systems :*

In the hilly and remote agency parts of this State, there are certain outmoded systems of land-tenure known as Malguzari system in Nugur taluk (Khammam district) and Muttadari system in East Godavari and Visakhapatnam districts. In accordance with the declared policy of Government to abolish the system of intermediaries and to bring the ryots of these areas directly under the Government the question of abolition of Malguzari and Muttadari systems is under the active consideration of the Government for sometime past. The Government have taken policy decisions to do away with these systems of land tenure. As the areas concerned are scheduled areas, these systems of

land tenure have to be abolished by means of suitable Regulations as required under paragraph 5(2) of the Fifth Schedule to the Constitution. Accordingly suitable Regulations have been drafted and will shortly be placed before the Tribes Advisory Council of this state. The assent of the President of India has also to be obtained before the Regulations are brought into effect.

11. *Jagirs in Telangana :*

Out of a total number of 950 Jagirs situated in the Telangana Region (including Mixed Jagirs), commutation sum in respect of (786) Jagirs has been finally fixed. In respect of the rest of (164) Jagirs, provisional awards have been passed and they will be finalised soon.

12. *Survey and Settlements :*

The progress so far made in the Survey of the taken over Estate areas is as follows :—

	Sq. Miles.
1. Total area to be surveyed (including post-1936 inams taken over but excluding extents covered by injunction or stay orders of High Court and Agency Tracts) ..	16,264.58
2. Area in which Survey operations are completed (excluding the portion transferred to Madras State under Alteration of Boundaries Act)	16,200.92
3. Balance of area to be surveyed	63.66

The progress of Survey in Telangana area is as follows :—

	Sq. Miles.
Total area to be surveyed	44,313.90
Total area surveyed inclusive of Nagarjunasagar Project ayacut area	5,908.26
Balance	38,405.64

The progress of Settlement work in Andhra area is as follows:—

	Sq. Miles.
1. Total area to be settled	15,491 80
2. Area for which survey records have been supplied to Settlement Department	15,062.60
3. Area for which settlement field work has been completed	14,971.79
4. Area for which settlement rates have been introduced..	14,748.43

A scheme for the Survey of the twin cities of Hyderabad and Secunderabad has been sanctioned, and the progress of the Survey of twin cities is as follows :—

		Sq. Miles.
1.	The approximate total area of twin cities	70.0
2.	Area completed up to 31st December, 1963 :	
	(a) under demarcation 35 blocks covering an area of	5 2 s
	(b) under measurement—14 blocks covering a 1 area of	3 e s

13. *Rectification of Survey Errors :*

As a result of representations from the public as well as from M.L.As. particularly in Visakhapatnam, Srikakulam and Chittoor districts to the effect that there were several errors in the conduct of survey and settlement operations in estates taken over, the matter was carefully examined by the Government, and as a result they have granted time to all the ryots who have been aggrieved by such errors to prefer application for correction of survey and settlement errors to the A.S.Os. concerned before 15th December, 1962. This time limit was extended from time to time at the requests of the public and legislators to 31st October, 1963. Similar representations have also been received by the Government to the effect that the rates of full assessment levied under the Andhra Pradesh (Andhra Area) Inam Assessment Act, 1955 were unduly high when compared with the rates fixed in settlement operations in their adjoining areas based on correct soil classification. In this regard also, Government have permitted the ryots aggrieved by such high fixation of assessment to prefer applications before the A.S.Os. concerned from time to time, the last date for their receipt being 31st October, 1963. Up to the end of October, 1963 as many as about 1,77,484 survey errors were reported to have been corrected 103 cases of high inam assessment rates have been corrected up to the end of October, 1963.

14. *Splitting of Joint Pattas :*

The Government have already taken a policy decision for the splitting up of joint pattas in the entire State. According to the information available with the Government, the number of joint pattas is as large as about 11 lakhs. At present splitting up of joint pattas as envisaged in the B.S. Os. is not compulsory and can be done either on application by the ryots concerned or as and when joint pattas come to the notice of the Revenue Officers during their tours. Suitable provisions have, therefore, been drafted by the Law Commission in the Land Code as well as in the Land Revenue Code for the compulsory splitting up of joint pattas throughout the State. It has been proposed that in future all joint pattas should be compulsorily plit up except in the case of those of undivided Hindu Families which orm separate units. Separate single pattas shall be issued to the xtent so sub-divided. The provisions of the Land Code and Land

Revenue Code are under examination and it is proposed to bring in legislation at a very early date.

At present the ryots have to pay a sub-division fee of Rs. 3 for sub-division whenever their holdings are sub-divided, during the course of the normal maintenance work. Even after this compulsory system comes into vogue the prescribed fees will be collected compulsorily.

15. *Land Reforms :*

(A) The Andhra Pradesh Ceiling on Agricultural Holdings Act 1961 was brought into force with effect from 1st June 1961. Under Section 5 of the Act, 23,346 declarations were filed by the landholders out of which enquiries have been completed in 19,968 cases upto the end of December 1963. The Act is still in the process of implementation. The extent of surplus land that would be available as a result of the implementation of the Act as a whole has not yet been determined.

(B) The Andhra Pradesh Tenancy Bill (Bill No. 15 of 1962) is still before the Joint Select Committee. The Committee has considered all the provisions of the Bill and is likely to finalise it in April 1964 and submit a report to the Assembly for consideration during the next meeting of the Legislature.

(C) The period of protection of the tenancy rights conferred under the Andhra Tenancy Act, 1956 will expire by 31st May 1964. Suitable legislation to extend the period beyond 31st May 1964, pending enactment of the unified Tenancy Bill, is being taken up separately.

(D) The Andhra Pradesh (Telangana Area) Tenancy and Agricultural Lands (Amendment) Bill, 1963. Providing for validation of any alienation or other transfer of agricultural land that took place on or after the 10th June, 1950, but before the 21st February 1961, has since been enacted into Act No. 6 of 1954. The rules to be issued under the Act are being finalised.

(*E*) *Inams abolition.*—The Hyderabad Abolition of Inams Act, 1954, came into force with effect from 20th July 1955. But the operative provisions of the Act relating to grant of ryotwari patta, *etc.*, were kept in abeyance pending enactment of amending legislation to remove the defects noticed in the general scheme of the Act. The draft amending Bill has been finalised by the Government, and it has been referred to the Government of India for their concurrence as required under the rules. As soon as the concurrence of the Government of India is received, the Bill will be introduced in the Assembly. Similarly certain difficulties were experienced in the working of the Andhra Inams Abolition Act, 1956. A proposal to amend the Act suitably so as to overcome the difficulties is also under the consideration of Government, and a suitable Bill for the purpose will be brought before the Assembly as early as possible.

16. *Registration and Stamps :*

The Registration and Stamps Department is mainly concerned with the administration of the Indian Registration Act, 1908, and preventing the evasion of payment of proper stamp duties under the Indian Stamp

Act. It is headed by the Inspector-General of Registration and Stamps who is also "Collector" under the Indian Stamp Act of 1899 for the City of Hyderabad, Registrar of Societies, Registrar of Firms and Registrar-General of Births, Deaths and Marriages. There are at present 15 Registration districts (12 in the Andhra area and 3 in the Telangana area). There are 197 Sub-Registry Offices in the Andhra area and 43 in the Telangana area. No new Sub-Registry Office has been opened either in the year 1962-63 or in the current financial year due to financial stringency, though there is imperative necessity to strengthen the Department. However to cater to the needs of the registering public, itinerating system of registration of documents is being introduced at suitable places In the current year, this system was introduced in two places in the Andhra Area, *viz.*, Gokavaram in East Godavari district and Veeravalli in Cuddapah district.

17. *Law Commission and Land Revenue and Land Codes :*

The State Law Commission have sent their final report on the draft of Land Revenue Code and it is now under the consideration of Government. As regards the Draft of Land Code prepared by Law Commission, the remarks of the Board of Revenue have also been called for.

18. *Village officers ;*

As the Hon'ble Members are quite aware the systems of village offices existing in both the Andhra and Telangana areas are based on the principles of hereditary succession and in a recent Judgment in W. P. No. 133/59, the Supreme Court of India has declared the principle of appointment to village offices based on the rights of hereditary succession as *ultra vires* of the Constitution. Various recommendations of the Unni han Committee constituted in this connection for formulating proposals for an alternative system of village administration eschewing the hereditary principle are under active consideration of the Government. Pending such reorganisation, the village officers and the village servants have been granted interim relief from 1st January, 1962 and they continue to get the same, involving Government in an additional expenditure of Rs. 82 lakhs per annum. Government have also extended the scheme of supply of forms, paper and stationery to the Village Officers in Telangana area on the same scale as is in vogue in Andhra area. Government propose to set up departmental staff councils at the divisional and district levels consisting of the local R.D.O. or the Collector as the case may be and representatives of the local Village Officers' Association, and hear and dispose of all complaints of a general nature relating to the Village Officers once in six months or thrice a year. Village Officers have also been permitted to undertake subsidiary occupations such as Document Writers with only 50 per cent of the prescribed licence fee if they confine that activity to their charge villages.

NUKALA RAMACHANDRA REDDY,
Minister for Revenue.

రెవిన్యూ శాఖ పరిపాలనను గురించిన వివరణ

1. భూమిశిస్తు

భూమిశిస్తులో రైత్వారీ భూములపై చెల్లించ వలసిన పన్ను, ప్రభుత్వ నీటిపారుదల వనర్లనుంచి వాడుకొనే నీటిపై చెల్లించ వలసిన నీటి సెస్సూ వుంటాయి. 1964–65 సంవత్సరానికి "రైత్వారం మరియు వివిధ" రాబడుల క్రింద మొత్తం 18 కోట్ల రూపాయలు రాగలవని అంచనా. 1962, ఆంధ్ర ప్రదేశ భూమిశిస్తు (అదనపు పన్ను), సెస్సు రివిజను చట్టంక్రింద చేసే వసూళ్ళు, పూర్వపు సంవత్సరాల బకాయీలలో ఈ సంవత్సరం వసూలు కావలెనని ఆశిస్తున్న మొత్తాలూ ఈ అంచనాలో చేరివున్నాయి.

1962, ఆంధ్రప్రదేశ భూమిశిస్తు (అదనపువన్ను), సెస్సు రివిజను చట్టం 1–7–1962 తేదీన అమల్లోకి తేబడింది. ఈ చట్టాన్ని అమలు పరచడంలో ప్రభుత్వ దృష్టికి వచ్చిన లోటుపాట్లను పరిశీలించి అవసరమైన సందర్భాలలో తగిన సహాయం మంజూరు చేయడం జరిగింది. ఈ చట్టం క్రింద ప్రకటన నిమిత్తం ఏలేరు నదిని దానికి చెందిన పంటకాలువలను, చెరువులను అన్నిటిని కలిపి ఒకే నీటిపారుదల వనరుగా పరిగణించ వలెనా అన్న సమస్య—అలాంటి కొన్ని వనర్ల విషయంలో ఉత్పన్నమైంది. నీటిపారుదల చీఫ్ ఇంజనీయరు, రెవిన్యూబోర్డు ప్రథమ సభ్యుడు వీరిరువురితో కూడిన సంఘానికి ఈ విషయాన్ని నివేదించడమైంది. అలాటి సందర్భాలన్నిటిని పరిశీలించి, నివేదించవలసినదని ఆ సంఘాన్ని కోరడమైంది. సంఘం తన నివేదికను అందజేయవలసి వున్నది.

అన్ని జిల్లాలలోను రు. 5–73 కోట్లదాకా భూమిశిస్తు బకాయిలు పేరుకొని వున్నాయి. మన అభివృద్ధి పథకాలను అమలు జరిపేందుకు నిధులు సమకూర్చుకోవాలంటే ఈ బకాయిలలో అధికభాగం వసూలు చేయడం ఎంతైనా అవసరం. కాబట్టి ఈ బకాయిలను వసూలు చేసే నిమిత్తం ప్రభుత్వం ప్రత్యేక సిబ్బందిని కూడ నియమించి ఒక ప్రత్యేక ఉద్యమాన్ని ప్రారంభించింది. అనేక జిల్లాలలో ఈ ప్రత్యేక ఉద్యమం 1–1–1964 తేదీనుంచి ప్రారంభమైంది. 8–2–1964 తేదీన భూమిశిస్తు వసూళ్ళ పరిస్థితి ఈ క్రింది విధంగా వున్నది.

	డిమాండు రూ.	వసూళ్ళు రూ.	మిగిలీవున్నవి రూ.
బకాయిలు :	5,86,60,914	1,53,65,712	4,32,95,202

హైదరాబాదు భూమిశిస్తు నియమావళిలోని 40వ నియమము ననుసరించి తెలంగాణా ప్రాంతంలో భూమిశిస్తు చెల్లింపుకు ఈ క్రింది తేదీలు నిర్ణయించబడినవి.

ఖారిఫ్, ఆబీ పంటలు	జనవరి 1నుంచి 21 వరకు
రాబీపంట	ఏప్రిలు 1 నుంచి 21 వరకు
తాబీ పంట	జూన్ 16 నుంచి 30 వరకు

1962, ఆంధ్రప్రదేశ భూమి శిస్తు (అదనపుపన్ను), సెస్సు రివిజను చట్టాన్ని అమలుజరపడంలో ఏర్పడిన కొన్ని చిక్కుల మూలంగా 1372 ఫసలీకి డిమాండు నిర్ణయించడంలో కొంత జాప్యం జరిగింది. భూమిశిస్తు చెల్లించడంలో రైతులకు ఇబ్బంది కలగకుండా చేసే నిమిత్తం 1372 ఫసలీలో కిస్తు తేదీలు ఈ క్రింది విధంగా సవరించ బడినవి—

ఖారీఫ్, ఆబీపంటలు	జనవరి 1 నుంచి మార్చి 15 వరకు
రాబీ పంట	ఏప్రిలు 1 నుంచి 21 వరకు.
తాబీ పంట	జూలై 1 నుంచి 31 వరకు

అదనపు శిస్తు చట్టపు అమలుకు సంబంధించిన పరిస్థితి కుదుటపడినందున కిస్తు వసూలు తేదీలను పొడిగించి వుంచ నవసరం లేదు. ఇక మీదట వ్యవసాయదార్ల ప్రయోజనాలకు భంగం కలుగకుండా వసూళ్ళు త్వరితంగా జరిగేట్లు చేసే ఉద్దేశంతో ప్రభుత్వం పాత తేదీలనే, కొద్ది మార్పులతో ఈ క్రింది విధంగా నిర్ణయించింది.

ఖారీఫ్, అబీ పంటలు	జనవరి 1 నుంచి 31 వరకు
రాబీపంట	ఏప్రిలు 1 నుంచి 21 వరకు
తాబీ పంట	జూన్ 16 నుంచి 30 వరకు

భూమిశిస్తుకు సంబంధించిన తాత్కాలిక రసీదులును, అంతిమ రసీదులను జారీచేసే పద్ధతిని ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విషయం సభవారికి తెలిసే వున్నది. జాయింటు పట్టా విధానాన్ని రద్దుచేస్తూ శాసనం చేసేలోగా పట్టాదార్ల పాస్‌బుక్కు ప్రవేశపెట్ట బడింది. గ్రామాధికార్ల స్థాయిలో వ్రాత పనిలేకుండా చేసే నిమిత్తం అంతిమ భూమి శిస్తు రసీదు నమూనాను పట్టాదార్ల పాస్‌బుక్కు నమూనాను ఏకంచేసి, పట్టాదార్ల పాస్‌బుక్కును ఈ ఏకీకృత నమూనాలో జారీ చేయాలని ఆదేశించడం జరిగింది. ఇందుకు సంబంధించిన ఉత్తరువులు 1–10–1963 తేదీనాటి రెవిన్యూ మిస్ నెం. 1690 జి. ఓ. లో జారీ అయ్యాయి. అన్ని సందర్భాలలోనూ పట్టాదార్ల పాస్‌బుక్కు తాత్కాలిక భూమి శిస్తు రసీదు జారీ అయ్యేట్లు చూడవలసినదని రెవిన్యూ బోర్డుకు, కలెక్టర్లందరికి ఆదేశాలివ్వబడ్డాయి. కాని పని శీఘ్రంగా జరగడం లేదని జిల్లాల నుంచి వచ్చే నివేదికలు తెలియజేస్తున్నాయి. పాస్‌బుక్కు ప్రవేశపెట్టడాన్ని నిర్బంధంచేసి, దాన్ని సక్రమంగా నిర్వహించే బాధ్యతను చట్టరీత్యా రెవిన్యూ అధికార్లపైనా పట్టాదార్లపైనామోపితేనేతప్ప దాని ఆశయం పూర్తిగా నెరవేరదని రెవిన్యూ బోర్డు నివేదించింది. ఇందుకోసం త్వరలో బిల్లు ఒకటి ప్రవేశపెట్ట బడుతుంది.

వ్యవసాయేతర కార్యాలకోసం ఉపయోగించే భూములపై పన్ను విధించడం కోసం సవరించిన బిలు ఒకటి 1963 మార్చిలో శాసనసభలో ప్రవేశపెట్టబడింది. ఈ బిల్లును

ఆమోదించి, "1963 ఆంధ్రప్రదేశ వ్యవసాయేతర భూములపన్ను చట్టంగా" ప్రచురించడం జరిగింది. 1–7–1963 తేదీనుంచి ఈచట్టం అమల్లోకి తేబడింది.

అదనపు శిస్తు చట్టాన్ని అమలు జరపడంతో మాఫీ నియమావళిని సవరించడం అవసరమని ప్రభుత్వం భావించింది. ఆంధ్రప్రాంతంలో భూమి శిస్తు మాఫీకి, నిలుపుదలకు సంబంధించిన నియమాలు 13, 14 బోర్డు స్థాయి ఉత్తరువులో వున్నాయి. తెలంగాణా ప్రాంతంలో యిందుకు సంబంధించిన నియమాలు 1951, హైదరాబాదు భూమిశిస్తు నియమావళిలోను, 1346 ఫసలీ మెహర్ 13నాటి 28వ నెంబరు ఆర్థిక తీర్మానంలోనూ, 1346 ఫసలీ షేరేవార్ 9 నాటి 12వ నెంబరు సర్క్యులరులోను వున్నాయి. ప్రభుత్వం ఒకే విధమైన విధానాన్ని రూపొందించే నిమిత్తం పై నియమాలను పరిశీలించి 12–2–1964 తేదీనాటి రెవిన్యూ మిస్ నెం. 231 జి. ఓ. లో 'ఏకీకృత మాఫీ నియమావళి'ని జారీచేసింది. ఈ నియమావళి ననుసరించి, ఇతర విషయాలతో పాటు వరి, నీటిసాగు మెట్ట పంటలపై ఈ క్రింది రేట్ల చొప్పున మాఫీ యివ్వడానికి అవకాశం కల్పించబడింది—

ఋతువులనుబట్టి మాఫీ

(ఏ) వరిపంట :

పంట దిగుబడి 150 కిలో గ్రాములు (4 మణుగులు) అంతకు తక్కువ అయిననపుడు .. .. పూర్తిమాఫీ

పంట దిగుబడి 300 కిలోలు (8 మణుగులు) అంతకు తక్కువ అయినప్పుడు .. .. సగం మాఫీ

పంట దిగుబడి 300 కిలోలకు (8 మణుగులకు) మించినప్పుడు .. మాఫీ ఏమీలేదు

(బి) నీటి సాగు మెట్ట పంటలు :

పంట దిగుబడి 8వ వంతు, అంతకు తక్కువ అయినప్పుడు .. పూర్తి మాఫీ

పంట దిగుబడి 4వ వంతు, అంతకు తక్కువై 8 వ వంతుకు మించినప్పుడు .. సగంమాఫీ

పంటదిగుబడి 4వ వంతుకు మించినప్పుడు .. మాఫీ ఏమీలేదు

విపరీతనష్టాలు

మెట్ట పంటలపై ఈ దిగువ రేట్ల చొప్పున మాఫీ ఇవ్వబడుతుంది—

(1) పంట దిగుబడి నాలుగు అణాలు, అంతకు తక్కువైనపుడు .. పూర్తిమాఫీ

(2) పంట దిగుబడి నాలుగు అణాలకు మించి ఆరు అణాలకు ఎక్కువ కానపుడు .. సగం మాఫీ

ఋతువునుబట్టి ఇచ్చే మాఫీల విషయంలో నిర్ణయించిన రేట్ల ప్రకారం సాగాణీ భూములపై శిస్తు మాఫీ మంజూరు చేయబడుతుంది. అయితే నష్టం తీవ్రంగా వుండి ఇంకా ఎక్కువ మాఫీ అవసరమైన పక్షంలో ప్రభుత్వం ఎక్కువ మాఫీ కూడా మంజూరు చేస్తుంది.

2. తక్కావి ఋణాలు

భూమి అభివృద్ధి ఋణాల చట్టమూ, వ్యవసాయ ఋణాల చట్టము -, వాటి క్రింద చేసిన నియమాలూ ఇప్పుడు రాష్ట్రమంతటా అమలులో వున్నాయి. 1964-65 బడ్జెటులో ఈ దిగువ తెలిపిన మొత్తాలు కేటాయించ బడ్డాయి—

పై రెండు చట్టాల క్రింద ఋణాలు	.. రు.	55 లక్షలు
పంపింగు ఇన్‌స్టలేషను కోసం ప్రత్యేక నియమాల క్రింద ఋణాలు	.. రు.	0.40 లక్షలు
వ్యవసాయ పనిముట్ల కోసం ప్రత్యేక నియమాల క్రింద ఋణాలు	.. రు.	0.40 లక్షలు

మొత్తం రు. 5,11,34,459 ల డిమాండుకుగాను 15-2-1964 నాటికి రు. 1,30,62,185 లు వసూలయ్యాయి. ఇంకా రు. 3,80,72,274 ల మొత్తం మిగిలివుంది.

వాయిదాల గడువు దాటిపోయిన సందర్భాలలో నెలకు పది రూపాయలకు ఆర నయాపైసల చొప్పున పీనల్ వడ్డీ చెల్లించవలసి వుంటుంది. ఈ విషయంలో వ్యవసాయ దార్లకు సహాయమందజేసే సమస్యను ప్రభుత్వం పరిశీలించి భూముల అభివృద్ధికి, తద్విధమైన ఇతర కార్యాలకుగాను వ్యవసాయదార్లు తీసుకొన్న ఋణాల బకాయిలపై పీనల్ వడ్డీ వసూలు చేయకుండా మామూలు రేట్లనే వసూలు చేయాలని ఉత్తరువు చేసింది. అయితే వారు గడువు దాటిపోయిన వాయిదాలను 1964 జూన్ నెలాఖరుకు పూర్తిగా తీర్చి వేయాలి. ఈ బకాయీలలో కొంత భాగం మాత్రమే తీర్చిన సందర్భాలలో ఈ సదుపాయం లభించదు. ఇందుకు సంబంధించిన ఉత్తరువులు 7-2-1964 తేదీ నాటి రెవిన్యూ మిస్. నెం. 184 జి. ఓ. లో వున్నాయి.

3. అక్రమ నీటిపారుదలకు జరిమానా

అధికమవుతున్న ఆ అక్రమ నీటి పారుదలను అరికట్టే ఉద్దేశంతో ప్రభుత్వం ఇప్పుడున్న నియమావళిని సవరిస్తూ 1963 మార్చి 15వ తేదీన రెవిన్యూ మిస్ నెం. 419 జి. ఓ ను జారీ చేసింది. దీనిక్రింద అక్రమంగా నీటి పారుదల చేసుకొన్నప్పుడు మామూలు నీటి సెస్సుకు 20 రెట్లు గరిష్ట జరిమానా విధించ డానికి అవకాశం వున్నది. అధికం చేసిన నీటి సెస్సును విధించే అధికారి, మొదటిసారి అక్రమంగా నీటిపారుదల జరిగి నప్పుడు, అలా అక్రమంగా జరిగిన నీటిపారుదల పరిమాణాన్నిబట్టి అధికమైన నీటి సెస్సులో తానుయుక్తమని భావించునంత భాగాన్ని మాఫీ చేయవచ్చును. 14-5-1963

తేదీన రెవిన్యూ మిస్. నెం. 839 జి. ఓ. లో ప్రభుత్వం కొన్ని మినహాయింపులను 1372 ఫసలీకి మాత్రమే మంజూరు చేసింది. వీటి ననుసరించి, జరిమానాలు తగ్గించేందుకు పన్ను విధింపు అధికార్లు తమకిచ్చిన అధికారాన్ని వినియోగించడానికి గాను ఆ ఫసలీలో జరిగిన అక్రమ నీటి పారుదల పెంపదటి సారిగా జరిగినట్లు భావించ వచ్చును. రైతుల మళ్ళీ విజ్ఞప్తులు చేసుకొన్నందున ప్రభుత్వం ఈ విషయాన్ని పునః పరిశీలించి అక్రమ నీటిపారుదలకు విధించే జరిమానాను మామూలు నీటి సెస్సుకు పదిరెట్లకు తగ్గించడానికి రెండవసారి ఆ తరువాత అలా జరిగినప్పుడు విధించే సెస్సులో మామూలు సెస్సుక అయిదురెట్లవరకు ఎంతభాగమైనా మాఫీఇచ్చే అధికారాన్ని అప్పీలేటు అధికారికివ్వడానికి నిశ్చయించింది. ఇందుకు సంబంధించిన అవసరమైన ముసాయిదా సవరణలు ప్రచురితమైనవి అవసరమైన లాంఛనాలన్నీ పూర్తయిన మీదట అవి ఖాయం చేయబడతాయి.

4. భూముల కేటాయింపు

గత సంవత్సరం నా ప్రసంగంలో పేర్కొన్నట్లు, అవాంతరపరిస్థితి తొలగిపోయిన తరువాత ప్రభుత్వ బంజరు భూముల కేటాయింపుకు సంబంధించిన పరిస్థితిని సమీక్షించి, ప్రస్తుతం కేటాయింపులపై వున్న సాధారణ నిషేధాన్ని ఎత్తివేయడం జరుగుతుంది. సైనిక సిబ్బంది అవసరాలు తీర్చిన పిదప మిగిలిన భూములను భూమిలేని పేదలకు కేటాయించడం జరుగుతుంది.

జవాన్లకు భూములు కేటాయించడం కోసం 30–4–1963 తేదీగల రెవిన్యూ మిస్. నెం. 743 జి. ఓ. లో జారీ చేసిన నియమావళిని అనుసరించి, భారత రక్షణ దళాలలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ నివాసులు ఉద్యోగాలు కోల్పోయిన తమ స్వంత గ్రామాలలో గాని ఇతర చోట్ల గాని భూముల కేటాయింపుకు అర్హులై వుంటారు. ప్రస్తుత అవాంతర పరిస్థితిలో జవాను సైన్యంలో పనిచేస్తూ మరణించినట్లయితే ఆయన కుటుంబం, అవాంతర పరిస్థితిలో సైతం, భూముల కేటాయింపుకు అర్హత కలిగి వుంటుంది. ఉద్యోగం కోల్పోయిన పిదప భూమి మంజూరు కాక ముందే జవాను మరణించినా అతని కుటుంబం భూమి మంజూరు చేయబడటానికి అర్హత కలిగి వుంటుంది. నియమావళి ననుసరించి ప్రతి జవాను $2\frac{1}{2}$ ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాల మెట్ట పొందటానికి అర్హుడై వుంటాడు. అయితే అతనికున్న సొంతభూమీ, అతనికి కేటాయించే భూమీ కలసి $2\frac{1}{2}$ ఎకరాల మాగాణి లేక 5 ఎకరాల మెట్టకు మించ కూడదు. కేటాయించిన భూమిని పదేళ్ళపాటు అమ్మకంగాని మరొక విధంగా అన్యాక్రాంతంకాని చేయకూడదు. రూ. 50ల వరకు చెట్ల విలువ, సబ్ డివిజనులు రుసుములు మాఫీ మొదలైన ఇతర సదుపాయాలుకూడ ఉంటాయి.

5. భూదాన గ్రామదాన భూముల నిర్వహణ

ఆంధ్రప్రదేశ రాష్ట్రమంతటా భూదాన గ్రామదాన భూముల క్రమీకరణ కోసం ఒకే విధమైన శాసనాన్ని తెచ్చే ఉద్దేశంతో 1963 ఆంధ్రప్రదేశ భూదాన గ్రామదాన

బిల్లు 1963 డిసెంబరులో శాసనమండలి ఉభయసభల్లోను ప్రవేశ పెట్టబడింది. ఆ బిల్లు జాయింటు సెలెక్టు కమిటీకి నివేదించ బడింది.

6. షిక్మీదార్ల హక్కులు

షిక్మీదార్ల హక్కులను కాపాడే నిమిత్తం 1317 ఫసలీలోని ఆంధ్రప్రదేశ (తెలంగాణా ప్రాంతపు) భూమిశిస్తు చట్టంలోని 67-వ విభాగాన్ని తగినవిధంగా సవరించడం జరిగింది. దానికి రాష్ట్రపతి ఆమోదం ఇటీవలెనే లభించింది. 1964 ఫిబ్రవరి 26వ తేదీనాటి అసాధారణ గెజెటులో ఈ ఆంధ్రప్రదేశ (తెలంగాణా ప్రాంతపు) భూమిశిస్తు (సవరణ) చట్టం ప్రచురించ బడింది.

7. బంజరు భూములను సేద్యార్హం చేయడం

1-5-1963 తేదీగల రెవిన్యూ మిస్. నెం. 755 జి. ఓ. లో ప్రభుత్వం, 250 ఎకరాలు అంతకుమించిన బ్లాకుల్లో ప్రభుత్వ బంజరు భూములను సేద్యార్హం చేసేందు కొక పథకాన్ని మంజూరు చేసింది. ఈ పథకం మూడేండ్లపాటు అంచెలవారీ కార్యక్రమం ప్రకారం అమలు జరుపబడుతుంది. ఈ పథకంక్రింద 21,979 ఎకరాల భూమిని సేద్యార్హంచేసి సాగుక్రిందకు తేవడం జరుగుతుంది. వాటివల్ల 210 భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది. ఇది కేంద్ర ప్రతిపాదిత పథకం. కేంద్రంనుంచి ద్రవ్యసహాయం పొందడానికి అర్హమైన పథకమిది.

నేల కోతకు గురైన ప్రయివేటు లంకలపై మామూలుగా విధించే పన్నులో సగం మాత్రమే విధించబడుతుంది. లంకలు తిరిగి ఏర్పాటయ్యేవరకు ఈ సగాన్ని పావుకు తగ్గించాలని ప్రభుత్వం నిశ్చయించింది.

8. ప్రతికూల ఋతు పరిస్థితులు

ప్రతికూల ఋతుపరిస్థితుల మూలంగా అయ్యే వ్యయం 64-వ క్షామ సహాయం అనే పద్దు క్రింద ఖర్చు వ్రాయబడుతుంది. ఈ వ్యయం మూడు వర్గాల క్రింద వుంటుంది. అవి వరదలు, క్షామం, అగ్ని. ఈ మూడు రకాల ప్రమాదాలూ 1962-1963లోను 1963-64 లోను రాష్ట్రమందలి కొన్ని ప్రాంతాలలో సంభవించాయి. ప్రభుత్వం వాటివల్ల ఉత్పన్నమైన పరిస్థితిని ఎదుర్కొని బాధితుల సహాయార్థం అధికవ్యయం చేయవలసివచ్చింది.

వరదలు :

1962 సెప్టెంబరు, అక్టోబరు మాసాలలో విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, నెల్లూరు, గుంటూరు జిల్లాలందలి కొన్ని భాగాలలోను, హైదరాబాదు, సికిందరాబాదు జంట నగరాలలోను భారీ వర్షాలు కురిశాయి. వాటి మూలంగా వరదలు వచ్చి ప్రాణాలకు ఆస్తులకు పెద్ద నష్టం కలిగింది. బాధితులకు బియ్యం,

బట్టలు మొదలైన వాటిని ఉచితంగా పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం తక్షణ సహాయం మంజూరు చేసింది. 1372 ఫసలీతో గుంటూరు, కృష్ణా, విశాఖపట్నం జిల్లాలలో పాడైపోయిన పంటల విషయమై ఈ క్రింది విధంగా శిస్తు మాఫీ చేయబడింది—

జిల్లా			మంజూరైన మాఫీ
			రూ.
గుంటూరు	..	..	1,60,388.32
కృష్ణా	..	..	13,74,274.88
విశాఖపట్నం	..	..	6,37,061.00
	మొత్తం		21,71,724.20

పశ్చిమ గోదావరి జిల్లాలో రూ. 17,89,939.52ల మేరకు మాఫీ మంజూరు చేసే ప్రతిపాదనలు ప్రభుత్వం పరిశీలనలో వున్నాయి.

విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో మళ్ళీ 1963 అక్టోబరులో భారీ వర్షాలు కురిశాయి. ఏడపేరు, తమ్మిలేరు, ఎర్రకాల్వ ఇతర నదులకు వరదలు వచ్చి తీవ్ర నష్టాన్ని కలిగించాయి. ప్రభుత్వం వెంటనే వారిని ఆదుకొని ఆహారం, బట్టలు మొదలైన వాటి రూపంలో తక్షణ సహాయం అందజేసేందుకు అధిక మొత్తాలను వ్యయపరచింది. జిల్లా కలెక్టర్లు వెంటనే ఈ క్రింద తెలిపిన మేరకు సహాయం మంజూరు చేశారు.

జిల్లా	మంజూరు చేసిన సహాయం
	రూ.
గుంటూరు	35,770
తూర్పుగోదావరిజిల్లా	2,875
పశ్చిమగోదావరి జిల్లా	13,960
కృష్ణా	64,000
విశాఖపట్నం	13,500
మొత్తం	1,30,105

వరద బాధితులకు సహాయం. అందజేయడానికై విశాఖపట్నం కలెక్టరుకు రూ, 1,50,000ల అదనపు మొత్తము మంజూరు చేయబడింది.

వరదల మూలంగా పంటలు దెబ్బతిన్నందున ఈ జిల్లాలన్నిటిలోను పెద్ద మొత్తాలలో శిస్తు మాఫీ రూపంలో మంజూరు చేయవలసి వుంది. శిస్తు మాఫీకోసం కలెక్టర్లందరి వద్దనుంచి తాత్కాలిక ప్రతిపాదనలు వచ్చాయి. ప్రభుత్వం వాటిని తీవ్రంగా పరిశీలిస్తున్నది. మంజూరు చేయవలసిన మొత్తం సొమ్ము సుమారు 50 లక్షలు వరకు వుంటుంది.

పై జిల్లాలలో వరదల మూలంగా అనేక రోడ్లు, నీటిపారుదల వనర్లు దెబ్బతిన్నాయి. చిన్న తరహా నీటిపారుదల వనర్ల మరమ్మత్తుకోసం ఇప్పటివరకు ఈ క్రింది మొత్తాలు మంజూరు చేయబడ్డాయి—

			రూ.
నెల్లూరుజిల్లా	..	..	1,50,000
విశాఖపట్నంజిల్లా	..	..	6,00,000

గుంటూరు, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాలలో రోడ్లు, నీటిపారుదల వనర్లు మరమ్మత్తుకోసం ప్రతిపాదనలు వచ్చాయి. అవి పరిశీలనలో ఉన్నాయి. రాష్ట్ర నిధులనుంచి ఇచ్చిన మొత్తాలకు తోడు 1963, అక్టోబరు మాసంలో వచ్చిన అధిక వర్షాలకు గురయిన ఐదు జిల్లాలలోని వరద బాధితులకు ప్రధానమంత్రి జాతీయ రక్షణ నిధినుండి రూ. 15,000 కేటాయించడం జరిగింది.

ఇసుకవేసిన నేలలను తిరిగి సాగుకు యోగ్యం చేయడానికి గాను ఈ క్రింది మొత్తాల ప్రత్యేక ఋణాలుగా మంజూరు చేయబడ్డవి—

			రూ.
గుంటూరుజిల్లా	..	..	2,20,000
కృష్ణాజిల్లా	..	..	1,00,000

విశాఖపట్నం జిల్లాలోని ఇసుకవేసిన నేలలను, సాగుకు యోగ్యం చేయడానికి ప్రత్యేక ఋణాలను మంజూరు చేయాలన్న ప్రతిపాదనను ఆహార, వ్యవసాయ శాఖవారు పరిశీలిస్తున్నారు.

క్షామం :

1963 అక్టోబరులో పడిన అధిక వర్షాలకు పూర్వం ఋతుపవనాలు ఆగిపోవటంవల్ల తూర్పుగోదావరి, నెల్లూరు జిల్లాలోని ఎగువ ప్రాంతాలలోను శ్రీకాకుళం, నల్లగొండ వరంగల్లు, జిల్లాలలోని కొన్ని ప్రదేశాలలోను అనావృష్టి ఏర్పడింది. 1963 అక్టోబరు తరువాత కూడా వరంగల్లు జిల్లాలోను మరికొన్ని జిల్లాల్లోను అనావృష్టి పరిస్థితి అలాగే ఉండింది. భూమిశిస్తుల అప్పుల వసూళ్ళను వాయిదా వేయడానికి, శిస్తుల తగ్గింపుకు గాను ఈ జిల్లాల కలెక్టర్లనుండి ప్రతిపాదనలు రావచ్చునని భావిస్తున్నాము. రూ. 1,65,000 మేరకు ఖారీఫ్ కిస్తును మాఫీచేసే లోగా, వసూళ్ళను నిలిపి వేయాలని నల్లగొండ జిల్లా కలెక్టరు ప్రతిపాదన చేసినందున, 1964 జూన్ మాసాంతంవరకు వసూళ్ళను వాయిదా వేయవలసిందిగా 6–2–1964వ తేదీగల రెవిన్యూ జి. ఓ.మిస్ నెం

216లో ఉత్తర్వులు చేయబడ్డాయి. రూపాయలు ఋణాలకోసం పోరకు సహాయక రోడ్డు పనులకు మంజూరు చేయవలసిందని తూర్పు గోదావరి, వరంగల్లు జిల్లా కలెక్టరు ప్రతిపాదనలను సమర్పించారు. క్రొత్త బావుల సబ్సిడీ పథకం క్రింద ఇదివరకే మంజూరు చేయబడిన బావులతోపాటు, అదనంగా జిల్లాలోని ఎగువ ప్రాంతాలలో సబ్సిడీ కొరకు మంజూరు నిమిత్తం తూర్పు గోదావరి జిల్లా కలెక్టరుకు రూ. 1.10 లక్షలు కూడా మంజూరు చేయబడింది. సహాయక పనుల నిమిత్తం, వరంగల్లు జిల్లా కలెక్టర ప్రతిపాదించిన రూ. 2 లక్షలు మంజూరు చేయబడ్డాయి.

అగ్నిప్రమాదాలు :

1963–64 లో అనేక ప్రదేశాలలో ఘోరమైన అగ్ని ప్రమాదాలు సంభవించాయి. నియమావళి ననుసరించి జిల్లా కలెక్టర్లు మంజూరు చేసిన సహాయం కాక ఒక్కొక్క కుటుంబానికి రూ. 30 నుండి 50 రూపాయల వరకు అదనంగా సహాయాన్ని అందజేయడానికి శ్రీకాకుళం, పశ్చిమగోదావరి జిల్లాలలోని అగ్ని ప్రమాద బాధితులకు రూ. 20,000 ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రధాన మంత్రి సహాయ నిధినుండి గుంటూరుజిల్లాకు రూ. 2,500 శ్రీకాకుళంజిల్లాకు రూ. 1,000 మంజూరు చేయడం జరిగింది.

వడగళ్ళ వానలు. ఇతరమైన హఠాత్తు ఉపద్రవాలు :

1963 మార్చి–ఏప్రిల్ నెలల్లో నెల్లూరు, మెదకు, నిజామాబాదు, వరంగల జిల్లాల్లోని కొన్నిగ్రామాలలో వడగళ్ళ వానలు కురిశాయి. వాటికి గురియైన భూముల విషయంలో ఆయా జిల్లా కలెక్టర్లు శిస్తుల మాఫీని మంజూరు చేశారు.

పిడుగులు :

అనంతపురం జిల్లా, ఉరవకొండ సబ్ తాలూకాలోని నింబగల్లు గ్రామంలో బండి తోలడం వృత్తిగాగల ఒకడి ఎద్లు రెండు పిడుగుల వల్ల మరణించగా, రెండెద్లను కొనుక్కోవడానికి అతనికి ప్రభుత్వం రూ. 300 మంజూరు చేసింది.

గుంటూరు జిల్లా బాపట్లకు చెందిన ఒక జట్కాతోలేవాడు వరదలలో కొట్టుకు పోయాడు. అతని కుటుంబానికి సహాయంగా ప్రభుత్వం ఒక వంద రూపాయల మంజూరు చేసింది.

ముసాయిదా కరువు నిబంధనావళిపై లాకమిషను వారు సమర్పించిన నివేదిక ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

9. మధ్యవర్తుల తొలగింపు

ఆంధ్రలో ఎస్టేట్ల రద్దు :

ఆంధ్రప్రాంతంలో దాదాపు అన్ని జామీను లోగుత్త ఎస్టేట్లూ, చాలా వరకు ఇనాము, సబ్ డివైడెడ్ ఎస్టేట్లు ఇదివరకే 1948 ఆంధ్రప్రదేశ (ఆంధ్రప్రాంతపు)

ఎస్టేట్ల (రద్దు రైత్వారీ మార్పిడి) చట్టము క్రింద ప్రకటింపబడి స్వాధీనం చేసికోబడ్డాయి. 1963, డిసెంబరు వరకు స్వాధీనం చేసికో బడిన ఎస్టేట్ల వివరాలు యివి :

జమీన్ ఎస్టేట్లు	లోగుత్త ఎస్టేట్లు	1936 కు పూర్వం యినాంఎస్టేట్లు	1936 తర్వాత ఇనాం ఎస్టేట్లు	1956 తర్వాత ఇనాంఎస్టేటు	సబ్‌డివైజర్ ఎస్టేట్లు
(1)	(2)	(3)	(4)	(5)	(6)
1047	959	1161	897	171	6856

దాదాపు ఇంకా 51 ఎస్టేట్లు ప్రకటింప బడ్డాయి. కాని కోర్టుల స్టే ఉత్తరువుల మొదలైన వాటి మూలంగా వాటిని స్వాధీనం చేసుకోడానికి వీలులేక పోయింది. ఇంకా 213 లోగుత్త, ఈనాం గ్రామాలు మాత్రమే ప్రకటింపబడవలసి ఉన్నాయి. అవి ప్రకటనకు సంబంధించిన వివిధ దశలలో ఉన్నాయి.

10. మాల్‌గుజారీ, ముత్తదారీ పద్ధతుల రద్దు

ఈ రాష్ట్రంలోని కొండ ప్రదేశాలలోను మారుమూల ఏజన్సీ ప్రదేశాలలోనూ ఖమ్మంజిల్లా నూగూరు తాలూకాలో మాలుగుజారీ పద్దతి తూర్పు గోదావరి, విశాఖ పట్నం జిల్లాలలో ముత్తదారీ పద్ధతి అనే పురాతన భూస్వామ్య పద్ధతులు అమలుగా వున్నాయి. మధ్యవర్తిత్వ పద్ధతిని రద్దుపరచి ఈ ప్రాంతాలలోని రైతులను నేరుగా ప్రభుత్వంవారి అజమాయిషీ క్రిందకు తీసుకోవాలన్న ప్రభుత్వంవారి ప్రకటిత విధానాన్ని అనుసరించి మాల్‌గుజారీ, ముత్తదారీ పద్ధతులను రద్దు చేయాలన్న విషయాన్ని కొంత కాలంగా ప్రభుత్వంవారు తీవ్రంగా పరిశీలిస్తున్నారు. ఈ విధమైన భూస్వామ్య పద్ధతులను రూపుమాపాలని ప్రభుత్వంవారు విధాన నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ ప్రాంతాలు షెడ్యూల్డు ప్రదేశాలు కావడంచేత ఈ భూస్వామ్య పద్ధతులను రద్దు పరచడానికి భారత రాజ్యాంగపు 5వ షెడ్యూలు లోని 5 (2) పేరా క్రింద కోరబడిన ప్రకారం తగిన రెగ్యులేషన్లు ద్వారా చేయవలసి వున్నది. ఆ ప్రకారం తగిన రెగ్యులేషన్ల ముసాయిదా తయారు చేయబడింది. త్వరలోనే అది ఈ రాష్ట్ర ఆదివాసుల సలహా సంఘం వారి సమక్షంలో ఉంచబడుతుంది. ఈ రెగ్యులేషన్లను అమలుపరచే ముందు రాష్ట్రపతి ఆమోదాన్నీ కూడా పొందవలసి ఉంటుంది.

11. తెలంగాణాలో జాగీర్లు

(మిశ్రమ జాగీర్లతో సహా) తెలంగాణా ప్రాంతంలో 950 జాగీర్లు వున్నాయి. వాటిలో 786 జాగీర్లకు సంబంధించి కమ్యుటేషన్ల మొత్తాలు అంతిమంగా నిర్ణయించ బడ్డాయి. మిగతా 164 జాగీర్ల విషయంలో తాత్కాలిక అవార్డులు జారీ చేయబడ్డాయి. అవి త్వరలోనే ఖరారు చేయబడతాయి.

12. సర్వే, సెటిల్మెంట్లు

స్వాధీనంచేసుకున్న ఎస్టేట్లకు సంబంధించిన సర్వే వివరాలు ఈ క్రింద చూప బడ్డాయి—

		చదరపుమైళ్ళు.
1.	సర్వే చేయవలసిన మొత్తం ప్రాంతం (1936 తరువాత స్వాధీనం చేసుకొన్న యినాములు కూడా ఇందులో చేరతాయి. హైకోర్టువారి ఇంజంక్షన్ లేదా స్టేఉత్తరువులు వర్తించే ప్రదేశాలు, ఏజెన్సీ ప్రాంతాలు ఇందులో చేరవు.)	16,264.58
2.	సర్వే పనులు పూర్తి అయిన ప్రాంతం (సరిహద్దుల మార్పిడి చట్టంక్రింద మదరాసు రాష్ట్రానికి బదిలీ అయిన భాగం, ఇందులో చేరదు.)	16,200.92
3.	ఇంకా సర్వేచేయవలసి యున్న ప్రాంతాలు.	63.66

తెలంగాణా ప్రాంతంలో జరిగిన సర్వే వివరాలు ఈ క్రిందచూప బడ్డాయి:

సర్వే చేయవలసిన మొత్తం ప్రాంతం.	44,313.90
నాగార్జున ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతంలోసహా మొత్తం సర్వే అయిన ప్రదేశం.	5,908.26
మిగిలిన ప్రాంతం.	38,405.64

ఆంధ్రప్రాంతంలో జరిగిన సర్వే పని ఈ క్రింది విధంగా ఉంది.—

1.	సెటిలుచేయ వలసిన మొత్తం ప్రాంతం.	15,491.80
2.	సెటిల్మెంటు శాఖకు సరఫరా చేసిన సర్వే రికార్డులకు సంబంధించిన ప్రాంతాలు.	15,062.60
3.	సెటిల్మెంటు ఫీల్డు పని పూర్తిఅయిన ప్రాంతం	14,971.79
4.	సెటిల్మెంటు రేట్లు ప్రవేశ పెట్టబడిన ప్రాంతం.	14,748.43

హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాల సర్వే నిమిత్తం ఒక పధకం మంజూరు చేయబడింది. జంట నగరాలలో జరిగిన సర్వే వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి—

(1) జంటనగరాల మొత్తం ప్రాంతం, దాదాపు 70 చదరపు మైళ్ళు.

(2) 31–12–1963 వరకు పూర్తి చేయబడ్డ ప్రదేశం. చ. మైళ్లు

(ఎ) డిమార్కేషను క్రింద ఉన్న 35 బ్లాకుల ప్రాంతం 5.2

(బి) కొలతలు జరుగుతున్న 14 బ్లాకుల ప్రాంతం 3.9

13. సర్వే లోపాల సవరణ

సర్వే సెటిల్మెంటు, పనులు జరుపడంలో అనేక లోపాలు జరిగినవని ప్రజలు, శాసన సభ్యులు ముఖ్యంగా విశాఖపట్నం, శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాలకు చెందినవారు విజ్ఞప్తులు చేసుకొన్నందువల్ల ప్రభుత్వం ఈ విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించింది. అట్టి లోపాల మూలంగా నష్టపడిన రైతులందరూ వాటిని సవరించడానికై ఎ. ఎస్. ఓ. లకు దరఖాస్తు పెట్టుకోవడానికి 15–12–1962 వరకు గడువు మంజూరు చేయబడింది. ప్రజల, శాసనసభ్యుల అభ్యర్థనలపై ఈ గడువు 31–10–1963 వరకు పొడిగింపబడుతూ వచ్చింది. సరైన నేలల వర్గీకరణ ప్రాతిపదికగా సెటిల్మెంటు సమయములో తమ ప్రక్క భూములకు నిర్ణయించిన రేట్లతో పోల్చిచూచినపుడు 1955, ఆంధ్రప్రదేశ (ఆంధ్రప్రాంతపు) ఇనాం ఈ అసెస్మెంటు చట్టము క్రింద విధించిన శిస్తు పూర్తి రేట్లు చాలా అధికంగా ఉన్నాయని తెలుపుతు ప్రభుత్వానికి కొన్ని విజ్ఞప్తులొచ్చాయి. ఈవిషయంలో కూడా శిస్తును అధికంగా నిర్ణయించడంవల్ల నష్టపడిన రైతులు ఎ. ఎస్. ఓ. లకు దరఖాస్తులు పెట్టుకోవడానికి ప్రభుత్వం 31–10–1963 వరకు గడువు ఇస్తూ వచ్చింది. 1963 అక్టోబరు నెలాఖరుకు దాదాపు 1,77,484 సర్వే లోపాలు సరి చేయబడినట్లు తెలియజేయబడింది. 103 కేసుల్లో ఎక్కువగా నిర్ణయించిన ఇనాము శిస్తు రేట్లను ఆ తేదీ నాటికి సవరించటం జరిగింది.

14. జాయింటు పట్టాల విభజన.

రాష్ట్రమంతటా జాయింటు పట్టాలను విభజించటానికి ప్రభుత్వం ఇదివరకే పాలసీ నిర్ణయం తీసుకొన్నది. ప్రభుత్వానికి లభించిన సమాచారాన్ని బట్టి రాష్ట్రంలోవున్న జాయింటు పట్టాల సంఖ్య సుమారు 11 లక్షలు. ప్రస్తుతం ఉన్న బోర్డు స్థాయి ఉత్తరువుల ప్రకారం జాయింటు పట్టాల విభజనకు నిర్బంధమేమి లేదు. సంబంధించిన రైతులు దరఖాస్తు పెట్టుకొన్న మీదట గాని పర్యటనల సందర్భంలో రెవిన్యూ అధికారుల దృష్టికి వచ్చినప్పుడుగాని జాయింటు పట్టాల విభజన జరుగుతుంది. రాష్ట్రమంతటా జాయింటు పట్టాల విభజనను నిర్బంధం చేయడం కోసం లా కమిషన్ వారు, 'లాండుకోడు' 'భూమి శిస్తు కోడు' లోను నిబంధనలను రూపొందించారు. ముందు ముందు ప్రత్యేకయూనిట్లుగా వున్న అవిభక్త హిందూ కుటుంబాలకు చెందిన వాటి విషయంలో తప్ప సమస్త జాయింటుపట్టాలను తప్పని సరిగా విభజించి తీరాలని ప్రతిపాదించ బడింది. అలా సబ్ డివైడు చేయబడిన మేరకు ప్రత్యేకమైన సింగిల్ పట్టాలు జారీ చేయబడతాయి. లాండుకోడులోను, భూమిశిస్తు కోడులోను గల నిబంధనలు పరిశీలనలో ఉన్నాయి. త్వరలోనే ఇంకొక శాసనం తేవాలని సంకల్పించబడింది.

వ్య మూలు నిర్వహణ పని సందర్భంగా కమతాలను సబ్ డివైడుచేసి నప్పుడు సబ్ డివిజనుకు 3 రూపాయలు చొప్పున ప్రస్తుతం రైతులు రుసుము చెల్లించాల్సి వుంటుంది. ఈ నిర్బంధ విధానం అమలులోనికి వచ్చిన తర్వాతకూడా ఈ విపరీత రుసుములు నిర్బంధంగా వసూలు చేయబడతాయి.

15. భూసంస్కరణలు

(ఎ) 1961, ఆంధ్రప్రదేశ వ్యవసాయ కమతాల గరిష్ట పరిమితి చట్టం 1961 జూన్ 1వ తేదీన అమలులోనికి తేబడింది. చట్టపు 5వ విభాగంక్రింద భూకామందులు 23,346 డిక్లరేషన్లు దాఖలు చేసారు. 1963 డిసెంబరు నెలాఖరుకు 19,968 డిక్లరేషన్ల విషయంలో విచారణలు పూర్తయ్యాయి. ఈ చట్టం ఇంకా అమలు జరుగు తూనే వున్నది. చట్టాన్ని పూర్తిగా అమలు పరచినమీదట లభించే మిగులు భూమి ఎంత వుంటుందో ఇంకా నిర్ణయం కాలేదు.

(బి) ఆంధ్రప్రదేశ కౌలుదారీ బిల్లు (1962 లో 15వ బిల్లు) ఇంకా జాయింటు సెలక్టుకమిటీవారి పరిశీలనలో వుంది. ఆ కమిటీ బిల్లులోని నిబంధనలన్నింటిని పరిశీ లించింది. 1964 ఏప్రిల్‌లో దానిని ఖాయంచేసి రానున్న శాసనమండలి సమావేశంలో శాసనసభ పరిశీలనార్థంనివేదికను సమర్పించ గలదు.

(సి) 1956, ఆంధ్ర కౌలుదారీచట్టంక్రింద యిచ్చిన కౌలుదారీ హక్కుల రక్షణ గడువు 1964 మే 31 తో అంతమౌతుంది. ఏకీకృత కౌలుదారీ బిల్లును చట్టం చేయడానికి కొంతకాలం పడుతుంది. ఈ లోగా పై గడువును 31–5–1964 తరువాత కూడా పొడిగించే నిమిత్తం తగిన శాసనం చేయబడుతుంది.

(డి) 1950 జూన్ 10వ తేదీన లేక ఆ తర్వాతను 1961 ఫిబ్రవరి 21వ తేదీలోగాను వ్యవసాయ భూమి విషయంలో జరిగిన ఏదేని అన్యాక్రాంతమును లేక ఇతర మైన బదిలీని చెల్లుబడి చేస్తూ 1963 ఆంధ్రప్రదేశ (తెలంగాణా ప్రాంతపు) కౌలుదారీ వ్యవసాయ భూముల (సవరణ) బిల్లును ఇటీవలే 1954 లో 6వ నెంబరు చట్టంగా చేయడం జరిగింది. ఈ చట్టం క్రింద జారీ చేసే నియమాలకు తుదిరూపం ఈయబడు తున్నది.

(ఇ) ఇనాముల్ల రద్దు :– 1954 హైదరాబాదు ఇనాముల రద్దు చట్టం, 20–7–1955 వ తేదీనుంచి అమలులోనికి వచ్చింది. అయితే రైతువారీ పట్టాల మంజూరు మొదలైన వాటికి సంబంధించిన చట్టపు ప్రధాన నిబంధనల అమలును, చట్టములో కనిపించిన సాధారణ లోపాలను తగురీతిగా సవరించేటంతవరకు ఆపివేయడం జరిగింది. ముసాయిదా సవరణ బిల్లును ప్రభుత్వం ఖరారు చేసింది.

నియమావళిక్రింద అవసరమైన ప్రకారం భారత ప్రభుత్వ ఆమోదం నిమిత్తం బిల్లు వారికి పంపబడింది. భారత ప్రభుత్వ ఆమోదం లభించగానే అది శాసన సభలో

ప్రవేశపెట్టబడుతుంది. అదేవిధంగా 1956, ఆంధ్ర ఇనాముల రద్దుచట్టమును అమలు పరచడంలో కొన్ని చిక్కులు ఎదురయ్యాయి. వాటిని అధిగమించేటందుకు చట్టాన్ని తగిన విధంగా సవరించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది. అందుకుగాను అవసరమైన బిల్లు ఒకటి సాధ్యమైనంత త్వరలో శాసనసభలో ప్రవేశ పెట్టబడుతుంది.

16. రిజిస్ట్రేషను, స్టాంపులు

1908, భారత రిజిస్ట్రేషను చట్టాన్ని నిర్వహించడం, భారత స్టాంపు డ్యూటీల ఎగవేతను అరికట్టడం యివి రిజిస్ట్రేషను, స్టాంపుల శాఖ ప్రధాన బాధ్యతలు. రిజిస్ట్రేషను, స్టాంపుల ఇనస్పెక్టరు జనరలు, సంఘాల రిజిస్ట్రారు, ఫర్ముల రిజిస్ట్రారు, జనన మరణ వివాహాల రిజిస్ట్రారు జెనరలు—ఈ శాఖకు అధిపతులుగా వున్నారు. 1899 భారత స్టాంపు చట్టం క్రింద హైదరాబాదు నగరానికి 'కలెక్టరుగా' కూడా ఇనస్పెక్టరు జెనరల్ ఉన్నారు. ప్రస్తుతం ఈ రాష్ట్రంలో 15 రిజిస్ట్రేషను జిల్లాలు—ఆంధ్రలో 12, తెలంగాణాలో 3 ఉన్నాయి. ఆంధ్రప్రాంతంలో 197 సబ్ రిజిస్ట్రీ ఆఫీసులూ తెలంగాణా ప్రాంతంలో 43 ఆఫీసులు ఉన్నాయి. ఈ శాఖను పటిష్టం చేయవలసిన అవసరం ఎంతగానో ఉన్నప్పటికీ, ధనాభావంవల్ల 1962.63 లో గాని, ఈ ఆర్థిక సంవత్సరంలో గాని క్రొత్త సబ్ రిజిస్ట్రీ ఆఫీసులేవి ప్రారంభించలేదు. అయితే ప్రజల రిజిస్ట్రేషను అవసరాలను తీర్చే నిమిత్తం అనువైన ప్రదేశాలలో సంచారక రిజిస్ట్రేషను పద్ధతి ప్రవేశ పెట్టబడింది.

ఈ ఏడు ఆంధ్రప్రాంతంలో రెండుచోట్ల తూర్పు గోదావరి జిల్లా గోకవరంలోను, కడప జిల్లా వీరవల్లిలోను ఈ పద్ధతి ప్రవేశ పెట్టబడింది.

17. లా కమీషను, ల్యాండుకోడు, భూమిశిస్తు కోడు

రాష్ట్ర లా కమీషను భూమి శిస్తు కోడు ముసాయిదాపై తన తుది నివేదికను సమర్పించింది. ఇప్పుడది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. లా కమీషను రూపొందించిన ల్యాండుకోడు ముసాయిదాపై రెవెన్యూ బోర్డువారి అభిప్రాయాలను కూడా కోరడం జరిగింది.

18. గ్రామాధికార్లు

ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో గ్రామాధికార్ల పదవులు వంశ పారంపర్యంగా సంక్రమించేవనిన్ని యిలా వారసత్వ ప్రాతిపదికపై గ్రామాధికార్లను నియమించే విధానం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు ఇటీవలే 133–59 నెంబరు రిట్ పిటీషన్‌లో తీర్పు ఇచ్చిన సంగతి గౌరవ సభ్యులకు తెలిసిందే. వారసత్వ ప్రాతిపదికపై సంక్రమించే ఈ విధానానికి స్వస్తిచెప్పి వేరొక గ్రామ పరిపాలనా విధానాన్ని రూపొందించేందుకు ఉన్నిలన్ సంఘంచేసిన అనేక సిఫారసులను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ పునర్వ్యవస్థీకరణ జరిగేటంతవరకు గ్రామాధికార్లకు, గ్రామోద్యోగులకు 1-1-1962 నుంచి తాత్కాలిక సహాయం మంజూరు చేయబడింది. వారంతవరకు ఈ సహాయా

పొందుతూనే వుంటారు. దీని మూలంగా ప్రభుత్వానికి ఏటా రూ. 82 లక్షల అదనపు వ్యయం అవుతుంది. ఆంధ్రప్రాంతంలో ఉన్న మాదిరిగానే గ్రామాధికార్లకు ఫారాలను, కాగితాలను, స్టేషనరీని సరఫరాచేసే పథకాన్ని ప్రభుత్వం తెలంగాణా ప్రాంతానికి విస్తరింపజేసింది. ప్రభుత్వం డివిజనల్ స్థాయిలోను, జిల్లా స్థాయిలోను డిపార్టుమెంటల్ స్టాఫ్ కౌన్సిళ్ళను ఏర్పాటు చేయదలచింది. వాటిలో స్థానిక ఆర్. డి. ఓ. లేదా కలెక్టరు, స్థానిక గ్రామాధికార్ల సంఘ ప్రతినిధులు ఉంటారు. అవి గ్రామాధికార్లకు సంబంధించిన సాధారణ ఫిర్యాదులను ఆరునెలల కొకసారిగాని, సంవత్సరానికి మూడుసార్లు గాని విచారించి పరిష్కరిస్తాయి. డాక్యుమెంటు రైటర్ల వంటి సహాయక వృత్తులను అవలంబించటానికి కూడా గ్రామాధికార్లకు అనుమతి యీయబడింది. వారు తమ ఈ వృత్తిని తమ గ్రామాలకు మాత్రమే పరిమితం చేసుకున్నట్లయితే నిర్ణీత లైసెన్సు రుసుములో సగం మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది.

నూకల రామచంద్రారెడ్డి,

రెవిన్యూ మంత్రి.